RNI No. APTEL/2008/23088

# తెలంగాణ పత్రిక

TELANGANA PATRIKA
TELUGU DAILY

తెలుగు దిన పత్రిక

నిజం మా విజన్

Epaper.Telanganapatrika.in

తెలంగాణ తల్లి

తెలంగాణ పత్రిక TV

ఎడిటర్ : బూర్ల వెంకన్న కరీంనగర్ సంపుటి :17 సంచిక :123 సోమవారం , ఆగుష్టు 18, 2025, పేజీలు -20 వెల :5/-



జమ్ముకశ్మీర్‌లో ఆకస్మిక వరదలు

## ఏడుగురు మృతి

శనివారం అర్ధరాత్రి జరిగిన క్లౌడ్ బర్స్ట్ కారణంగా జమ్ముకశ్మీర్‌లోని కథువా జిల్లా అతలాకుతలం అవుతోంది. జంగ్లోటే ప్రాంతంలో భారీ వర్షాల కారణంగా ఆకస్మిక వరదలు వచ్చాయి. ఈ జల ప్రళయానికి ఏడుగురు మృత్యువాతపడ్డారు. మరో ఆరుగురు తీవ్రంగా గాయపడ్డారు. 2లో




## బనకచర్లపై డిప్యూటీ సీఎం భట్టి కీలక వ్యాఖ్యలు

హైదరాబాద్:

గోదావరి నదిపై ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం నిర్మించాలనుకుంటున్న గోదావరి–బనకచర్ల ప్రాజెక్టుపై తెలంగాణ ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క కీలక వ్యాఖ్యలు చేశారు. మిగులు జలాల్లో తెలుగు రాష్ట్రాల వాటాలు తేలిన తర్వాతే గోదావరిపై ఎలాంటి కొత్త ప్రాజెక్టులు నిర్మించినా అది చట్టబద్ధంగా, న్యాయంగా ఉంటుందని ఆయన స్పష్టం చేశారు. నీటి వాటాలను నిర్ధారించాల్సిన పూర్తి బాధ్యత కేంద్ర ప్రభుత్వానిదేనని ఆయన పేర్కొన్నారు.'ఓట్ల చోరీ' నిరసన కార్యక్రమంలో పాల్గొనేందుకు విశాఖపట్నంలో వచ్చిన భట్టి విక్రమార్క, మీడియాతో మాట్లాడారు. ఏపీ ప్రతిపాదించిన బనకచర్ల ప్రాజెక్టుపై అడిగిన ప్రశ్నలకు ఆయన స్పందించారు. నదీ జలాల కోసమే తెలంగాణ రాష్ట్రం ఏర్పడిందని గుర్తుచేశారు. ప్రస్తుతం తమ రాష్ట్రంలో నిర్మాణంలో ఉన్న ప్రాజెక్టులు పూర్తయి, నీటి కేటాయింపులు జరిగిన తర్వాతే మిగులు జలాల అంశంపై ఒక స్పష్టత వస్తుందని ఆయన వివరించారు.

కాళేశ్వరం ప్రాజెక్టు విషయంలో

## ప్రభుత్వం కుట్ర పన్నుతోంది

హరీష్ రావు -11లో



కాళేశ్వరం ప్రాజెక్టు విషయంలో రాష్ట్ర ప్రభుత్వం కుట్రపూరితంగా వ్యవహరిస్తోందని బీఆర్ఎస్ సీనియర్ నేత, మాజీ మంత్రి హరీశ్ రావు తీవ్ర ఆరోపణలు చేశారు. ప్రాజెక్టులోని మోటార్లను ఉద్దేశపూర్వకంగా దెబ్బతీసి, ఆ నెపాన్ని గత బీఆర్ఎస్ ప్రభుత్వంపై మోపేందుకు ప్రయత్నిస్తున్నారని ఆయన విమర్శించారు

హరీశ్ రావు సోయి లేకుండా

## మాట్లాడుతున్నారు

ఆది శ్రీనివాస్



–గత బీఆర్ఎస్ ప్రభుత్వం హయాంలోనే మేడిగడ్డ కూలిందని హరీష్ రావుకు గుర్తు లేదా అని ఆది శ్రీనివాస్ ప్రశ్నించారు.
–నేషనల్ డ్యామ్ సేఫ్టీ అథారిటీ మేడిగడ్డలో నీళ్లు నిల్వ చేయవద్దని చెప్పిందని పేర్కొన్నారు.

హైదరాబాద్:

కాళేశ్వరం ప్రాజెక్టుపైన మాజీ మంత్రి హరీశ్ రావు సోయి లేకుండా మాట్లాడుతున్నారని ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ విమర్శించారు. కాళేశ్వరాన్ని కూలేశ్వరం చేసింది మీరు కాదా..? అని ఆయన ప్రశ్నించారు. ఆనాడే తమ్మిడిహట్టి దగ్గర బ్యారేజ్ కట్టి ఉంటే ఈ పరిస్థితి వచ్చేది కాదు కదా.. అని నిలదీశారు. ఆయన ఇవాళ(ఆదివారం) మీడియాతో మాట్లాడారు.. గత బీఆర్ఎస్ ప్రభుత్వం హయాంలోనే మేడిగడ్డ కూలిందని హరీష్ రావుకు గుర్తు లేదా అని ప్రశ్నించారు. నేషనల్ డ్యామ్ సేఫ్టీ అథారిటీ మేడిగడ్డలో నీళ్లు నిల్వ చేయవద్దని చెప్పిందని పేర్కొన్నారు. - మిగతా2లో

## బీసీలకు అవకాశాలు ఇచ్చేందుకు ఏ పార్టీ సిద్ధంగా లేదు: తీన్మార్ మల్లన్న

నిజామాబాద్, ఆగస్ట్ 17:

జీసీలకు రాజకీయ అవకాశాలు ఇవ్వడానికి ఏ పార్టీ సిద్ధంగా లేదని ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న స్పష్టం చేశారు. వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో నిజామాబాద్‌లోని 8 స్థానాల్లో బీసీ అభ్యర్థులను బరిలో దింపుతామని ఆయన ప్రకటించారు. ఆదివారం నిజామాబాద్‌లో ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న విలేకర్ల సమావేశంలో మాట్లాడుతూ.. –2లో






రేవంత్ ఫ్యూచర్ సిటీకి

## ఫ్యూచర్ లేదు

కేసీఆర్ ప్రభుత్వం చేపట్టిన ఫార్మాసిటీ ప్రాజెక్టును రద్దు చేశారని మండిపడ్డారు. గత ప్రభుత్వ హయాంలో 56 గ్రామాల పరిధిలో హైదరాబాద్ ఫార్మాసిటీ కోసం 20వేల ఎకరాలతో ప్రతిపాదనలను తయారు చేశామని కేటీఆర్ తెలిపారు

వివరాలు 2లో

## రాగల 24 గంటల్లో బంగాళాఖాతంలో వాయుగుండం

హైదరాబాద్:

బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనం రాగల 24 గంటల్లో వాయుగుండంగా బలపడే అవకాశం ఉందని, దీని ప్రభావంతో కోస్తాంధ్రలో భారీ వర్షాలు కురవనున్నాయని ఏపీ విపత్తుల నిర్వహణ సంస్థ (ఏపీఎస్డీఎంఏ) వెల్లడించింది. ఉత్తరాంధ్ర, దక్షిణ ఒడిశా తీరాలకు సమీపంలో పశ్చిమమధ్య, వాయవ్య బంగాళాఖాతంలో

–7లో




తాలిపేరు ప్రాజెక్టు

## ఆరు గేట్లు ఎత్తివేత

–2లో





ఉద్ధృతంగా ప్రవహిస్తున్న పెన్‌గంగా..

## ముంపు ప్రాంతాలపై దృష్టి పెట్టాలి


ఆదిలాబాద్:

ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకోవాలని మంత్రి జూపల్లి కృష్ణారావు తెలిపారు. పెన్‌గంగా ఉద్ధృతంగా ప్రవహిస్తుండడంతో ముంపు ప్రాంతాలపై దృష్టి పెట్టాలని సూచించారు. ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో వర్షాలపై ఇన్‌ఛార్జి మంత్రి జూపల్లి కృష్ణారావు సమీక్షలు జరిపారు. అధికారులతో మంత్రి జూపల్లి వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. వరద ప్రభావిత మండలాల్లో ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించాలని జూపల్లి ఆదేశాలు జారీ చేశారు. ఆర్‌డబ్ల్యుఎస్, హెల్త్ అధికారులు అందుబాటులో ఉండాలని స్పష్టం చేశారు. ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో భారీ వర్షాలు కురుస్తున్నాయి. కొన్ని మండలాల్లో నీట మునగడంతో భారీ ఎత్తున పంట నష్టం ఏర్పడింది.


ఆదిలాబాద్ లో భారీ వర్షాలు

## నీట మునిగిన ఇండ్లు

భారీ వర్షాలకు వాగులు, వంకలు పొంగి పొర్లుతుండగా కుంటలు, చెరువులు అలుగు పారుతున్నాయి.లోతట్టు ప్రాంతాలు జలమయంగా మారాయి. –2లో



## ‘ఓట్ల చోరీ’ ఆరోపణలు ఖండించిన చీఫ్ ఎలెక్షన్ కమీషనర్



ప్రధాన ఎన్నికల కమీషనర్ జ్ఞానేష్ కుమార్

‘న్యూఢిల్లీ:

ఇటీవల జరిగిన పలు అసెంబ్లీ ఎన్నికల్లో ఓట్ల చోరీ జరిగిందని కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ ఆరోపణలు చేస్తున్న విషయం తెలిసిందే. ఈ ఆరోపణలపై కేంద్ర ఎన్నికల సంఘం తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసింది. 2లో

22 ఏళ్ల నిరీక్షణకు తెర..

## పూర్తి ఏసీ కోచ్‌లతో ఎంఎంటీఎస్ రైళ్లు

హైదరాబాద్ నగరవాసులకు చల్లని కబురు వినిపించారు కేంద్రమంత్రి కిషన్ రెడ్డి



హైదరాబాద్ నగరవాసులకు చల్లని కబురు వినిపించారు కేంద్రమంత్రి కిషన్ రెడ్డి. ట్రాఫిక్ సమస్యలతో సతమతమవుతున్న ప్రజలకు ఊరటనిచ్చే వార్త వెల్లడించారు. మెట్రోలో ప్రయాణికుల సంఖ్య నానాటికీ పెరుగుతున్న నేపథ్యంలో.. సిటీలో నడిచే ఎంఎంటీఎస్ రైళ్లను పూర్తి ఏసీ కోచ్‌లుగా మార్చనున్నట్లు ప్రకటించారు.భాగ్యనగర వాసులకు పెద్ద ఊరటనిచ్చే నిర్ణయం వెలువడింది. గత రెండు దశాబ్దాలుగా ప్రయాణికులు ఎదుర్కొంటున్న అసౌకర్యాలకు పరిష్కారం దొరికే సూచనలు కనిపిస్తున్నాయి. - మిగతా2లో

PDF created with pdfFactory Pro trial version pdffactory.com

# జమ్ముకశ్మీర్‌లో ఆకస్మిక వరదలు ఏడుగురు మృతి

శ్రీనగర్:

శనివారం అర్ధరాత్రి జరిగిన క్లౌడ్ బర్స్ట్ కారణంగా జమ్ముకశ్మీర్‌లోని కథువా జిల్లా అతలాకుతలం అవుతోంది. జంగ్లోటే ప్రాంతంలో భారీ వర్షాల కారణంగా ఆకస్మిక వరదలు వచ్చాయి. ఈ జల ప్రళయానికి ఏడుగురు మృత్యువాతపడ్డారు. మరో ఆరుగురు తీవ్రంగా గాయపడ్డారు. వరదల ధాటికి రైల్వే ట్రాక్‌లు, జాతీయ రహదారులు దెబ్బతిన్నాయి. కథువా పోలీస్ స్టేషన్‌పై కూడా వరదలు ప్రభావం చూపించాయి. జిల్లాలోని జోద్ గ్రామంలో ఆరుగురు గ్రామస్థులు వరదల్లో చిక్కుకుపోయారు. వెంటనే స్పందించిన స్థానిక యంత్రాంగం, కేంద్ర బలగాలు సహాయక చర్యలు చేపట్టాయి. వరదల్లో చిక్కుకున్న వారిని రక్షించేందుకు సహాయక చర్యలు కొనసాగుతున్నాయి. సహాయక చర్యల్లో ఎన్‌డిఆర్‌ఎఫ్, ఎస్‌డిఆర్‌ఎఫ్, ఆర్మీ, పోలీసులు పాల్గొంటున్నారు. కేంద్ర మంత్రి జతేంద్ర సింగ్ కథువా ఎస్పీ శోభిత్ సక్సేనాతో ఫోన్‌లో మాట్లాడి అక్కడి పరిస్థితుల గురించి అడిగి తెలుసుకున్నారు. మరోవైపు కిస్త్‌వాడ్ జిల్లాలోని చసోటి ప్రాంతం భారీ వరదలు బీభత్సం సృష్టించాయి. శిథిలాల నుంచి ఇప్పటివరకు 50 మృతదేహాలను వెలికి తీసినట్లు సిఎం వెల్లడించారు. కుల్లు ప్రాంతంలో భారీ వర్షాలు, వరదల కారణంగా తీవ్ర ఆస్తి నష్టం జరిగింది. రాజౌరీలో వరదలకు ఇళ్లు కొన్ని కూలిపోగా, కొన్ని దెబ్బతిన్నాయి. ప్రభావిత ప్రాంతాల్లోని ప్రజలను అధికారులు సురక్షిత ప్రాంతాలకు తరలించారు.

## హరీశ్ రావు సోయి లేకుండా మాట్లాడుతున్నారు : ఆది శ్రీనివాస్

-మొదటిపేజీ తరువాయి

కాళేశ్వరం కట్టింది మీ హయాంలోనే.. కూలింది కూడా మీ హయాంలోనే అని ఆది శ్రీనివాస్ ఎద్దేవా చేశారు. కాంగ్రెస్ నాయకులు బాంబులు పెట్టారని, కుట్ర చేశారని హరీష్ రావు సిగ్గులేకుండా మాట్లాడుతున్నారని విమర్శించారు. ముందు మీరు మీ పార్టీని చక్కదిద్దుకోవాలని సూచించారు. ఎప్పుడు నీళ్లు నింపాలో, ఎప్పుడు వదలాలో సీఎం రేవంత్ రెడ్డికి తెలుసని చెప్పుకొచ్చారు. మీ అవినీతి అక్రమాల వల్లనే కాళేశ్వరం కూలిందని ఆరోపించారు. కాళేశ్వరం తెలంగాణకు గుది బండలా మారిందన్నారు. మేడిగడ్డలో నీళ్లు నిల్వచేసి ఆ బ్యారేజ్ కొట్టుకుపోయి తమ ప్రభుత్వానికి చెడ్డ పేరు రావాలని హరీష్ రావు మాట్లాడుతున్నాడని మండిపడ్డారు. తాము అన్ని ప్రాజెక్ట్‌లు నింపుతాం.. రైతులకు నీళ్లు ఇస్తామని ధీమా వ్యక్తం చేశారు. హరీష్ రావు బురద రాజకీయాలు మానుకోవాలని ఆయన హితవు పలికారు.

## బీసీలకు అవకాశాలు ఇచ్చేందుకు ఏ పార్టీ సిద్ధంగా లేదు: తీన్మార్ మల్లన్న

-మొదటి పేజీ తరువాయి

బీఆర్‌ఎస్ పార్టీ నుంచి నిజామాబాద్ ఎంపీగా గెలుపొందిన కల్వకుంట్ల కవిత.. ఈ జిల్లాకు ఏం చేసిందని ప్రశ్నించారు. ఉమ్మడి నిజామాబాద్ జిల్లాలో 25 లక్షల మంది బీసీ జనాభా ఉంటే.. వారిలో ఒక్క బీసీ వర్గానికి చెందిన వారు లేరని గుర్తు చేశారు. అయితే కామారెడ్డి నియోజక వర్గ ఎమ్మెల్యేగా ఉన్న ఏకైక బీసీ ఎమ్మెల్యే గంప గోవర్ధన్ అని.. ఆ ఒక్క బీసీ సీటును సైతం వెలమ దొర కేసీఆర్ లాక్కున్నారని మండిపడ్డారు. ఉమ్మడి నిజామాబాద్‌లో ఏ రాజకీయ పార్టీ కూడా బీసీలకు అవకాశం ఇవ్వ లేదన్నారు. బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి ఓడినా, గెలిచినా ఏడు సార్లు ఆయనకు అవకాశం ఇచ్చిందన్నారు. అయినా అక్కడ ఓసీ జనాభా ఎంత అంటూ ఈ సందర్భంగా ఆయన ప్రశ్నించారు. బీసీ ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్‌ను ప్రతి ఎన్నికల్లో అసెంబ్లీ స్థానం మారుస్తూ ఆయనకు అన్యాయం చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. సమగ్ర కుల గణనలో ఓసీ జనాభా 15 శాతం అని తేలిందని.. సీఎం రేవంత్ రెడ్డి ఆ 15 శాతం తీసుకొని పక్కకు జరుగు అంటూ తీన్మార్ మల్లన్న వ్యంగ్యంగా అన్నారు. తమకు 42 శాతం కాదు 60 శాతం రిజర్వేషన్లు కేటాయించాలని ఈ సందర్భంగా ప్రభుత్వాన్ని ఆయన డిమాండ్ చేశారు. అలాగే కేబినెట్‌లో బీసీలకు 9 మంత్రి స్థానాలు కేటాయించాలని రేవంత్ ప్రభుత్వానికి ఈ సందర్భంగా ఆయన సూచించారు. రాష్ట్రంలో బీసీ చర్చ జరుగుతోందన్నారు. జయశంకర్ కన్న కలలు.. బీసీల తెలంగాణ కోసం బీసీ జేఏసీ యుద్ధం చేస్తుందని తెలిపారు. బీసీ 42 శాతం రిజర్వేషన్ల విషయంలో తప్పించుకునే ప్రయత్నాన్ని చేస్తున్నాయంటూ బీజేపీ, బీఆర్‌ఎస్ పార్టీలపై ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న నిప్పులు చెరిగారు. నిజామాబాద్ జిల్లా అగ్రవర్ణల నుంచి విముక్తి కోసం బీసీ జేఏసీ ఉద్యమిస్తుందంటూ ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న స్పష్టం చేశారు.ం

## తాలిపేరు ప్రాజెక్టు ఆరు గేట్లు ఎత్తివేత

-మొదటి పేజీ తరువాయి

మండల పరిధిలోని తాలిపేరు మధ్యతరహా ప్రాజెక్టుకు ఆదివారం వరద ఉధృతి పెరగడంతో అప్రమత్తమైన అధికారులు ప్రాజెక్టుకు సంబంధించిన ఆరుగేట్లను మూడు గేట్లు 2 అడుగుల మేర, మూడు గేట్లు 3 అడుగుల మేర ఎత్తి 8651 సెక్కుల నీటిని దిగువకి వదులుతున్నట్లు అధికారులు తెలిపారు.ప్రస్తుతం ప్రాజెక్టు నీటిమట్టం 72.32 మీటర్లు ఉన్నట్లు వెల్లడించారు. తెలంగాణతోపాటు ఛత్తీస్గఢ్ రాష్ట్రంలో కురుస్తున్న వర్షాలకు వరద ఉధృతి స్వల్పంగా పెరిగినట్లు తెలిపారు.

## లైసెన్స్‌డ్ సర్వేయర్లకు రేపట్నుంచి శిక్షణ: పొంగులేటి

హైదరాబాద్:



లైసెన్స్‌డ్ సర్వేయర్లకు రేపటి నుంచి రెండో విడత శిక్షణ ఉంటుందని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. లైసెన్స్‌డ్ సర్వేయర్లకు 23 జిల్లా కేంద్రాల్లో రేపట్నుంచి శిక్షణ ఇస్తామని ప్రకటించారు. ఆదివారం మంత్రి మీడియాతో మాట్లాడారు. లైసెన్స్‌డ్ సర్వేయర్ల నియామకంపై మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి సమీక్షలు జరిపారు. అభ్యర్థులు ఆయా జిల్లాల్లో సోమవారం ఉదయం పది గంటల లోపు రిపోర్ట్ చేయాలని సూచించారు. లైసెన్స్‌డ్ సర్వేయర్ల సేవలు అక్టోబర్ 2 నాటికి అందుబాటులోకి వస్తారని పొంగులేటి వివరించారు.

# రేవంత్ ఫ్యూచర్ సిటీకి ఫ్యూచర్ లేదు: కేటీఆర్

హైదరాబాద్:

నగరంలోని ఫార్మాసిటీ భూముల్లో రియల్ ఎస్టేట్ వ్యాపారం చేయాలన్న సీఎం రేవంత్ రెడ్డి ఆకాంక్ష నెరవేరదని మాజీ మంత్రి, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. ఈ సందర్భంగా తెలంగాణ ఫార్మాసిటీ భూముల విషయంలో కాంగ్రెస్ ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాలపై మండిపడ్డారు. ఈ మేరకు ఆయన ఇవాళ(ఆదివారం) మీడియాతో మాట్లాడారు. సీఎం రేవంత్ రెడ్డి చెప్పిన ఫ్యూచర్ సిటీకి భవిష్యత్తు లేదని కేటీఆర్(%ఖు=%) విమర్శించారు. రేవంత్ తన అవివేకంతో గత కేసీఆర్ ప్రభుత్వం చేపట్టిన ఫార్మాసిటీ ప్రాజెక్టును రద్దు చేశారని మండిపడ్డారు. దాని స్థానంలో అవాస్తవ ప్రాజెక్ట్ అయిన ఫ్యూచర్ సిటీని ప్రవేశపెట్టారని ఆయన ధ్వజమెత్తారు. 2013 భూసేకరణ చట్టం ప్రకారం, ఒక నిర్దిష్ట ప్రజా ప్రయోజనం కోసం సేకరించిన భూమిని ఇతరుల ప్రయోజనం కోసం రియల్ ఎస్టేట్ ప్రాజెక్టులకు మళ్లించడం సాధ్యం కాదని కేటీఆర్ స్పష్టం చేశారు. గత ప్రభుత్వ హయాంలో 56 గ్రామాల పరిధిలో హైదరాబాద్ ఫార్మాసిటీ కోసం 20వేల ఎకరాలతో ప్రతిపాదనలను తయారు చేశామని కేటీఆర్ తెలిపారు. తెలంగాణ ప్రయోజనాల కోసం రాష్ట్ర ప్రభుత్వంతో కలిసి రైతులు ముందుకు వచ్చి తమ భూములను ఫార్మాసిటీ కోసం ఇచ్చారని పేర్కొన్నారు. ఇప్పుడు రైతన్నలు ఫార్మా కంపెనీలకు కేటాయించిన భూముల భవితవ్యంపై సందిగ్ధతలో ఉన్నారని చెప్పుకొచ్చారు. అభివృద్ధి పేరిట అప్పట్లో ఇచ్చిన ఆ భూములు ఇప్పుడు వృథాగా మారినట్టు కనిపిస్తుండటం వారి ఆశల్ని ఆవిరిచేస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ వ్యవహారంపై ప్రభుత్వం వెంటనే స్పందించి ప్రజలకు, రైతులకు స్పష్టత ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఫార్మాసిటీ భూముల వ్యవహారంలో కాంగ్రెస్ ప్రభుత్వం పెద్ద భూ కుంభకోణానికి తెర లేపిందని విమర్శించారు. రాష్ట్ర ప్రజలను మోసం చేసే ఏ ప్రయత్నాన్నైనా బీఆర్ఎస్ తరఫున అడ్డుకుంటామని కేటీఆర్ హెచ్చరించారు.

# 22 ఏళ్ల నిరీక్షణకు తెర.. పూర్తి ఏసీ కోచ్‌లతో ఎంఎంటీఎస్ రైళ్లు

-మొదటిపేజీ తరువాయి

నిత్యం ట్రాఫిక్ వలయంలో చిక్కుకుని ఇబ్బందులు ఎదుర్కొంటున్న హైదరాబాద్ నగరవాసుల కష్టాలు త్వరలోనే తీరనున్నాయ్. సాధారణంగా ప్రజలు ఒక చోటి నుంచి మరో చోటికి ప్రయాణించేందుకు బస్సులు, ఆటోలు, సొంతవాహనాలు, మెట్రో, లోకల్ ఎంఎంటీఎస్ ట్రైన్స్ నే ఆశ్రయిస్తుంటారు. అయితే, ట్రాఫిక్ రద్దీని భరించలేక ఇటీవల ఎక్కువమంది మెట్రోలోనే ప్రయాణిస్తున్నారు. కానీ, ఇది వరకంతా లోకల్ ఎంఎంటీఎస్ ట్రైన్స్ దే హవా. ఈ లోటు పూడ్చేందుకు మల్టీమోడల్ ట్రాన్స్‌పోర్ట్ సిస్టమ్ రైళ్లను త్వరలోనే ఏసీ కోచ్‌లతో నడవనున్నట్లు కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి ప్రకటించారు. ఈ ప్రకటన నగర వాసుల్లో ఉత్సాహాన్ని నింపుతోంది.

### ఎంఎంటీఎస్ రైళ్లకు గతవైభవం వస్తుందా?

హైదరాబాద్‌లో ట్రాఫిక్ భారాన్ని తగ్గించేందుకు ముఖ్యపాత్ర పోషించే ఎంఎంటీఎస్ రైళ్లు.. మెట్రో రైలు రాకముందు చాలామంది ప్రయాణికులకు ప్రధానమైన ఆప్షన్‌గా ఉండేవి. కానీ ఆ తరువాత ఏసీ వసతులు కలిగిన మెట్రో రైళ్లకు ప్రయాణికులు ఆకర్షితులవడంతో ఎంఎంటీఎస్ ప్రయాణికుల సంఖ్య క్రమంగా తగ్గింది. ఎంఎంటీఎస్ రైళ్లలో రోజుకు లక్షల మందికి పైగా ప్రయాణించే అవకాశం ఉన్నప్పటికీ ప్రస్తుతం కేవలం 50 వేల మందే ఈ సేవలను ఉపయోగించుకుంటున్నారు. ప్రధానంగా వేగం, సౌకర్యం, సమయపాలనలో లోపాలు, ఏసీ వసతి లేకపోవడం వంటి అంశాలు దీనికి కారణమని విశ్లేషణలు చెబుతున్నాయి.

### 22 ఏళ్ల నిరీక్షణకి తెర

22 సంవత్సరాలుగా ప్రజలు కోరుకుంటున్న ఏసీ కోచ్‌ల కల ఇప్పుడు నెరవేరబోతుంది. బొల్లారం, మేడ్చల్, ఘట్‌కేసర్, ఫలక్‌నుమా వంటి మెట్రో రైలు అందుబాటులో లేని మార్గాల్లో ప్రజలు ఎంఎంటీఎస్ సేవలపైనే ఆధారపడుతున్నారు. వీరికి ఇది ఊరటనిచ్చే అంశమనే చెప్పాలి. రోడ్డు మార్గంలో గంటల తరబడి ప్రయాణించాల్సిన పనిలేకుండా ఎంఎంటీఎస్ ద్వారా చాలా తక్కువ సమయంలోనే చేరుకునే అవకాశం ఉంటుంది. ఇకపై ఏసీ రైళ్లతో పాటు వేగవంతమైన ప్రయాణ అనుభూతి కూడా కలిగించనున్నట్లు సమాచారం. హైటెక్స్‌లో జరిగిన క్రెడాయ్ సమావేశంలో పాల్గొన్న కేంద్రమంత్రి కిషన్ రెడ్డి నగరానికి సంబంధించి అనేక కీలక అంశాలు ప్రకటించారు. హైదరాబాద్‌లో రెండో దశ మెట్రో పనులను తిరిగి ప్రారంభించనున్నట్లు తెలిపారు. అలాగే సికింద్రాబాద్‌లో రూ.720 కోట్లతో రైల్వే అభివృద్ధి, హైదరాబాద్ - విజయవాడ గ్రీన్‌ఫీల్డ్ నేషనల్ హైవే నిర్మాణం కూడా త్వరలోనే పూర్తవుతుందని తెలిపారు. వరంగల్, ఆదిలాబాద్ ప్రాంతాల్లో కొత్త ఎయిర్‌పోర్ట్ నిర్మాణం కూడా కేంద్ర ప్రణాళికలో భాగమని వెల్లడించారు. ఈ చర్యల వల్ల హైదరాబాద్‌లో ప్రజా రవాణా వ్యవస్థ మరింత సౌకర్యవంతంగా మారనుంది. ఎంఎంటీఎస్ సేవలతో పాటు మెట్రో, హైవేలు, విమానాశ్రయాల అభివృద్ధి ద్వారా నగర వాసులకు ట్రాఫిక్ భారాన్ని తగ్గించే దిశగా ప్రభుత్వం కీలకంగా అడుగులు వేస్తోంది.

# 'ఓట్ల చోరీ' ఆరోపణలు ఖండించిన చీఫ్ ఎలెక్షన్ కమీషనర్

-మొదటి పేజీ తరువాయి

ఎన్నికల సంఘానికి ఎలాంటి భేదభావాలు ఉండవని, అన్ని పార్టీలను సమానంగా చూస్తామని ఆయన పేర్కొన్నారు. రాజ్యాంగ సంస్థలను అవమానించడం సరికాదన్నారు. ఓటరు జాబితాను బూత్ లెవల్‌లోనే ప్రతి పార్టీ చూసుకుంటుందని పేర్కొన్నారు. సంస్కరణల్లో భాగంగానే ఓటరు జాబితాను సవరిస్తున్నట్లు స్పష్టం చేశారు. 18 ఏళ్లు నిండిన ప్రతీ ఒక్కరికీ ఓటు హక్కు ఉంటుందని.. పౌరుల మధ్య ఇసి వివక్ష చూపదు అని అన్నారు. చట్టాలను ఇసి ఎప్పుడూ గౌరవిస్తుందని తెలిపారు. బిహార్‌లో ఓటరు జాబితా సమగ్ర సవరణ లో ఓట్లు తొలగిస్తే అభ్యంతరాలు చెప్పవచ్చు అని.. సర్‌లో అన్నీ రాజకీయ పార్టీలను భాగస్వామ్యం చేస్తామన్నారు. అబద్ధపు ప్రచారాలను పట్టించుకోమని.. ప్రతిపక్షాలు ఓటర్లను తప్పుదారి పట్టిస్తున్నారని మండిపడ్డారు. ఎన్నిక ప్రక్రియలో లోపాలున్నా ప్రతిపక్షాలు అభ్యంతరాలు తెలుపవచ్చని సూచించారు.

# ఆదిలాబాద్ లో భారీ వర్షాలు నీట మునిగిన ఇండ్లు

-మొదటి పేజీ తరువాయి

ఆదిలాబాద్: ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో భారీగా వర్షాలు కురవడంతో భారీగా వరద ప్రవహిస్తోంది. భారీ వర్షాలకు వాగులు, వంకలు పొంగి పొర్లుతుండగా కుంటలు, చెరువులు అలుగు పారుతున్నాయి. లోతట్టు ప్రాంతాలు జలమయంగా మారాయి. జీఎస్ ఎస్టేట్, భుక్తాపూర్, వికలాంగుల కాలనీ, బొక్కలగూడ, లక్ష్మీనగర్, భాగ్యనగర్, తాటిగూడ, మణిపూర్, పంజాబ్‌చౌక్,శాంతినగర్,రవీంద్రనగర్ కాలనీలు నీట మునిగాయి. భారీగా వరద నీరు రావడంతో ఇండ్లు మునిగిపోయాయి. ఇళ్లలోని బియ్యం, నిత్యావసర సరుకులు, ఎలక్ట్రానిక్ వస్తువులు తడిసిపోయాయి. భారీగా ఆస్తి నష్టం జరిగినట్టు సమాచారం. ప్రభుత్వమే తమను ఆదుకోవాలని వరద బాధితుల డిమాండ్ చేస్తున్నారు. ఆదిలాబాద్ జిల్లా వ్యాప్తంగా భారీ వర్షాలతో భారీగా పంట నష్టం జరిగింది. గుడిహత్నూర్, సిరికొండ, తాంసి, తలమడుగు, జైనథ్, బేల,ఇంద్రవెల్లి మండలాల్లో వందలాది ఎకరాల మునిగిపోవడంతో పంట నష్టం జరిగింది.

# దళితవాడ డ్రైనేజీ కాలువలను వెంటనే శుభ్రం చేయాలి: కేవీపీఎస్

గోవిందరావుపేట



మండలంలోని పసర గ్రామపంచాయతీ పరిధిలోగల దళితవాడలో అస్తవ్యస్తంగా ఉన్న డ్రైనేజీ వ్యవస్థను వెంటనే శుభ్రం చేయాలని కెవిపిఎస్ ములుగు జిల్లా అధ్యక్షులు అంబాల మురళి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆదివారం దళితవాడలోని డ్రైనేజీ వ్యవస్థను కెవిపిఎస్ సభ్యులు పరిశీలించారు. ఈ సందర్భంగా కెవిపిఎస్ ములుగు జిల్లా అధ్యక్షులు అంబాల మురళి మాట్లాడుతూ.. డ్రైనేజీ వ్యవస్థ చెత్తాచెదారం పిచ్చి మొక్కలతో మురుగునీరు పోకుండా నిలువ ఉండి దుర్వాసన వేస్తోందని అన్నారు. ఈ పరిస్థితుల్లో ప్రజానీకానికి అనారోగ్యం బారిన పడే అవకాశం ఉందని అన్నారు. మలేరియా డెంగు వ్యాధులు ప్రబలుతాయని అన్నారు. పంచాయతీ అధికారులు వెంటనే స్పందించి తక్షణ చర్యలు చేపట్టాలని మురళి డిమాండు చేశారు. అదేవిధంగా కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజాపాలన పేరుతో మాయమాటలు చెబుతూ ప్రజాసమస్యలు పట్టించుకోవడంలేదని మురళి ధ్వజమెత్తారు. ఓట్లప్పుడూ మాత్రమే ప్రజలు గుర్తుకువస్తారని, దళితులను వారి పాలేరులుగా వాడుకుంటున్నారని మండి పడ్డారు. కాంగ్రెస్ పాలనలో దళితులకు ఒరిగిందేమి లేదని, కాంగ్రెస్ పాలన లో మాత్రబతుకులు మారలేదని ఆవేదన వ్యక్తం తెలియజేశారు. ఓట్ల కోసం దళిత వాడల కు వస్తే కాంగ్రెస్ పాలకులకు తగిన గుణపాఠం చెబుతామని మురళి హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జెమిని రవి, బిక్షపతి, శ్రీరామ్, పులి, మహేష్, బన్నీ, తదితరులు పాల్గొన్నారు.

# పోచారం ప్రాజెక్టులోకి కొనసాగుతున్న వరద..

నాగిరెడ్డిపేట్

నాగిరెడ్డిపేట మండలంలోని పోచారం ప్రాజెక్టులోకి ఆదివారం వరద కొనసాగుతున్నట్టు ప్రాజెక్టు డి ఈ ఈ వెంకటేశ్వర్లు తెలిపారు. ఎగువ ప్రాంతాల నుండి 3954 క్యూసెక్కుల నీరు ప్రాజెక్టులోకి వస్తున్నట్లు ఆయన తెలిపారు. ప్రాజెక్టు నుండి దిగువకు కెనాల్ ద్వారా 100 క్యూసెక్కుల నీరు విడుదలవుతున్నట్లు ఆయన తెలిపారు. మిగతా 3854 క్యూసెక్కుల నీరు పొంగిపోతున్నట్లు ఆయన తెలిపారు.



PDF created with pdfFactory Pro trial version pdffactory.com

# ప్రజల కష్టాలను తెలుసుకొని తీర్చడమే ధ్యేయం : ఎమ్మెల్యే

జన్నారం బోజనపు సురేందర్ ఆగస్టు 17 (తెలంగాణ పత్రిక)

ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ ప్రజల కష్టాలను తెలుసుకొని తీర్చడమే ధ్యేయమని ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ అన్నారు.గత 3 రోజులుగా కురిసిన భారీ వర్షాల కారణంగా ప్రజలు ఇబ్బందులు పడ్డ జన్నారం మండలంలోని పొన్కల్ బుడగ జంగాల కాలనీలో పర్యటించి,రోటిగూడ గీతా నగర్,మహ్మదాబాద్ గ్రామాల మధ్యలో ఉన్న లో లెవెల్ కల్వర్టును ఆదివారం ఉదయం ఆయన పరిశీలించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ వరద బాధితులందరినీ ప్రభుత్వం ఆదుకుంటుందన్నారు.ఇబ్బందులు ఎదుర్కొంటున్న



ప్రజలకు తక్షణమే సహాయం అందించాల్సిందిగా స్థానిక అధికారులను ఆయన ఆదేశించారు.రోటిగూడ గీతానగర్ సమీపాన ఉన్న లో లెవెల్ కల్వర్టు వద్ద బ్రిడ్జి నిర్మించడం కోసం ప్రస్తుతం ఫైనాన్స్ లెవల్లో క్లియరెన్స్ కోసం ప్రతిపాదనలు పంపించినట్లు



ఆయన చెప్పారు. ప్రజా సమస్యలన్నింటినీ ఎమ్మెల్యేగా తీర్చడానికి కృషి చేస్తానని ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో పలువురు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రయాణికుల ప్రాంగణమా? లేక వ్యవసాయ క్షేత్రమా?

-గూడూరు ఆర్టీసీ బస్టాండ్ ప్రాంగణంలో నాటు వేసి నిరసన తెలిపిన ఎం సిపిఐ( యు) పార్టీ నాయకులు

పెద్ద గూడూరు/ కొత్తగూడ/ గంగారం:- ఆగస్టు 17. (తెలంగాణ పత్రిక ప్రతినిధి):-

మహబూబాబాద్ జిల్లా, అనంతరం జరిగిన కార్యక్రమంలో ఎం సిపిఐ (యు) పార్టీ మహబూబాబాద్ జిల్లా సహా కార్యదర్శి నూకల ఉపేందర్ యాదవ్ మాట్లాడుతూ.. గూడూరు మండల కేంద్రంలో జాతీయ రహదారి వెంబడి ఉన్న ఆర్టీసీ ప్రాంగణం ఇటీవల కురిసిన వర్షాలకు మొత్తం బురదమయం కావడంతో నిత్యం భద్రాచలం, హైదరాబాద్, వరంగల్, మంచిర్యాల, కరీంనగర్, భూపాల పల్లి తదితర ప్రాంతాలకు వెళ్లే ప్రయాణికులు బస్సు ఎక్కాలంటే చిన్నపిల్లలు, ముసలి వాళ్ళు, మహిళలు, పురుషులు బస్సు ఎక్కలేని పరిస్థితి దాపురించింది. బస్టాండ్ ప్రాంగణంలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేస్తూ.. నిరసనగా పార్టీ ఆధ్వర్యంలో, ఆర్టీసీ బస్టాండ్ ప్రాంగణంలో నాటువేసి



నిరసన వ్యక్తం చేశారు. ఇట్టి విషయంపై గతంలో అనేక పత్రికలు మీడియా సంస్థలు కథనాలు ప్రచురించడం జరిగిందని, స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు వారి ప్రజాప్రతినిధులు మంత్రుల ద్వారా సిసి మంజూరు చేయిస్తామని హామీ ఇచ్చారు. కానీ నేటి వరకు సిసి ఏర్పాటు చేయకపోయడం కాదు కదా? చిరుజల్లులకే బురదమయంగా మారుతున్న బస్టాండ్ లో కనీసం తాత్కాలికంగానైనా ఒక ట్రాక్టర్ డస్ట్ ఏర్పాటు చేయడంలో కూడా విఫలమైన నర్సంపేట ఆర్టీసీ డిపో మేనేజర్ ప్రసన్న లక్ష్మి, దీంతో బస్టాండ్ ప్రాంగణం మొత్తం బురదమయమై? ప్రతిరోజు ప్రయాణికులు చాలా ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా సంబంధిత ఆర్టీసీ కార్పొరేషన్ ఉన్నత అధికారులు, ప్రజాప్రతినిధులు స్పందించి గూడూరు బస్టాండ్ ప్రాంగణంలో సీసీ కెమెరాలను, బస్సు వేళలను చూపించే సూచిక బోర్డులను, గిరిజన ప్రాంతవాసుల మేజర్ మండలం అయినందున, ఏ సమయములో ఏ బస్సులు ఎటువైపు వెళుతున్నాయో సమాచారం తెలియజేసే అనౌన్స్ మెంట్ తో, ప్రయాణికులను అప్రమత్తం చేయడానికి తప్పనిసరిగా అనౌన్స్మెంట్ పరికరాలను ఏర్పాటు చేయాలని, అదేవిధంగా రక్షిత మంచినీటి సౌకర్యాన్ని తప్పనిసరిగా ఏర్పాటు చేసి, ప్రయాణికులకు సౌకర్యాలు కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు ఈసం రామయ్య, కటకం బుచ్చి రామయ్య, గుండగాని సత్తయ్య, రమేష్, శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.


# పండగల ఇందిరమ్మ ఇళ్ల కడప పూజా

-ముఖ్య అతిథిగా పాల్గొన్న రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్

-లబ్ధిదారులకు చీర సారె అందజేసిన విప్

వేములవాడ, ఆగస్టు,17, తెలంగాణ పత్రిక.

వేములవాడ పట్టణంలోని బాలనగర్ లో పలువురి లబ్ధిదారుల ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం భాగంగా ఆదివారం నిర్వహించిన ఇందిరమ్మ ఇళ్ల కడప పూజా కార్యక్రమంలో రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆనాడు ఇచ్చిన మాట ప్రకారం లబ్ధిదారులకు తోబుట్టు వలె చీర సారె ను ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ అందజేశారు.గతంలో



పూరి గుడిసెల్లో, చెట్ల కింద తాటి మట్టలు వేసుకొని ఉండేవరమని,నేడు ఇందిరమ్మ రాజ్యంలో స్వంత ఇంటి కల నెరవేరుతుందని సంతోషం వ్యక్తం చేశారు.స్వంత ఇంటి కల నెరవేరిందని ఇందుకు



సహకరించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి,రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ కి లబ్ధిదారులు ధన్యవాదాలు తెలిపారు.

# నిబంధనలు విరుద్ధంగా డీ.జే లు ఏర్పాటు చేస్తే కఠిన చర్యలు తప్పవు

-గణేష్ మండపాల వద్ద పోలీస్ శాఖ అనుమతితో చిన్న స్పీకర్లు మాత్రమే ఏర్పాటు చేసుకోవాలి.

-వేములవాడ పట్టణ ఇన్స్పెక్టర్ వీరప్రసాద్

వేములవాడ, ఆగస్టు,17, తెలంగాణ పత్రిక.

ఈరోజు పోలీస్ స్టేషన్లో పట్టణ పరిధిలోని డి.జె యజమానులతో సమావేశం నిర్వహించి డి.జె యజమానులు పోలీస్ వారి సూచనలు బేఖాతరు చేస్తూ నిబంధనలకు విరుద్ధంగా డి.జె నిర్వహించినట్లు అయితే కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని స్పష్టం చేశారు. ఈ సందర్భంగా సి.ఐ మాట్లాడుతూ.నిబంధనలకు విరుద్ధంగా డి.జె లు నిర్వహించిన ,యాంప్లిఫైయర్ తో బాక్స్ లు



ఏర్పాటు చేసిన కఠిన చర్యలు తీసుకుంటామని, గణేష్ నవరాత్రి ఉత్సవాల్లో మండపాల వద్ద కానీ,శోభయాత్రలో కానీ డీజేలు కానీ యాంప్లిఫైయర్ తో బాక్స్ లు ఏర్పాటు చేసి ప్రజలకు ఇబ్బంది కలిగించిన డి.జె యజమానులతో పాటుగా నిర్వహకులపై కఠినచర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు.గణేష్ మండపాల వద్ద పోలీస్ అధికారుల అనుమతితో చిన్న స్పీకర్లు మాత్రమే ఏర్పాటు చేసుకోవాలని అదికూడా రాత్రి 10 గంటల వరకు మాత్రమే అని,అధిక శబ్దాలు చేసే డి.జె ల వలన చిన్న పిల్లలు,విద్యార్థుల చదువుకు,వృద్ధులు ఆరోగ్యనికి ఇబ్బంది పడుతున్న నేపథ్యంలో డి.జె నిర్వహకులపై డయల్100 కాల్స్ వస్తున్నాయని వేములవాడ పట్టణ పరిధిలో ఎట్టి పరిస్థితుల్లో డి.జె లకు అనుమతి లేదు అని స్పష్టం చేశారు.

# భారీ వాన ప్రభావంతో పోటెక్కిన వరద

-నీటితో ....సిరికొండ మండలమంతా అతలాకుతలం....

-వర్షాల ప్రభావంతో పోటెక్కిన నేటి ప్రభావంతో రహదారులను ధ్వంసం చేసింది...

-భారీగా పంట నష్టం.... కన్నీరు మున్నేరు అవుతున్న రైతులు....

-అండ్ బి ఈఈ శివరాంలిడి ఈ రాజేశ్వర్లిడీఎల్పిఓ ఫణిందర్లిఎంపిడీఓ రవీందర్

తెలంగాణ పత్రిక-బోథ్ ఆర్సీ షేక్ షాకీర్ - ఆగష్టు 17 :-

ఆదిలాబాద్ జిల్లా లో కురిసిన భారీ వర్షం తో వచ్చిన వరద నీటి తో సిరికొండ మండలం లోని కొండాపూర్ గ్రామ శివరం లో చిక్ మాన్ వాగు పైన ఉన్న వంతెన అప్రోచ్ రోడ్డు పూర్తిగా కొట్టుకు పోవడం తో ఆదివారం రోజునా వంతెన ను ఆర్ అండ్ బి ఈఈ శివరాం, డి ఈ రాజేశ్వర్, డీఎల్పిఓ



ఫణిందర్, ఎంపిడీఓ రవీందర్,ఎంపీవో సంతోష్ అలాగే సిరికొండ నుండి రాంపూర్ వాగు చికమాన్ బ్రిడ్జి తరువాత రోడ్డు మొత్తం గుంతలు మరియు రోడ్డు మొరం కొట్టుకపోయినది వెంటనే గ్రామ పంచాయతీ సెక్రటరీ లు చెప్పి త్వరగా మరమ్మత్తులు చేసి తాత్కాలిక రవాణా సౌకర్యం కల్పించాలని చెప్పడం జరిగింది.కాంగ్రెస్ నాయకులు మండల అధ్యక్షుడు షైక్ ఇమామ్, కంచం లక్ష్మణ్, జెల్ల సతీష్, బొడ్డు నవీన్, ఇమామ్, పవార్ ప్రవీణ్,రషీద్, రాజేశ్వర్,ఫెరోజ్, ఆఫీజ్, మంగరపు రమేష్, గంగన్న,శాపి,మారుతీ తదితరులు పాల్గొన్నారు.



# చెరువులో పడి వ్యక్తి మృతి

మంచిర్యాల జిల్లా, ఆర్సి తుడుం జితేందర్, ఆగస్టు 17:

జన్నారం మండలం రాయికుంట కొత్త చెరువులో చేపల వేటకు వెళ్లిన వ్యక్తి మృతి చెందాడు. గ్రామస్థుల వివరాల ప్రకారం.. ఆదివారం ఉదయం కొత్తపేట, కొత్తగూడెంకు చెందిన ఆత్రం భీము (36) కొత్త చెరువులో చేపలు పడుతుండగా, ప్రమాదవశాత్తు నీటిలో పడి మరణించాడు. హఠాత్తుగా



ఫిట్స్ రావడంతో నీటిలో పడిపోయి ఉండవచ్చని గ్రామస్తులు అనుమానం వ్యక్తం చేస్తున్నారు. ఈ ఘటనతో రాయికుంట, కొత్తపేట, కొత్తగూడెం గ్రామాలలో విషాదం నెలకొంది. పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది..

## ముంపు గ్రామాల్లో పర్యటించిన ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్

మంచిర్యాల జిల్లా, ఆర్సి తుడుం జితేందర్, (తెలంగాణ పత్రిక) ఆగస్టు 17:

జన్నారం మండలంలోని మేజర్ పంచాయతీ పొన్కల్ పరిధిలోని బుడగ జంగాల కాలనీలో ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మా బొజ్జు పటేల్ ఆదివారం ఉదయం సందర్శించారు. జన్నారం వాగు పక్కన ఉన్న ప్రాంతంలో ఇళ్లను తొలగించి, పరిసర ప్రాంతంలో ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేసి



మరోచోటికి మారుస్తామని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. భారీ వర్షాల నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. మంచినీటి సమస్యను కూడా పరిష్కరిస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు, గ్రామ ప్రజలు, తదితరులు, పాల్గొన్నారు.

## భారతీయ జనతా పార్టీ రంగారెడ్డి జిల్లా(అర్బన్) ఉపాధ్యక్షులుగా మూల అనిల్ గౌడ్

రంగారెడ్డి జిల్లా, శేరిలింగంపల్లి నియోజకవర్గం, ఆగస్టు 17, (తెలంగాణ పత్రిక)

భారతీయ జనతా పార్టీ రంగారెడ్డి జిల్లా(అర్బన్) ఉపాధ్యక్షులుగా శేరిలింగంపల్లి నియోజకవర్గానికి చెందిన మూల అనిల్ గౌడ్, నియమితులయ్యారు. ఈ మేరకు జిల్లా అధ్యక్షుడు వనపల్లి శ్రినివాస్ రెడ్డి నియామక పత్రాన్ని విడుదల చేశారు. ఈ సందర్భంగా మూలా అనిల్ గౌడ్, మాట్లాడుతూ తనపై నమ్మకం ఉంచి బాధ్యతలను అప్పగించిన అధ్యక్షులు శ్రీనివాస్ రెడ్డి,కి, రాష్ట్ర అధ్యక్షులు



రామచందర్ రావు,కి ప్రత్యేకంగ కృతజ్ఞతలు తెలిపారు. రంగారెడ్డి జిల్లా అర్బన్ లో పార్టీ అభివృద్ధి కోసం సాయశక్తుల కృషి చేస్తానని తెలిపారు..

## సమాజాన్ని కళాకారులు చైతన్యం చేయాలి



జన్నారం బోజనపు సురేందర్ ఆగస్టు 17 (తెలంగాణ పత్రిక)

సమాజాన్ని, ప్రజలను కళాకారులు చైతన్యం చేయాలని జన్నారం అటవీశాఖ ఎఫ్డిఓ రామ్మోహన్, మాజీ జడ్పిటిసి ఎర్ర చంద్రశేఖర్ సూచించారు. జన్నారం మండల కేంద్రంలోని జ్యోతి గార్డెన్స్ లో ఆదివారం ఆదర్శ కళాకారులు ఏర్పాటు చేసిన ఆదర్శ మ్యూజిక్ యూట్యూబ్ ఛానల్ ను వారు ప్రారంభించారు. అనంతరం వారు మాట్లాడుతూ అందరినీ చైతన్యం చేసే శక్తి ఒక కళాకారులకు మాత్రమే ఉందన్నారు. అలాగే అడవులు, వన్యప్రాణులను కాపాడుకునే విధంగా కళాకారులు అందరిలో చైతన్యం తీసుకురావాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో ఐద్వా మహిళా సంఘం జిల్లా అధ్యక్షురాలు పోతు విజయశంకర్, మాజీ కోఆప్షన్ సభ్యులు మున్వర్ అలీ ఖాన్, టీఎన్జీవో నేత శ్రీనివాస్, పలువురు ప్రముఖులు, తదితరులు పాల్గొన్నారు.

## ముత్యాలమ్మ గుడి దగ్గర భక్తుల రద్దీ

ఏన్కూర్ తెలంగాణ పత్రిక ఆగస్టు 17:

శ్రావణమాసం చివరి ఆదివారం కావడంతో ఏన్కూర్ మండల పరిధిలో ముత్యాలమ్మ గుడి దగ్గర భక్తులు అధిక సంఖ్యలో వచ్చి మొక్కులు చెల్లించుకోవడం జరిగింది భక్తులు రద్దీగా ఉండటం వల్ల క్యూ లైన్ లో వెళ్ళవలసి వచ్చిందని సుమారుగా అమ్మవారి దర్శనానికి రెండు గంటల సమయం పడుతుందని భక్తులు చెబుతున్నారు. గత ఆదివారం భక్తుల రద్దీ అంతగా లేదని ఈ వారం చివరి ఆదివారం కావడంతో భక్తులు రద్దీ పెరిగిందని గ్రామ ప్రజలు తెలియజేశారు.



PDF created with pdfFactory Pro trial version pdffactory.com

## నీట్ లో ర్యాంక్ సాధించిన రాథోడ్ హిమబిందు ని సన్మానించిన బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాధవ్



తెలంగాణ పత్రిక-బోథ్ ఆర్సీ షేక్ షాకీర్ – ఆగష్టు 17 :-

ఇచ్చోడ మండలంలోని దేవుల్ నాయక్ తాండ గ్రామానికి చెందిన బీఆర్ఎస్ నాయకులు రాథోడ్ ప్రవీణ్ కూతురు రాథోడ్ హిమబిందు కి నీట్ నేషనల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీలో దేశంలో 3000 ర్యాంక్ సాధించినందుకు ఆదివారం రోజు నా బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాధవ్ గారు శాలువతో సన్మానించి అభినందించారు. ఈ సందర్భంగా రిమ్స్ ఆసుపత్రిలో ఏంబీబీఎస్ 3వ సంవత్సరం చదువుతున్న అనిల్ అన్న అభిమాని రాథోడ్ హరికృష్ణ మరియు ట్రావెల్ ఫోటోగ్రఫర్ అనిల్ అన్న అభిమాని రాథోడ్ యువరాజ్ మర్యాద పూర్వకంగా కలిసి ఎమ్మెల్యే అనిల్ జాధవ్ ఆశీర్వాదం తీసుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అనిల్ జాధవ్ మాట్లాడుతూ చదువులో రాణిస్తున్న మీరు మరింత ఉన్నత శిఖరాలకు చేరాలని ఆశీర్వదించారు. పిల్లలకు గొప్ప చదువును అందిస్తున్న రాథోడ్ ప్రవీణ్ కి ఎమ్మెల్యే అనిల్ జాధవ్ అభినందించారు.

## కాంగ్రెస్ పార్టీ నాయకురాలు గాజుల సుగుణ ను పరామర్శించిన ఎమ్మెల్యే

జన్నారం బోజనపు సురేందర్ ఆగస్టు 17 (తెలంగాణ పత్రిక)



మంచిర్యాల జిల్లా జన్నారం మండలంలోని రోటిగూడ గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకురాలు గాజుల సుగుణ గత కొంత కాలంగా అనారోగ్యంతో బాధపడుతుండడంతో విషయం తెలుసుకున్న ఖానాపూర్ ఎమ్మెల్యే బొజ్జు పటేల్ ఆదివారం వారిని పరామర్శించారు. ప్రస్తుత ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకొని ధైర్యాన్ని కల్పించారు. వారితో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## కళాకారులకు సన్మానం




చిగురుమామిడి,ఆగస్టు17 (తెలంగాణ పత్రిక):

భాషా సంస్కృతిక శాఖ సంకల్ప స్వచ్ఛంద సేవా సంస్థ సంయుక్తంగా హుస్నాబాద్ లో నిర్వహించిన నియోజకవర్గస్థాయి పౌరాణిక జానపద కళాజాత కార్యక్రమంలో చిగురుమామిడి మండలానికి చెందిన సుందరగిరి,చిగురుమామిడి, లంబాడి పల్లె,సీతారాంపూర్, ఇందుర్తి గ్రామాలకు చెందిన కళాకారులు వీర బ్రహ్మంగారి చరిత్ర నాటక ప్రదర్శన చేసి అందరి మన్ననులు పొంది ముఖ్యఅతిథి సిద్దిపేట్ జిల్లా శాఖ గ్రంధాలయ చైర్మన్ కేడం లింగమూర్తి నిర్వాహకులు వలస సుభాష్ చేతుల మీదుగా సన్మానంతో పాటు ప్రశంస పత్రాలు పొందారు ఈ కార్యక్రమంలో చిగురుమామిడి కళాకారుల కమిటీ మండల అధ్యక్షుడు శ్రీరామోజు రాజ్ కుమార్,జిల్లా సహాయ కార్యదర్శి చందబోయిన పరశురాములు, కుతాడి కొమురయ్య, మూసాపురి సంపత్,లోకిని పోచయ్య,శ్రీరామోజు రాములు,వంతడ్పుల శ్రీకాంత్, గంగుల లింగం,మంద కుమారస్వామి తదితరులు పాల్గొన్నారు.

## ఎన్ సి పి పార్టీ పురోగతిపై సమావేశం



సత్తుపల్లి, ఆగస్టు 17 (తెలంగాణ పత్రిక)

ఎన్ సి పి పార్టీ, ఎన్డీఏ కూటమి జాతీయ అధ్యక్షులు, మహారాష్ట్ర డిప్యూటీ సీఎం అజిత్ దాదా పవార్ ఆదివారం న్యూ ఢిల్లీ లోని వారి కార్యాలయంలో ఎన్సీపీ పార్టీ ఎమ్మెల్యేలు, ఎంపీలు, జాతీయ కార్యవర్గ సభ్యులతో అన్ని రాష్ట్రాలలో ఎన్సీపీ పార్టీ పురోగతి పై సమావేశ మైనట్లు ఎన్సీపీ పార్టీ ఇండియా కూటమి తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు మద్దిశెట్టి సామేలు తెలిపారు. అదే విధంగా త్వరలో అన్ని రాష్ట్రాల అధ్యక్షులను కలవనున్నట్లు మద్దిశెట్టి సామేలు తెలిపారు.

# వర్షానికి ఇళ్ళు కూలిన బాధితులు ఆందోళన చెందొద్దు

వాంకిడి ఆగష్టు 17 (తెలంగాణ పత్రిక):-





వాంకిడి మండలం లోని ఎనోలి గ్రామంలో ఆదివారం కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు పర్యటించారు. గత ఐదు రోజులుగా వర్షానికి గ్రామంలో పాక్షికంగా దెబ్బతిన్న పూర్తిగా పడిపోయిన ఇండ్లను ప్రజా ప్రతి నిధులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. వర్షానికి ఇండ్లు దెబ్బ తినడంతో ఎవరు అధైర్య పడవద్దు అని ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇండ్ల పథకం ద్వారా బాధితులకు రెండవ జాబితాలో తప్పకుండా ఇండ్లు మంజూరు చేసి నిర్మిస్తామనిహామీ ఇచ్చి భరోసా కల్పించారు. కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రభుత్వం నిరుపేదలకు ఎల్లప్పుడు అండగా ఉంటుందని మండలంలో సంక్షేమ పథకాల అమలు మరియు అభివృద్ధి కార్యక్రమాలు నిరంతరం జరుగుతున్నాయి అని ఆయన వెల్లడించారు. అనంతరం ఎనోలి గ్రామానికి ఆనుకొని ఉన్న వంతెన వర్షానికి పూర్తిగా కుంగిపోయిన వంతెనను గ్రామస్తులతో కలిసి చూశారు. మండల మరియు జిల్లా సంభందిత అధికారుల దృష్టికి తీసుకుని వెళ్ళి సమస్యను త్వరలోనే పరిష్కారం అయ్యేలా ప్రయత్నం చేస్తానని,గ్రామస్తులకు రాకపోకలకు ఆటంకం కలగ కుండా చర్యలు తీసుకుంటాను అని ఆయన గ్రామ ప్రజలకు హామీ ఇచ్చారు.వాంకిడి ఉప సర్పంచ్ సెల్వట్కర్ పెంటు, ఏనోలి గ్రామ మాజీ ఉప సర్పంచ్ బాబురావు, గ్రామ పటేల్ కొట్రంగె పొచ్చు మరియు గ్రామ యువకులు ఉన్నారు.

## టియుడబ్ల్యూ జే (ఐజెయు )2 నూతన కార్యవర్గం ఏకగ్రీవ ఎన్నిక..



గంభీరావుపేట తెలంగాణ పత్రిక ఆగస్టు 17

టీయూడబ్ల్యూజే (ఐజేయు)2 గంభీరావుపేట నూతన కార్యవర్గం ఏకగ్రీవంగా ఎన్నికైంది. అధ్యక్షుడిగా అబ్దుల్ రహీం, ఉపాధ్యక్షుడిగా బొంగు మల్లేశం యాదవ్, ప్రధాన కార్యదర్శిగా చేపూరి సంతోష్ చారి, కోశాధికారిగా నారోజు నరేష్ చారి, సంయుక్త కార్యదర్శిలుగా పల్లె శ్రీనివాస్ బ్రహ్మచారి అర్జున్ రెడ్డి, సలహాదారులుగా సిరిపురం అంజయ్య పెరియర్ రామస్వామి ఏడబోయిన శంకర్ రమేష్ గణేష్, కార్యవర్గ సభ్యులుగా ఎడబోయిన నారాయణ షేక్ షబ్బీర్ మిట్టపల్లి బాలరాజు భరత్ తోక దేవదాస్ లు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. నూతన కార్యవర్గాన్ని బిఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు పెద్దవేని వెంకట్ యాదవ్, జాతీయ మాలల ఐక్యవేదిక సిరిసిల్ల జిల్లా అధ్యక్షుడు దోసల చంద్రం, మున్నూరు కాపు రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ కూర సురేష్ లు శాలువాలతో ఘనంగా సన్మానించారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన ఐఎన్టియుసి రాష్ట్ర కార్యదర్శి బంటు చొక్కయ్య గౌడ్



తెలంగాణ పత్రిక,మిర్యాలగూడ ఆగస్టు 17:

వేములపల్లి మండలం ఆమనగల్లు గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ మాజీ సర్పంచ్ దేశ బోయిన పార్వతమ్మ వెంకట్రాములు ద్వితీయ కుమారుడు వెంకటకృష్ణ వెడ్స్ శైలజ వివాహ వేడుకలు మిర్యాలగూడ మండలం కొత్తగూడెం శ్రీ రాజరాజేశ్వరి ఫంక్షన్ హాల్ నందు వేద పండితులచే అంగరంగ వైభవంగా జరిగాయి.ఈ వివాహ వేడుకలకు ముఖ్యఅతిథిలుగా ఐఎన్టీయుసీ రాష్ట్ర కార్యదర్శి బంటు చొక్కయ్య గౌడ్ ఆమనగల్లు తాజా మాజీ సర్పంచ్ వలంపట్ల ప్రవీణ్ తో కలిసి పాల్గొని నూతన వధూవరులను అక్షింతలు వేసి నిండు నూరేళ్లు చిలుకాగోరింకల కలిసి ఉండాలని ఆశీర్వదించారు.ఈ కార్యక్రమంలో తాజా మాజీ వార్డ్ నెంబర్ మెరుగు జానీ ,సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు వల్లంపట్ల కోటయ్య, వల్లంపట్ల అశోక్ (టీచర్), మెరుగు భరత్,మెరుగు అనిల్ కుమార్ (కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ అధ్యక్షులు), మెరుగు వెంకన్న, ముండ్ల గంగయ్య, లోండ తిరుమలేష్, సతీష్ ,వెంకటేష్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## నష్టపోయిన పంట పొలాలకు ఎకరానికి రూ. 25 వేలు నష్టపరిహారం చెల్లించాలి

-భారీ వర్షంతో మునిగిన పంట పొలాలను పరిశీలించిన బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాధవ్

తెలంగాణ పత్రిక-బోథ్ ఆర్సీ షేక్ షాకీర్ -ఆగష్టు 17 :-






ఆదిలాబాద్ జిల్లా లో రెండు రోజుల నుంచి ఎడతెరిపి లేకుండా కురుస్తున్న భారీ వర్షాలకు మునిగిన బోథ్నియోజకవర్గం బజార్ హత్నూర్ మండల కేంద్రంలో పంట పొలాలను ఆదివారం రోజునా బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాధవ్ పరిశీలించారు. నష్టపోయిన రైతులకు పలకరించి ధైర్యంగా ఉండాలని ప్రభుత్వం తరపున నష్ట పరిహారం అందేలా ఒత్తిడి తీసుకొస్తానని భరోసా కల్పించారు. నష్టపోయిన పంటలకు ఎకరాకు రూ. 25 వేలు నష్టపరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు. నష్టపోయిన ప్రతీ గుంట భూమిని రికార్డు చేసి నివేదిక అందజేయాలని ప్రతీ ఒక్క రైతుకు న్యాయం జరిగేలా అధికారులు పని చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఆదిలాబాద్ జిల్లా యాదవ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా శ్రీ కృష్ణ జన్మాష్టమి వేడుకలు






-ముఖ్య అతిథిగా పాల్గొన్న బోథ్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి ఆడే గజేందర్

తెలంగాణ పత్రిక-బోథ్ ఆర్సీ షేక్ షాకీర్ – ఆగష్టు 17 :-

యాదవ స్టడీస్ హాస్టల్ భవనానికి ప్రతి ఏటా 25 లక్షలు రూపాయలు నిధులు మంజూరు చేస్తా – ఆడే గజేందర్ యాదవ ముద్దు బిడ్డ రాజ్యసభ్యులు అనిల్ కుమార్ యాదవ్ తో ఆదిలాబాద్ జిల్లాలో యాదవల అభివృద్ధికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకెళ్తా – ఆడే గజేందర్ ఆదివారం రోజునా ఆదిలాబాద్ జిల్లా యాదవ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా శ్రీ కృష్ణ జన్మాష్టమి వేడుకలు పిర్టీయూ భవన్ లో నిర్వహించారు ఈ వేడుకల్లో ముఖ్య అతిథిగా బోథ్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి ఆడే గజేందర్ పాల్గొన్నారు. ముందుగా జిల్లా అధ్యక్షులు హనుమండ్లు, అధ్యక్షులు గొర్ల రాజు యాదవ్, తో కలిసి ఆడే గజేందర్ శ్రీ కృష్ణుని విగ్రహానికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఏర్పాటు చేసిన వేడుకల్లో పాల్గొన్నారు ఈ వేడుకల్లోయాదవ సోదరులు, సోదరీమణులు ,యువతియువకులు కార్యక్రమంలో ఉత్సాహంగా పాల్గొన్నారు. తల్లిదండ్రులు తమ చిన్నారులను కృష్ణుడు, గోపికలుగా అలంకరించి మురిసిపోయారు. చిన్నారులు కృష్ణుడు, గోపికల వేషధారణలో చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు అందరిని ఆకట్టుకున్నాయి ఈ సందర్భంగా ఆడే గజేందర్ మాట్లాడుతూ యాదవులు అన్ని రంగాల్లో ముందుండాలని, విద్యా పరంగా, రాజకీయ పరంగా ఎదగాలని ఆకాంక్షించారు. యాదవ స్టడీస్ హాస్టల్ భవనానికి ప్రతి ఏటా 25 లక్షల రూపాయలు నిధులు మంజూరు చేస్తా అని చదువుతూనే మంచి భవిష్యత్తు ఉంటుందని తెలిపారు మరియు యాదవ ముద్దు బిడ్డ రాజ్యసభ్యులు అనిల్ కుమార్ యాదవ్ తో ఆదిలాబాద్ జిల్లాలో యాదవల అభివృద్ధికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకెళ్తా అని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆదిలాబాద్ జిల్లా సహకార బ్యాంకు చైర్మన్ అడ్డి భోజ రెడ్డి , బోథ్ బ్లాక్ ఆత్మ చైర్మన్ గొర్ల రాజు యాదవ్ , నాయకులు యండి సద్దాం ,మౌలానా, యాదవ సంఘ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే, ఏఎంసీ చొరవతో కంచె తొలగివేత



కల్లూరు, ఆగస్టు 17 (తెలంగాణ పత్రిక)

మండల పరిధిలోని లక్ష్మీపురం గ్రామంలో గత పది రోజుల నుంచి సత్తుపల్లి శాసనసభ్యురాలు మట్టా రాగమయి దయానంద్ ఆధ్వర్యంలో కల్లూరు వాటర్ ట్యాంక్ నుంచి చెరువుకట్ట దిగే వరకు ఇరువైపులా సర్కారు తుమ్మ కంచె ఉన్నందున దాన్ని తొలగించాలని లక్ష్మీపురం నాయకులు గ్రామ శాఖ అధ్యక్షులు గుగులోతు రాంబాబు, కాంగ్రెస్ నాయకులు భూక్య కృష్ణ, కళ్యాణపు సైదులు, భూక్యా రవీంద్ర, ధర్మసోత్ రవి, బానోత్ శంకర్, పలుమార్లు ఎమ్మెల్యే, ఏఎంసీ చైర్మన్ భాగం నీరజ ప్రభాకర్ ల దృష్టికి తీసుకువెళ్ళడంతో ఆదివారం కంచెను తొలగించారు. ఈ సందర్భంగా లక్ష్మీపురం గ్రామ ప్రజల తరపున సత్తుపల్లి ఎమ్మెల్యే మట్టా రాగమయి దయానంద్, కల్లూరు ఏఎంసీ చైర్మన్ భాగం నీరజ ప్రభాకర్ లకు ధన్యవాదాలు తెలిపారు.

PDF created with pdfFactory Pro trial version pdffactory.com

# తల్లాడ మండలంలోఘనంగా ముత్యాలమ్మవేడుకలు

**తల్లాడ తెలంగాణ పత్రిక ఆగస్ట్ 17**

తల్లాడ మంగాపురం గ్రామంలో ముత్యాలమ్మ బోనాల జాతర ఘనంగా జరిగింది ఈ కార్యక్రమంలో భాగంగా గ్రామంలోని మహిళలు అమ్మవారికి ప్రత్యేక పూజలు చేసి బోనాలు సమర్పించారు వారి వెంట తెచ్చిన గాజులు చీర సారెలు. పండ్లు పిండి వంటలు గ్రామ దేవత అయిన ముత్యాలమ్మ అమ్మవారికి సమర్పించారు. పాడిపంటలు అభివృద్ధి చెందాలని గ్రామ ప్రజలందరూ ఆయురారోగ్యాలతో సుఖ సంతోషంగా జీవించాలని అమ్మవారిని వేడుకున్నారు




ఈ కార్యక్రమంలో గ్రామంలోని యువకులు, పెద్దలు ఉత్సాహంగా పాల్గొన్నారు చుట్టుపక్కల ఉన్న గ్రామాల నుంచి బంధువుల అధిక మొత్తంలో పాల్గొన్నారు




అందువల్ల గ్రామంలో సందడి వాతావరణం నెలకొంది

---

# భారీ వర్షాల వల్ల నష్టపోయిన రైతులను ఆదుకుంటాం...ఏవరు కూడా అధైర్య పడొద్దు

## బోథ్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి ఆడే గజేందర్

**-ఆదిలాబాద్ జిల్లా ఇంచార్జి మంత్రి జూపల్లి కృష్ణారావు తో భారీ వర్షాల కారణంగా బోథ్ నియోజకర్గంలో జరిగిన నష్టాన్ని, ప్రస్తుత తాజా పరిస్థితులను వివరించారు.**

**తెలంగాణ పత్రిక-బోథ్ ఆర్సీ షేక్ షాకీర్ – ఆగష్టు 17:-**

ఆదిలాబాద్ జిల్లా బోథ్ నియోజకవర్గం భీంపూర్ మండలంలోని పిప్పల్ కోటి, నిప్పని,భీంపూర్, గోనె, వడూర్, దన్నోరలో దెబ్బతిన్న పంట పొలాలను జిల్లా సహకార బ్యాంకు చైర్మన్ అడ్డి భోజ రెడ్డి తో కలిసి పరిశీలించిన బోథ్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి ఆడే గజేందర్దగత రెండు రోజుల నుండి భారీ వర్షాల కారణంగా దెబ్బతిన్న పంట పొలాలను ఈ రోజు భీంపూర్ మండలంలో జిల్లా సహకార బ్యాంకు చైర్మన్ అడ్డి భోజ రెడ్డి తో కలిసి పరిశీలించిన బోథ్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి ఆడే గజేందర్ మాట్లాడుతూ....నష్టపోయిన రైతులను ఆదుకుంటాం అని ఎవరు అధైర్య పడొద్దు అని



తెలిపారు. క్షేత్ర స్థాయిలో నష్టపోయిన రైతులను కలిసి వారి పంట పొలాలను పరిశీలించి ధైర్యం చెప్పారు జిల్లా ఇంచార్జి మంత్రి జూపల్లి కృష్ణారావు తో మాట్లాడారని బోథ్ నియోజకవర్గంలో జరిగిన నష్టాన్ని ప్రస్తుత పరిస్థితులను వివరించానని తెలిపారు. దాదాపుగా 10 నుంచి 15 వేల ఎకరాలు పంట నష్టపోయిందని కాంగ్రెస్ పార్టీ నాయకులు క్షేత్రస్థాయిలో పర్యటించి అధికారులతో కలిసి నష్టపోయిన రైతుల వివరాలు నమోదు చేయించాలని తెలిపారు.అలాగే వరదల వల్ల దెబ్బతిన్న రోడ్లను



కూడా ఇంజనీర్ డిపార్ట్మెంట్ నుండి వివరాలు సేకరించి ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లి, త్వరగా మరమ్మతులు చేసే విధంగా చూస్తానని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు బోథ్ బ్లాక్ ఆత్మ చైర్మన్ గొర్ల రాజు యాదవ్, ఇచ్చోడ బ్లాక్ ఆత్మ చైర్మన్ కామని అశోక్, దాసరి రమేష్, మాజీ ఎంపీపీ శ్రీధర్ రెడ్డి, కౌడల నారాయణ, కౌడల సంతోష్, దండే సుదర్శన్, రేణుకుంట్ల శ్రీనివాస్, జె వెంకటరెడ్డి, అన్ను పటేల్, మాజీ సర్పంచ్ కృష్ణ, మతీన్ పటేల్, సోనే రావు, కాంత రావు,యండి సద్దాం,మౌలానా, ముశ్రన్, తదితరులు పాల్గొన్నారు.

---

# కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ కి వినతి


**-గ్రీన్ ఫీల్డ్ హైవే 163 జాతీయ రహదారి పై 20 పీట్ల వెడల్పు నిర్మించవలసిన బ్రిడ్జి.**
**-14 ఫీట్లు తో బ్రిడ్జి నిర్మాణం.**
**-హార్వెస్టర్ లాంటి పెద్ద వెహికల్ లకు ఇబ్బంది కలిగే ప్రమాదం ఉంది.**
**-పలు గ్రామాల రైతులు కేంద్రమంత్రికి విజ్ఞప్తి**

**నర్సంపేట ఆగస్టు 17 తెలంగాణ పత్రిక**

కరీంనగర్ జిల్లా కేంద్రం గ్రీన్ ఫీల్డ్ హైవే బ్రిడ్జి పనుల విషయమై కేంద్ర మంత్రి బండి సంజయ్ ని కలిసిన నెక్కొండ మండల రైతులు నాయకులు నాగపూర్ టు విజయవాడ గ్రీన్ ఫీల్డ్ హైవే,- 163 జి బ్రిడ్జి నెక్కొండ టూ కేసముద్రం అలంకానిపేట అప్పల్ రావు పేట వద్ద జరుగుతున్న నిర్మాణం 20 పీట్లకు బదులుగా 14 పీట్లు అతి తక్కువ నిర్మాణంలో చేపడుచున్నారు దీనివలన వచ్చిపోయే పెద్ద వెహికల్ లారీ లోడ్ కావచ్చు వ్యవసాయ పనుల నిమిత్తం ఆర్ వేష్టర్ కావచ్చు కేసముద్రం నెక్కొండ మార్కెట్ లకు పోవు



ధాన్యం మిర్చి పత్తి లోడ్ లారీలు పోవడం ఇబ్బందికరంగా ఏర్పడే ప్రమాదం ఉన్నది నిత్యం రద్దీగా ఉండే ఈ యొక్క రహదారి భవిష్యత్తులో మూత పడిపోయే అవకాశం లేకపోలేదు కేవలం ట్రాక్టర్ బస్సుల వరకే పరిమితమయ్యే అవకాశం ఉన్నది ఇట్టి గ్రీన్ ఫీల్డ్ హైవే కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టినది కాబట్టి ఇట్టి విషయమై వరంగల్ జిల్లా బిజెపి అధ్యక్షులు గంట రవికుమార్ కరీంనగర్1 వ వార్డు కార్పొరేటర్ శ్రీనివాస్ సమక్షంలో కేంద్ర హెూంశాఖ సహాయ మంత్రివర్యులు అయిన బండి



సంజయ్ కుమార్ ని మర్యాదపూర్వకంగా కలిసి మెమోరాండం అందజేయడం జరిగినది దానికి బండి సంజయ్ ఈ యొక్క విషయాన్ని తప్పకుండా ఢిల్లీ పెద్దలు అయినా కేంద్ర రోడ్డు రవాణా శాఖ మంత్రి నితీన్ గట్కారి కి తెలియజేసి ఇట్టి విషయమై తప్పకుండా చర్యలు చేపట్టే విధంగా బ్రిడ్జి హైట్ పెరిగే విధంగా చర్యలు తీసుకుంటామని హామీ ఇవ్వడం జరిగినది యొక్క కార్యక్రమంలో అలంకాని పేట అప్పలరావుపేట వెంకటాపురం తోపనపల్లి గ్రామాల రైతులు ప్రజాప్రతినిధులు కేంద్రమంత్రి సంజయ్ కి మెమోరాండం అందజేయడం జరిగింది

---

# వినాయక విగ్రహాల ప్రతిష్టాపనకు ప్రతి ఒక్కరూ ఆన్లైన్ ద్వారా వివరాలను నమోదు చేసుకోవాలి

## - జిల్లా ఎస్పీ డి. వి. శ్రీనివాస రావు

**-వెబ్సైట్ నందు పూర్తి వివరాలను నమోదు చేయాలి.**
**-మండపం వద్ద వాలంటీర్లు కమిటీ సభ్యులు 24 గంటలు ఉండే విధంగా చూసుకోవాలి.**
**-గణపతి నవరాత్రి ఉత్సవాలకు అధిక శబ్దం చేసే డీజేలకు అనుమతి లేదు.**
**-రానున్న వినాయక చవితికి మొదలే వివరాల నమోదు ప్రక్రియ పూర్తి అయ్యేలా చూడాలి.**

**వెల్దుర్తిమండలప్రతినిధిఆగస్టు,17 (తెలంగాణ పత్రిక):**

మెదక్ జిల్లా నందు రానున్న గణపతి నవరాత్రి ఉత్సవాలను ప్రశాంత వాతావరణంలో నిర్వహించడానికి జిల్లా పోలీసు యంత్రాంగం పూర్తి సంసిద్ధమై ఉందని జిల్లా ఎస్పీ డి. వి. శ్రీనివాస రావు ఐపిఎస్ తెలిపారు. ఈ సందర్భంగా ఆదివారం ఒక ప్రకటన విడుదల చేస్తూ, జిల్లావ్యాప్తంగా గణపతి నవరాత్రులు నిర్వహిస్తున్న గణేష్ మండప నిర్వాహకులు, సభ్యులు, కమిటీ సభ్యులు, పోలీస్ శాఖ వారు రూపొందించిన గణేష్ మండప



నిర్వహణకు సంబంధించిన ఆన్లైన్ వెబ్సైట్ లో వివరాలను నమోదు చేసుకోవాలని తెలియజేశారు. ఈ వెబ్సైట్ నందు వినాయక మండప వివరాలు, వినాయక చవితి మొదలు, నిమజ్జన తేదీ, సమయం, ప్రయాణించే దారి, మండప ప్రదేశం, ప్రదేశం ఓనర్ వివరాలు, గణపతి విగ్రహ ఎత్తు, మండపం యొక్క ఎత్తు, సంబంధిత పోలీస్ స్టేషన్, నిమర్జనం ప్రదేశం, మండపము కు సంబంధించిన సమాచారం, గణపతి తీసుకువెళ్లే వాహన వివరాలు డ్రైవర్ మరియు యజమాని వివరాలు పొందుపరచాలని సూచించారు. అదేవిధంగా మండప నిర్వహకులు, గణపతి కమిటీ సభ్యులు, వాలంటీర్ల వివరాలు, ఫోన్ నెంబర్లు చిరునామా పూర్తిగా నమోదు చేయాలని సూచించారు. జిల్లాలోని పట్టణాలలో మరియు గ్రామాలలో నిర్వహించే గణపతి మండప నిర్వహకులు ఈ వెబ్సైట్ నందు వివరాలను పొందుపరచాలని సూచించారు. ఆన్లైన్ ద్వారా వివరాలు కాని సందర్భంలో దగ్గర్లో ఉన్న పోలీస్ స్టేషన్ ను సంప్రదించాలని సూచించారు. పర్యావరణ పరిరక్షణకు ఉత్సవ కమిటీ సభ్యులు మట్టి వినాయక ప్రతిష్టాపనకు ప్రాధాన్యత కేటాయించాలని తెలిపారు. ఎలాంటి అత్యవసర సమయంలోనైనా జిల్లా పోలీస్ యంత్రాంగం 24 గంటలు అందుబాటులో అప్రమత్తంగా ఉంటుందని వెంటనే డయల్ 100 కు సంప్రదించాలని తెలియజేశారు.

---

# మల్లాపూర్ లో భారతీయ కిషన్ శిక్షణ తరగతుల కార్యక్రమం

**మల్లాపూర్ ఆగస్టు 17 (తెలంగాణ పత్రిక)**

మల్లాపూర్ మండలం లోనిభారతీయ కిషన్ శిక్షణ తరగతుల కార్యక్రమం నిర్వహించారు.దీనిలో ముఖ్యఅతిథులుగా చేపూరి విజయ్ భాస్కర్ , రాష్ట్ర కార్యదర్శి మరియు దోనూరి రాము తెలంగాణ ప్రాంత సంఘటన మంత్రి , మరియు కాసారం భూమా రెడ్డి జిల్లా అధ్యక్షులు, మరియు ఇప్ప రాజేందర్ జిల్లా కార్యదర్శి, ఉపాధ్యక్షులు ముద్దం గంగారెడ్డి , మరియు చిట్యాల లక్ష్మణ్ జిల్లా రెవెన్యూ ప్రముఖ. మండల అధ్యక్షులు కల్లెం మైపాల్ , మరియు ఉపాధ్యక్షులు కృతం రాజేందర్ రెడ్డి , కార్యదర్శి ఇట్టిడి భాస్కర్ , మిట్టపల్లి జలపతి రెడ్డి, పోగుల నరేష్, మరువు గంగరాజ%శీ%, పోచంపల్లి రమేష్, కాకర గంగారెడ్డి, వాల్గొండ మహేష్, భారతీయ కిసాన్ సంగ్ మల్లాపూర్ మండల గ్రామాల అధ్యక్ష కార్యదర్శులు పాల్గొన్నారు



# మార్వాడి గో బ్యాక్ రాజస్థాన్ గో బ్యాక్ గుజరాత్ గో బ్యాక్ ప్రజాసేన వ్యవస్థాపకులు బొమ్మ కంటి రమేష్ వర్మ డిమాండ్

**ములుగు తెలంగాణ పత్రిక అగస్టు 17(.ములుగు జిల్లా బ్యూరో)**



తెలంగాణ సమాజం ఒక్కసారి గమనించాల్సిన రోజు దగ్గరికి వచ్చింది ఎక్కడో ఉన్న మార్వాడి మన తెలంగాణలో చొరబడి దోమర్ మాల్ అమ్ముకుంటూ మన బీసీ ఎస్సీ ఎస్టీలపై వాళ్ళపై దాడికి పాల్పడ్డ రు మార్వాడీలను గుజరాత్ రాజస్థాన్ తరుముదాం అదే వాళ్ళ రాజస్థాన్ కు వెళ్లి మార్వడీలు మీద దాడి చేస్తే వాళ్ళు ఊరుకుంటారా వాళ్ళు అంత ఐకమత్యంగా ఉంటారు మనం ఎందుకు ఉండకూడదు అని ప్రజాసేన వ్యవస్థాపకుడు బొమ్మ కంటి రమేష్ వర్మ అన్నారు వాళ్ళు బిజినెస్ చేయడం వల్ల మన తెలంగాణ రాష్ట్ర కోమట్లకు బిజినెస్ చాలా తగ్గింది తెలంగాణ రాష్ట్ర ప్రజలకు బిజినెస్ చాలా తగ్గింది కావున మనమందరం ఒకటిగా ఉండి వాళ్ళను తరుముదామని మార్వాడి గో బ్యాక్ రాజస్థాన్ గో బ్యాక్ గుజరాత్ గో బ్యాక్ అని ప్రజాసేన వ్యవస్థాపకుడు బొమ్మకంటి రమేష్ వర్మ, .అన్నారు, కావున దయచేసి ఎస్ సి, ఎస్టీ. బీసీ, ముస్లిం, మైనార్టీ, ప్రజలు ఒక్కసారి ఆలోచించండి, ఆ మార్వాడి, గుజరాతి, రాజస్థాన్ ని. వరివలన.జరగబోయ్యే రోజుల్లో చాలా ప్రమాదం తయారై పరిస్థితి, ఉంట్టుదాన్నారు,

# దోమకొండ పద్మశాలి సంఘం నూతన కార్యవర్గం ఎన్నిక

**కామారెడ్డి ,ఆగస్టు 17,( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)**



కామారెడ్డి జిల్లా దోమకొండ పద్మశాలి సంఘం నూతన కార్యవర్గాన్ని కామారెడ్డి జిల్లా పద్మశాలి సంఘం వర్కింగ్ ప్రెసిడెంట్ ఐరేణి నర్సయ్య, దోమకొండ మండల పద్మశాలి సంఘం అధ్యక్షులు బత్తిని సిద్దరాములు గార్ల ఆధ్వర్యంలో ఆదివారం జరిగిన సంఘ సర్వసభ్య సమావేశంలో ఏకగ్రీవంగా ఎన్ను కున్నారు అధ్యక్షులు గా మ్యాక నాగరాజు ఉపాధ్యక్షులు గా ఐరేణి రాజేందర్ బొమ్మెర ప్రవీణ్ కుందేన వినోద్ ప్రధాన కార్యదర్శి గా బొమ్మెర గంగాధర్ సహాయ కార్యదర్శులు గా కూచని జగదీశ్ శ్రీగాధ మహాదేవ్ చాట్ల అనిల్ కోశాధికారి గా అందే గణేష్ లు ఎన్నికయ్యారు

# నల్లబెల్లి మండల ప్రజల అడుగు బీజేపీ వైపు

**-బిజెపి పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి డాక్టర్ గోగుల రాణా ప్రతాప్ రెడ్డి**





**నల్లబెల్లి ఆగస్టు 17 తెలంగాణ పత్రిక**

నల్లబెల్లి మండలం కొండైలు పల్లి గ్రామపార్టీ అధ్యక్షులు కొనుకటి సుధాకర్ రెడ్డి ఆధ్వర్యంలో మండల అధ్యక్షులు తడుక వినయ్ అధ్యక్షతన భారతీయ జనతా పార్టీ వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి డాక్టర్ గోగుల రాణా ప్రతాప్ రెడ్డి సమక్ష్యంలో పెంతల రవీందర్ రెడ్డి ,అనుముల నర్సిరెడ్డి ,కొనకటి మధుకర్ రెడ్డి,ముస్కు హరీష్ రెడ్డి ,ఊరటి సురేష్ రెడ్డి బిజెపి పార్టీలో చేరిక %ౌ%అనంతరం జెండా ఆవిష్కరణ చేసి,ఈ సందర్భంగా రాణా ప్రతాప్ రెడ్డి మాట్లాడుతూ మన దేశ ప్రధాని నరేంద్ర మోదీ చేస్తున్న అభివృద్ధి పనులకు ఆకర్షితులై మన రాష్ట్రం కూడా అభివృద్ధి పథంలో నడవాలంటే బీజేపీతోనే సాధ్యమని పార్టీలో చేరుతున్న వారందరికీ ధన్యవాదాలు అలాగే రాబోవు స్థానిక సంస్థల ఎన్నికల్లో నర్సంపేట నియోజకవర్గంలో ఎక్కువ స్థానాల్లో యువకులకే అవకాశం కల్పించి వారిని ప్రజాప్రతినిధులను చేస్తానని అన్నారు.ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా కౌన్సిల్ మెంబెర్ బొద్దిరెడ్డి ప్రతాప్ రెడ్డి , మండల ప్రధాన కార్యదర్శిలు ఈర్ల నాగరాజు , గుగులోతు తిరుపతి సీనియర్ నాయకులు మండల ముఖ్య నాయకులు,సీనియర్ నాయకులు,మండల కమిటీ సభ్యులు,వివిధ మోర్చాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# నానో యూరియాను ఎక్కువగా రైతులు వాడకంలోనికి తేవాలి

**-పంటలపై యూరియా ఏ విధంగా పనిచేస్తుందో, నానో యూరియా అంతే పని చేస్తుంది**
**-గూడూరు మండల వ్యవసాయ అధికారి మహమ్మద్ అబ్దుల్ మాలిక్**

**పెద్ద గూడూరు/ కొత్తగూడ/ గంగారం:- ఆగస్టు 17. (తెలంగాణ పత్రిక ప్రతినిధి):-**



మహబూబాబాద్ జిల్లా, గూడూరు మండలంలో ఇప్పటివరకు ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం అదేవిధంగా ఆగ్రోస్ సెంటర్, ప్రైవేట్ షాపులకు మొత్తం కలిపి, 1100 మెట్రిక్ టన్నుల యూరియా రైతులకు సరఫరా చేశామని అన్నారు. రైతులకు సరిపడ యూరియా తెప్పించడం కోసం అన్ని రకాలుగా కృషి చేస్తున్నామని, అలాగే రైతులు యూరియా వాడకంను తగ్గించి, నానో యూరియా ను వాడకంలోనికి ఎక్కువగా తేవాలని సూచించారు. నానో యూరియా కూడ బాగానే పని చేస్తుందని, గూడూరు మండల వ్యవసాయ అధికారి మహమ్మద్ అబ్దుల్ మాలిక్ తెలిపారు.

PDF created with pdfFactory Pro trial version pdffactory.com

## నూతన వధూవరులను ఆశీర్వదించిన

– రాణా ప్రతాప్ రెడ్డి



నర్సంపేట ఆగస్టు 17 తెలంగాణ పత్రిక

ఖానాపురం మండలం, బుధరావుపేట గ్రామం ఆత్మీయ సోదరుడు దేశాగాని సతీష్ – జ్యోత్స్న వివాహానికి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించిన భారతీయ జనతా పార్టీ వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి డాక్టర్ గోగుల రాణా ప్రతాప్ రెడ్డి ...ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు రాధారపు అశోక్,జిల్లా కౌన్సిల్ మెంబర్ జల్లి మధు, బీజేవైఎం అధ్యక్షులు ఆకుల హేమంత్ కొయ్యేడి శ్యామ్ షేక్ ఖలీల్ నార్లపురం పాపయ్య గోపగాని హరి లింగబతుల యాకసాయన్న తదితరులు పాల్గొన్నారు

## మాస్ డాన్స్ చేస్తూ ఉట్టి కొట్టిన జగ్గారెడ్డి



సంగారెడ్డి ఆగస్టు 17 (తెలంగాణ పత్రిక) న్యూస్ ప్రతినిధి.

సంగారెడ్డి పట్టణంలో ఓల్డ్ బస్టాండ్ రామ్ మందిర్ లో కృష్ణాష్టమి వేడుకలు ఘనంగా జరిగాయి. శనివారంసాయంత్రం 9 గంటల వరకు మాస్ డాన్స్ చేస్తూ మాజీ ఎమ్మెల్యే జగ్గారెడ్డి ఉత్రూతలూగించిన సంగారెడ్డి వాసులను డాన్సులతో మట్టి కలిపినా తూర్పు వారి జగ్గారెడ్డి. జగ్గారెడ్డి అంటేనే సంగారెడ్డి ,సంగారెడ్డి అంటేనే జగ్గారెడ్డి, అన్నట్టుగానే ఆయన తీరు మార్చుకోడు ఆయన రాత అలాగే ఉంటుంది కాబట్టి అలాగే చేస్తాడు. అన్నట్టుగానే చేస్తున్నాడు చూడండి వీక్షించండి అంటున్నాడు జగ్గారెడ్డి. కృష్ణాష్టమి సందర్భంగా సంగారెడ్డిలో రామ మందిరంలో పూజలు జరిపించి కృష్ణుడికి తొట్టెలలో వేసి పంచామృతాలతో కృష్ణునికి పూజలు ముగించిన తదుపరి ర్యాలీలో భాగంగా జగ్గారెడ్డి మరియు సమేతంగా ఉట్టి కొట్టిన సందర్భాలు డాన్స్ చేస్తూ ఉట్టి కొట్టిన జగ్గారెడ్డి అని పిలవడం నియోజకవర్గంలో మార్మోగుతున్న జగ్గారెడ్డి పేరు. మాస్ పేరుతో జగ్గారెడ్డి ఎన్ని పనులైనా చేయగలడు అని నిరూపించినటువంటి జగ్గారెడ్డికి తిరుగు లేదన్నట్టుగా సంగారెడ్డి ప్రాంతంలో ప్రజలు కూడా అలాగే బ్రహ్మరథం పడుతున్నారు కాబట్టి జగ్గారెడ్డి అంటే మాస నిరూపించుకున్నారు. డాన్స్ లతో స్టెప్పులు వేసి వివిధ జానపద పాటలు పాడుకుంటూ ఉట్టి కొట్టినటువంటి జగ్గారెడ్డిని మర్చిపోలేని జనాలు.

## ఇంజనీరింగ్ లో గోల్డ్ మెడల్ సాధించిన చింతల ఉమ

దేవరుప్పుల, ఆగస్టు 17 (తెలంగాణ పత్రిక):



మండలంలోని నీర్మాల గ్రామానికి చెందిన చింతల రవీందర్ రెడ్డి, రజిత దంపతుల కూతురు ఉమ ఇంజనీరింగ్ లో గోల్డ్ మెడల్ సాధించింది. ఘట్కేసర్ లోని శ్రీనిధి ఇనిస్టిట్యూట్ ఆఫ్ సైన్స్ అండ్ టెక్నాలజీ కళాశాలలో ఈసీఈ విభాగంలో కళాశాలలోనే ప్రథమ స్థానం పొంది గోల్డ్ మెడల్ సాధించింది. ఈ నేపథ్యంలో ఉమకు కళాశాల యాజమాన్యం గోల్డ్ మెడల్ అందించింది. గోల్డ్ మెడల్ సాధించిన ఉమను గ్రామస్తులు అభినందించారు.

## వివాహ వేడుకలకు హాజరై ఆశీర్వదించిన





-మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి

నర్సంపేట ఆగస్టు 17 తెలంగాణ పత్రిక

ఖానాపూర్ మండలం బుధరావుపేట గ్రామానికి చెందిన దేశగాని యశోద భర్త చిన్న వీరయ్య కుమారుడు సత్య వెడ్స్ జోష్న వివాహం పెద్ద రంగారెడ్డి ఫంక్షన్ హాల్ లో జరుగగా వారి వివాహ మహోత్సవ కార్యక్రమానికి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించిన నర్సంపేట మాజీ శాసన సభ్యులు పెద్ది సుదర్శన్ రెడ్డి ....ఖానాపూర్ మండల బిఆర్ఎస్ పార్టీ నాయకులు తోట పుష్ప భర్త సతీష్ కుమార్తె సుష్మ వెడ్స్ శ్రీకాంత్ వివాహ మహోత్సవ కార్యక్రమానికి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించిన నర్సంపేట మాజీ శాసన సభ్యులు పెద్ది సుదర్శన్ రెడ్డి ....ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ వేములపల్లి ప్రకాష్ రావు, మండల పార్టీ అధ్యక్షులు, మాజీ మార్కెట్ చైర్మెన్ బత్తిని శ్రీనివాస్, మాజీ సర్పంచ్ లు, ఎంపీటీసీ లు, క్లస్టర్ బాధ్యులు, పార్టీ ముఖ్యనాయకులు పాల్గొన్నారు....

# ఆరు గ్యారంటీలు పచ్చి అబద్ధం

-జిల్లా పరిషత్ తొలి చైర్ పర్సన్ దావ వసంత సురేష్.

జగిత్యాల రూరల్ (తెలంగాణ పత్రిక) ఆగస్టు 17



ప్రభుత్వం ఇచ్చిన ఆరు గ్యారంటీలు పచ్చి అబద్ధం అని రైతులు,ప్రజలే గుర్తించారని, ఇది ప్రతిపక్షాల ఆరోపణ కాదని, ప్రజల ఆవేదన అని జిల్లా పరిషత్ తొలి చైర్ పర్సన్ దావ వసంత అన్నారు. జగిత్యాల మండలంలో పలు ఆత్మీయ కుటుంబాలను పరామర్శించిన అనంతరం తిరిగి వస్తుండగా లక్ష్మీపూర్ చెరువు కట్ట వద్ద కూర్చున్న గ్రామ రైతులు, ప్రజలతో కాసేపు ముచ్చటించారు. ఈ సందర్భంగా దావ వసంత మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వ పాలనపై ప్రజలు తీవ్ర అసహనంతో ఉన్నారన్నారు.ఆరు గ్యారంటీలతో అధికారం లోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం,నమ్మి ఓటేసిన ప్రజలను నట్టేట ముంచిందని విమర్శించారు. రైతు భరోసా సక్రమంగా రాలేదని, రుణమాఫీ పూర్తి స్థాయిలో అమలు కాలేదన్నారు.ప్రజా పాలన పేరుతో ప్రజలను వంచిస్తూ ఇందిరమ్మ పాలన పేరుతో ప్రజలను ఇబ్బందులకు గురి చేస్తుందన్నారు. 20 నెలల కాలంలో కొత్త పెన్షన్ లు ప్రారంభించలేదని,తులం బంగారం ఊసే లేదన్నారు. ఇచ్చిన హామీలు అమలు చెయ్యడంలో రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా విఫలం అయ్యిందని ఆరోపించారు. ఇప్పటికైనా ప్రభుత్వం కళ్లు తెరిచి, ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని, హామీలు నెరవేర్చువరకు ప్రజల పక్షాన అండగా ఉండి పోరాటం చేస్తామని పేర్కొన్నారు.వారి వెంట రూరల్ మండల అధ్యక్షులు ఆనంద్ రావు మాజీ ఎంపీటీసీ లక్ష్మణ్ నాయకులు హరీష్ నరేష్ గ్రామస్థులు తదితరులు ఉన్నారు.

## పోచమ్మ తల్లి దేవాలయంలో ఘనంగా పూజలు నిర్వహించిన

-టిపిసిసి సభ్యులు పెండెం రామానంద్

నర్సంపేట ఆగస్టు 17 తెలంగాణ పత్రిక



నర్సంపేట పట్టణం వరంగల్ రోడ్ లోని పోచమ్మ తల్లి దేవాలయం లో బోనాల జాతర లో భాగంగా. పోచమ్మ తల్లిదేవాలయ డెవలప్మెంట్ కమిటీ నాయకులు దేవ%శీ%డ్ల రాంబాబు. కొలువుల వెంకటేష్ లు ఏర్పాటు చేసిన పూజ కార్యక్రమాల్లో పాల్గొని ఘనంగా పూజలు నిర్వహించిన. టి పి సి సి మెంబర్ పెండెం.రామానంద్ మార్కెట్ కమిటీ చైర్మన్ పాలాయి. శ్రీనివాస్ కాంగ్రెస్ పార్టీ ఓబీసీ సెల్ జిల్లా చైర్మన్ ఓర్సు. తిరుపతి పట్టణ అధ్యక్షులు బత్తిని. రాజేందర్ ఈ యొక్క పూజ కార్యక్రమంలో పాల్గొన్న నాయకులు మాజీ సొసైటీ వైస్ చైర్మన్ పాలాయి. రవికుమార్ మాజీ సర్పంచ్ చిలువేరు రజిని భారతి కాంగ్రెస్ పార్టీ పట్టణ ప్రధాన కార్యదర్శి బైరి. మురళి వర్కింగ్ ప్రెసిడెంట్ మాదాసి. రవి కార్యదర్శులు గిరిగాని రమేష్ మోట%శీ%. రవి పిన్నింటి. కిరణ్ కుమార్ రెడ్డి . దేవండ్ల తిరుపతమ్మ మౌనిక అంజమ్మ బాలకృష్ణ రాధిక నాంపెల్లి. వెంకటేశ్వర్లు ,దుసరి. కర్ణాకర్, కొలువుల వెంకట్ , పున్నం రాజు, కట్ల కిషోర్ ,ఆవుల శ్రీకాంత్ , లక్క శ్రీశైలం, దూసరి రవీందర్, బానోత్ సాయికుమార్, హనుమకొండ రాజా, బల్ల కుమార్, నాంపల్లి వెంకటేశ్వర్లు, చెన్నారం మహేందర్, వలస ఆదినారాయణ బోళ్ల అశోక్, బల్ల కుమార్ , లక్కరాజు పదో వార్డు ప్రజలు తదితర నాయకులు పాల్గొన్నారు

## సమస్యల పరిష్కారానికి ప్రజా పోరాటాన్ని శరణ్యం

-రైతులకు సరిపడ యూరియా అందించడంలో ప్రభుత్వ వైఫల్యం

-ఎంసిపిఐ(యు) జిల్లా కార్యదర్శి పెద్దారపు రమేష్

వరంగల్ జిల్లా ఆగస్టు 17 తెలంగాణ పత్రిక



ప్రజలు ఎదుర్కొంటున్న స్థానిక సమస్యలను పరిష్కరించడంలో రైతులకు సరిపడా యూరియా అందించడం ప్రభుత్వాలు పూర్తిగా వైఫల్యం చెందాయని ప్రజా పోరాటాలు సమస్యలకు పరిష్కారం చూపుతాయని ఎంసిపిఐ(యు) జిల్లా కార్యదర్శి పెద్దారపు రమేష్ అన్నారు. భారత మార్క్సిస్టు కమ్యూనిస్టు పార్టీ (ఐక్య) నర్సంపేట డివిజన్ కమిటీ సమావేశం కామ్రేడ్ గటికే జమున అధ్యక్షతన నర్సంపేట ఓంకార్ భవన్లో జరిగింది. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఎంసిపిఐ(యు) జిల్లా కార్యదర్శి పెద్దారపు రమేష్ మాట్లాడుతూ ప్రస్తుత వ్యవసాయంలో రైతులకు కావలసిన ఎరువులు రుణాలు సమకూర్చడంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు చిత్తశుద్ధి ప్రదర్శించకుండా వైఫైల్యం చెందాయని ఈ క్రమంలో రైతాంగం యూరియా కోసం అష్ట కష్టాలు పడుతున్నారని కొంతమంది దళారులు దొడ్డి దారిన ఎక్కువ ధరకు విక్రయిస్తున్న పట్టించుకునే నాధుడే లేదని ఆవేదన వ్యక్తం చేశారు. అలాగే పూర్తి స్థాయిలో రుణమాఫీ చేయకపోవడం వల్ల బ్యాంకర్లు పంట రుణాలు ఇవ్వడానికి నిరాకరిస్తున్నారని ఉన్నతాధికారులు కలగజేసుకొని రైతులకు పంట రుణాలు ఇప్పించాలని కోరారు. మరోవైపు అధిక వర్షాల వల్ల నీరు నిలిచి దోమలు ఇతర క్రిమి కీటకాలు వ్యాపించి సీజనల్ వ్యాధుల బారిన ప్రజలు పడుతుంటే ముందస్తు తక్షణ చర్యలు తీసుకోవాల్సిన అధికార యంత్రాంగం పట్టించుకోకపోవడం సిగ్గుచేటు అన్నారు. గ్రామాల్లో స్థానిక సమస్యలు విలయతాండవం చేస్తున్నాయని తక్షణమే నిధులను కేటాయించి పరిష్కారానికి దారి చూపించాలని డిమాండ్ చేశారు. ప్రజల ఎదుర్కొంటున్న సమస్యలపై క్షేత్రస్థాయిలో గుర్తించి పోరాటాలను చేయాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు.డివిజన్ కార్యదర్శి మహమ్మద్ రాజసాయబ్ మాట్లాడుతూ స్థానికంగా ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని అర్హులైన పేదలందరికీ ఇందిరమ్మ ఇండ్లు మంజూరీ చేయాలని రైతులకు సరిపడా యూరియా అందించాలని డిమాండ్ చేస్తూ ఈనెల 22న ఆర్డీవో కార్యాలయం వద్ద ఆందోళన చేపట్టనున్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో పార్టీ రాష్ట్ర నాయకులు కన్నం వెంకన్న కుసు%శీ%బ బాబురావు నాగెల్లి కొమరయ్య డివిజన్ సహాయ కార్యదర్శి కొత్తకొండ రాజమౌళి డివిజన్ నాయకులు కేశెట్టి సదానందం కలకోట్ల యాదగిరి దామ సాంబయ్య బుడిమే సురేందర్ అల్లి సాబ్ కర్నే సాంబయ్య మార్త నాగరాజు బత్తిని కుమారస్వామి డివిజన్ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## లక్ష గాంధీ విగ్రహాల ప్రదర్శన పోస్టర్ ఆవిష్కరణ

ఆమనగల్లు ఆగస్టు 17 తెలంగాణ పత్రిక



స్వదేశీ స్వలంబన స్వాభిమానం సుస్థిరాభివృద్ధి సాధనల కోసం గాందేయమార్గం గొప్పదని బాపూ బాటలో భాగంగా అక్టోబర్లో గాంధీజీ లక్ష విగ్రహాల సాహిత్యము చరఖాల ప్రదర్శనలతో జాతీయ స్థాయి సమ్మేళనం పోస్టర్ ను ప్రముఖ సంఘ సేవకులు పాపిశెట్టి రాము లాంఛనంగా ఆవిష్కరించారు . ఆదివారం ఉదయం రంగారెడ్డి జిల్లా ఆమనగల్ లో గాంధీ జ్ఞాన్ ప్రతిష్టాన్ స్వర్ణోత్సవాలను పురస్కరించుకొని ఇంటింటా గాంధీ ప్రతి హృదయంలో శాంతి లక్ష గాంధీ విగ్రహాల ప్రదర్శన స్వదేశీ మేళా పోస్టర్ కరపత్రాలు తదితర సాహిత్యమును లాంచనంగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ప్రముఖ సంఘ సేవకులు రాము మాట్లాడుతూ ప్రతి ఇంటిలో గాంధీజీ భావజాలం ఉన్నట్లయితే ఆ ఇల్లు ప్రశాంతమైన వాతావరణం ప్రతి హృదయం శాంతి మయంగా ఉంటుందన్నారు . వందకు పైగా దేశాలలో మహాత్మా గాంధీ తత్వం ఏదో ఒక రూపేనా వర్ధిల్లుతుందని ఆయన అన్నారు. అక్టోబర్ నెలలో నగరంలోని ఎల్బి స్టేడియం లో ఆరు రోజులు మహాత్మా గాంధీ సుస్థిర మహా విజ్ఞాన సదస్సు స్వదేశీ మేళాను నిర్వహిస్తున్నామన్నారు . లక్ష గాంధీ విగ్రహాల ప్రదర్శన వెయ్యి చరకాల లక్ష గాంధీ పుస్తకాల ప్రదర్శనలు ఉంటాయని గాంధీ గ్లోబల్ సాహిత్య అధ్యక్షుడు కే గోపాల్ వివరించారు. ఇది ఒక గాంధీ మహోత్సవంగా జాతీయస్థాయిలో భారీగా నిర్వహిస్తున్నట్లుగా ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో గాంధీ గ్లోబల్ సాహితి అధ్యక్షులు కే గోపాల్ జి, లక్ష గాంధీ విగ్రహాల కమిటీ కో కన్వీనర్ పల్లె శ్రీనివాస్ గౌడ్, శ్రీను నాయక్, భాస్కర్, రమేష్, రాకేష్, గోపాల్, శివ, జైపాల్, శ్రీను తదితరులు పాల్గొన్నారు .

## పరిసరాల పరిశుభ్రతతోనే మనందరి ఆరోగ్యానికి భద్రత

వీణవంక ప్రతినిధి, ఆగస్టు 17( తెలంగాణ పత్రిక).



వీణవంక మండలంలోని బేతిగల్ గ్రామంలో మురికి నీటి కాలువలు సరిగా ఉండకపోవడంతో నిల్వ ఉన్న మురికి నీటిలో తోక పురుగులు ప్యూపదశలో ఉన్న దోమ లార్వాలు పెరిగి ప్రజలు అనారోగ్య బారిన పడతారని డిప్యూటీ ఇన్చార్జి వైద్యాధికారి శ్రావణ్ కుమార్ అన్నారు. డ్రైనేజీలు ఎప్పటికప్పుడు శుభ్రం చేయాలని ,ఇంటి చుట్టుపక్కల నిల్వనీటి ఉండకుండా చూసుకోవాలని, జలుబు దగ్గు, తలనొప్పి, ఒళ్ళు నొప్పులతో లక్షణాలు ఎవరికైనా కనిపిస్తే వైద్య సిబ్బంది దగ్గర రాపిడ్ కిట్ పరీక్ష ద్వారా డెంగ్యూ లక్షణాలని చూసుకొని అవసరమైతే సమీప పీహెచ్సీ వద్ద మందులకి సంప్రదించాలని, గ్రామంలో ప్రజలందరూ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, అది మనందరి బాధ్యత అని, ప్రజా ఆరోగ్యం మనందరి బాధ్యత అని, వర్షాకాలంలో కలుషితమైన నీటి పట్ల, ఆహారాల పట్ల జాగ్రత్తగా ఉండాలని, ఆరోగ్యాన్ని సంరక్షించుకోవాలన్నారు.

PDF created with pdfFactory Pro trial version pdffactory.com

# బేతిగల్ లో జాండీస్ పై ఇంటింటి హెల్త్ సర్వే నిర్వహణ





-గ్రామంలో ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు..
-రోగుల నుండి రక్త నమూనాలు సేకరణ..
-వీణవంక పిహెచ్సి వైద్యురాలు డాక్టర్ వరుణ..

వీణవంక ప్రతినిధి, ఆగస్టు 17( తెలంగాణ పత్రిక)

వీణవంక మండలం బేతిగల్ గ్రామంలో కొన్ని రోజులుగా గ్రామస్తులు జరపీడుతులు గా మారి, జాండీస్ తో బాధపడుతున్న విషయం తెలుసుకుని, వీణవంక పీహెచ్ వైద్యురాలు డాక్టర్ వరుణ ఆధ్వర్యంలో వైద్య సిబ్బంది కలిసి గ్రామంలో ఆదివారం ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేసి, ఇంటింటికి తిరుగుతూ ఆరోగ్య సర్వే నిర్వహించారు. ఈ సర్వేలో భాగంగా ప్రతి ఇంటిలోని కుటుంబ సభ్యుల వివరాలు, ఆరోగ్య వివరాలను తెలుసుకుంటూ, జ్వరం, జాండీస్ వంటి లక్షణాలు కలిగిన వారిని గుర్తించి, వెంట వెంటనే పరీక్షలు నిర్వహించడం జరిగింది. గ్రామంలో ఈ సర్వే వారం రోజులు జరుగుతుందని, గ్రామంలో 38 ఇండ్లలో 83 మంది రక్త నమూనాలు, మంచినీటి నమూనాలను సేకరించామని, అందులో ఇద్దరు జ్వరంతో బాధపడగా, ఆర్డిటీ టెస్ట్ 14 మందికి చేయగా నెగిటివ్ వచ్చిందని, ప్రస్తుతం ముగ్గురు జాండీస్ తో బాధపడుతున్నారని, వారికి ట్రీట్మెంట్ అందిస్తున్నామని, వారందరికీ తగిన సూచన సలహాలు ఇవ్వడం జరిగిందన్నారు. అలాగే జాండీస్ రావడానికి కారణాలు తెలుపుతూ..త్రాగునీరు,ఆహార పదార్థాలు, కల్తి వంట నూనెల కారణంగా పచ్చకామెర్లు సోకుతాయని, గ్రామంలో ప్రజలందరూ పరిశుభ్రమైన ఆహార పదార్థాలను, స్వచ్ఛమైన నీటిని త్రాగునీరుగా సేవించాలని, వర్షాకాలంలో క్రిమి కీటకాల వల్ల, జ్వరంతోపాటు, జాండీస్ సోకే అవకాశం ఉంటుందని, ప్రతి ఒక్కరూ వ్యక్తిగత పరిశుభ్రతను పాటించాలని, ఆరోగ్య నిపుణుల సూచన మేరకు, అధిక పోషకాలు కలిగిన, ఆహార పదార్థాలను సకాలంలో తీసుకుని ఆరోగ్యాలను కాపాడుకోవాలని అన్నారు. ఈ హెల్త్ సర్వేలో డాక్టర్లు, హెల్త్ సూపర్వైజర్లు, ఏఎన్ఎంలు, ల్యాబ్ అసిస్టెంట్లు, ఆశాలు, రోగులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# దేశీ గోవంశ రక్షణ సంవర్తన సమితి విశ్వహిందూ పరిషత్ ఆధ్వర్యంలో సమావేశం విజయవంతం

వేములవాడ, ఆగస్టు,17, తెలంగాణ పత్రిక.

వేములవాడ పట్టణంలోని స్థానిక నిత్య అన్నదాన సత్రం నందు ఈరోజు విశ్వహిందూ పరిషత్ దేశీ గోవంశ రక్షణ సంవర్ధన సమితి సమావేశం జరిగింది ఇట్టి సమావేశంలో 8 మండల కార్యకర్తలు ప్రముఖులు అందరు కూడా సమావేశానికి హాజరై భవిష్యత్తు కార్యాచరణ గురించి జాతీయ సహ ప్రముఖ్ ఆకారపు కేశవరాజు వారి ఆధ్వర్యంలో గోసంరక్షణకు చేపట్టిన కార్యక్రమాల గురించి గ్రామాలు రైతుల దగ్గరికి విశ్వహిందూ పరిషత్ గో సంరక్షణ సమితి ఆధ్వర్యంలో కార్యక్రమాలు అలాగే గోమాత నుండి లభించే పాలు పెరుగు నెయ్యి పెడ మూత్రంలో ఉన్న ఔషధ గుణాలు ఉన్నాయని మరియు వీటిలో ఉన్న పోషక విలువలు ఆరోగ్య గుణాలు అందరికీ తెలియజేశారు క్యాన్సర్ నిరోధక శక్తిగా ఉంటుందని తెలియజేశారు చేపట్టడం గురించి సమీక్ష నిర్వహించడం జరిగింది హిందువులకు ఆవు ఆరాధ్యమైనది. ఆవులో సకల దేవతలు ఉంటారని పురాణాలు చెపుతున్నాయి. ఆవు పాదాల్లో పిత్రుదేవతలు, అడుగుల్లో అకాశ గంగ, స్థనాలలో చరుర్వేదాలు పాలు పంచామృతాలు, కడుపు కైలాసం, ఇలా ఒక్కొ భాగంలో ఒక్కో దేవతకు నివాసం. అందుకే గోమాతకు ప్రధక్షిణం చేస్తే సకల దేవతలకు ప్రదక్షిణం చేసినంత ఫలితం వస్తుందని ప్రదక్షిణలు చేస్తుంటారు. పూజలు చేస్తుంటారు. గోవు నుండి లభించే పాలు, పెరుగు, నెయ్యి, పేద, మూత్రం లలో ఎన్నో ఔషధ గుణాలున్నాయని ప్రతీతి. గోవు పాలు, పెరుగు, నెయ్యి వీటి యొక్క పోషక విలువలు, ఆరోగ్య గుణాలు అందరికి తెలిసినదే. తల్లుల వద్ద పాలు లేని చిన్న పిల్లలకు ఆవు పాలే శరణ్యం: ఆహారంగానే కాకుండా అరాధ్యంలోను అనగా పూజ పునస్కారాలలోని వీటి ప్రాశస్త్యం తెలియని వారుండరు. అలాగే ఆవు పేడతో పూజా స్థలంలో అలికి ముగ్గు పెట్టి పూజా కార్యక్రమం మొదలెడతారు. సకల దోష నివారణకు ఆవు పంచితాన్ని ఇంటా బయట చల్లు తారు. ఇది హిందువుల ఆచారం ఆవు పాలలో మన శరీరానికి కావలసిన నత్రజని, గందకం, అమ్మోనియా, పొటాషియం, విటమిన్లు, లవణాలు పుష్కలంగా వున్నందున గోమూత్రానికి సర్వ రోగ నివారిణిగా మంచి పేరుఇన్నది. ఇది ఒక లీటరుకు సుమారు నూట యాభై రూపాయలకు విక్రయిస్తున్నారంటే దాని ఔషధ విలువ ఎంతో తెలుస్తుంది. అంతే గాక ఆవు నుంచి వచ్చే పంచగవ్య ద్వారా అగరబత్తులు, సౌందర్య సాధనాలు, సబ్బులు, క్రిమి సంహారకాలు, సుబ్ర పరిచే ద్రావణాలు తయారు చేస్తారు. తెలుగు బాలలు అమ్మ అనే మాట తర్వాత మొదటిగా నేర్చేది ఆవు అనే మాటనే. భారత దేశానికి రైతు వెన్నుముక అని అంటుంటారు. అటువంటి రైతుకు వెన్నెముక వంటిది ఆవు. రైతుకు భూమి లేక పోయినా ఆవులుంటాయి. వాటిని అడవుల్లో మేపుకొచ్చి వాటి పాల ఆధారంగా బతగ్గలడు. ఆవుకు పుట్టిన కోడెలు (ఎద్దులు) రైతుల భూములను దున్నుతాయి. బండ్ల ద్వారా రైతు పంటలను ఇళ్లకు చేర వేస్తాయి. ఆ విధంగా ఆవులు రైతులకు అనేక విషయాలలో అండ దండగా వుంటాయి. అందుకే రైతులు ఆవులను ప్రేమిస్తాడు, పూజిస్తాడు, ఆరాదిస్తాడు, పోషిస్తాడు. తమ పిల్లలు లాగా కాపాడు కుంటాడు. ఆవు పేడ ద్వారా గోబర్ గ్యాసు ఉత్పత్తి చేసి వంట చెరుకుగా వాడు కుంటాడు. మిగిలిన వ్యర్థాన్ని పంట పొలాలకు ఎరువుగా వాడు కుంటాడు. చివరకు ఆవు చనిపోయిన తర్వాత కూడా దాని చర్మాన్ని చెప్పులకు ఉపయోగిస్తారు. ఈ విధంగా మనిషికన్నా ఆవే గొప్ప. ఈ విషయాన్ని ఆవు స్వగతంలో చెప్పుతున్నట్లు ఒక సినిమా పాట ఉంది. వినరా.. వినరా.... నరుడా తెలుసు కోరా పామరుడా...... గోమాతను నేనేరా నాతో సరిపోలవురా ......... ఇలా ఆపాట చాల హృద్యంగా సాగుతుంది. గో సంరక్షణార్థం మనదేశంలో చట్టాలు చాలానే ఉన్నాయి. కాని వాటి అమలు మాత్రం ప్రశ్నార్థకంగా ఉంది. ఇంతటి ప్రాశస్త్యం గలిగిన ఆవులు గతంలో మనదేశంలో చాల జాతులు వుండేవి. కాల క్రమేణ అవి చాల వరకు అంత రించి పోయాయి. ఇప్పుడు కేవలం ఇరవై తొమ్మిది జాతులు మాత్రం మిగిలి వున్నాయని పరిశోధకులు చెపుతున్నారు. ప్రస్తుత కాలంలో ఆవులలో సంకర జాతులు, జర్సీ ఆవులు వంటివి





ఎక్కువగా ఉన్నాయి. ఇవి పాలు ఎక్కువ ఇస్తున్నందున రైతులు వీటి పై మక్కువ చూపు తున్నారు. ప్రభుత్వంకూడ వీటికి సరైన ప్రాధాన్యత ఇస్తున్నది. ఈ కార్యక్రమంలో భాగంగా వేములవాడ మండల శాఖ దేశి గో వంశ రక్షణ సంవర్ధన సమితి ప్రముక్ రేగురి లక్ష్మణ్ సహ ప్రముక్ గా కావాళ్ల మహేష్ మరియు మహిళా విభాగంలో దైత శ్రీలత కావాళ్ల లాస్య గోరంట్ల రాధిక రేగురి కళ్యాణిగా నియమించారు ఈ యొక్క దేశి గో వంశ రక్షణ సంవర్ధన సమితి విశ్వహిందూ పరిషత్ గోరక్ష విభాగం ముఖ్య అతిధులుగా జిల్లా అధ్యక్షతన ఎనుగంటి మధుసూదన్ రావు గారి అధ్యక్షతన ముఖ్య అతిధులుగా జాతీయ సహ ప్రముఖ ఆకారపు కేశవరాజ్,గోరక్ష ప్రాంత తోలి సభ్యులు ఊట్కూరి రాధాకృష్ణారెడ్డి జిల్లా అధ్యక్షులు చేపూరి అశోక్ ఎస్ ఆర్ ఆర్ కె అధ్యక్షులు బుస శ్రీనివాస్ కటకం కిషన్ మరియు జిల్లా ఉపాధ్యక్షురాలు స్వరూప రాణి మరియు సహకార దర్శి గడప కిషోర్, రాములు గౌడ్ జిల్లా ప్రముక్ మూసుకు సంతోష్ రెడ్డి నగర కార్యదర్శి గౌరిశెట్టి శ్రీనివాస్ వేములవాడ మండల గోరక్ష ప్రముఖ్ రేగురు లక్ష్మణ్ సహా ప్రముఖ్ కావల్ల మహేష్ ముత్యపు కృష్ణ ప్రసాద్ పాల్గొన్నారు.

## రానున్న స్థానిక ఎన్నికల్లో ముదిరాజ్ యువత పోటీ చేయాలి.స్థానిక ఎన్నికల్లో

# బీసీ'లకు 42% రిజర్వేషన్స్ కల్పించాలి

-పులి. దేవేందర్ ముదిరాజ్,


ములుగు. తెలంగాణ పత్రికఆగస్టు 17(,జిల్లా బ్యూరో)

బీసీ కులాలకు "మెపా" మద్దతుగా ఉంటుంది. రాష్ట్ర ప్రభుత్వం ముదిరాజ్ లకు ఇచ్చిన హామీలను అమలు చేయాలి. పులి దేవేందర్ ముదిరాజ్ మెపా వ్యవస్థాపక తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు. పొన్నం రాజు ముదిరాజ్ మెపారాష్ట్రఉపాధ్యక్షుడు. ఈరోజు ములుగు జిల్లా కేంద్రంలోని మెపా (ముదిరాజ్ ఎంప్లాయిస్ అండ్ ప్రొఫెషనల్ అసోసియేషన్) జిల్లా కార్యాలయంలో మెపా ములుగు జిల్లా అధ్యక్షుడు అచ్చునూరి కిషన్ ముదిరాజ్ ఆధ్వర్యంలో..... ముఖ్య నాయకులతో అత్యవసర సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా మెపా వ్యవస్థాపక రాష్ట్ర అధ్యక్షుడు పులి దేవేందర్ ముదిరాజ్, ఉపాధ్యక్షుడు పొన్నం రాజు ముదిరాజ్ విచ్చేసారు. ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షుడు పులి దేవేందర్ ముదిరాజ్ మాట్లాడుతూ. రానున్న స్థానిక ఎన్నికల్లో ముదిరాజ్ యువత అత్యధికంగా స్థానాల్లో




పోటీ చేసి జాతి గౌరవాన్ని, మన సత్తాను చూపించాలని తెలియజేస్తూ, సార్వత్రిక ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ కామారెడ్డి బీసీ డిక్లరేషన్ లో బీసీలకు ఇచ్చిన 42% రిజర్వేషన్స్ ను, ముదిరాజ్ లకు ఇచ్చిన హామీలను తక్షణమే అమలు చేసి స్థానిక ఎన్నికలు నిర్వహించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. లేని పక్షంలో స్థానిక ఎన్నికల్లో అధికార కాంగ్రెస్ పార్టీ కి ముదిరాజ్ సమాజం తగిన గుణపాఠం చెబుతారని హెచ్చరించారు. అలాగే రాష్ట్ర ఉపాధ్యక్షుడు పొన్నం రాజు ముదిరాజ్ మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం జనాభా దామాషా ప్రకారం, "మేమెంతో ం మాకు అంత" వచ్చే విధంగా స్థానిక ఎన్నికల్లో ముదిరాజ్ లకు అత్యధికంగా స్థానాల్లో పోటీ చేసే అవకాశం కల్పించాలని, అలాగే స్థానిక ఎన్నికల్లో ముదిరాజ్ కుటుంబ సభ్యులందరూ ఐక్యతతో ఉంటూ అత్యధికంగా స్థానాల్లో పోటీ చేయాలని, బీసీ కులాల అందరికీ మెపా మద్దతుగా ఉంటుందని తెలియజేశారు, ముదిరాజ్ లకు, ముఖ్యంగా బీసీ' లకు ద్రోహం చేసే పార్టీలకు రానున్న స్థానిక ఎన్నికల్లో కర్రు కాల్చి వాత పెడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మెపా ములుగు జిల్లా అధ్యక్షుడు అచ్చునూరి కిషన్ ముదిరాజ్, జిల్లా ప్రధాన కార్యదర్శి కుక్కల నాగరాజు ముదిరాజ్, జిల్లా ఉపాధ్యక్షుడు భూమ నరేష్ ముదిరాజ్, రాజేందర్ ముదిరాజ్, కౌశిక్ ముదిరాజ్, కిరణ్ ముదిరాజ్, వంశీ ముదిరాజ్, రమేష్ ముదిరాజ్, మహేందర్ ముదిరాజ్, అశోక్ ముదిరాజ్, సలేందర్ ముదిరాజ్, రాజు ముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు.

## వధూవరులను ఆశీర్వదించిన రఘునాథ్ రెడ్డి



చిగురుమామిడి,ఆగస్టు17 (తెలంగాణ పత్రిక):

ఇందుర్తి గ్రామానికి చెందిన చింతపూల ముత్యాలు ఎల్లవ్వ ప్రథమ పుత్రుడు మల్లయ్య ప్రేమలత ఏకైక పుత్రుడు ప్రవీణ్ బి ప్రజ్ఞ వివాహము మంచిర్యాల లో ఘనంగా జరగగా వారి కుటుంబ సభ్యులతో పాటు నూతన వధూవరులను ఆశీర్వదించిన లక్ష్మీ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ ( సీనియర్ జర్నలిస్ట్ )గాదె రఘునాథ్ రెడ్డి

## తంగళ్ళపల్లి రమేష్ పార్థివ దేహానికి నివాళులర్పిస్తున్న

-కురిమెల్ల శంకర్
-బహు జన్ సమాజ్ పార్టీ అధ్యక్షులు

కొత్తగూడెం క్రైమ్ 17 ఆగస్టు( కొత్తగూడెం నియోజకవర్గం)



బహు జెన్ సమాజ్ పార్టీ కొత్తగూడెం నియోజకవర్గ అధ్యక్షులు కురిమెల్ల శంకర్ మాట్లాడుతూ కొత్తగూడెం నాయి బ్రాహ్మణ సేవా సంఘం నాయకులైన తంగళ్ళపల్లి రమేష్ సేవా సంఘానికి అనేక కార్యక్రమాల్లో పాల్గొనేవారు అని ముఖ్యంగా కులంలో ఎవరు చనిపోయిన అంతిమ దహన సంస్కార కార్యక్రమంలో ముఖ్యపాత్ర పోషించే వ్యక్తి తంగేళ్లపల్లి రమేష్, అని తన ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు కడియాల సత్యనారాయణ, జిల్లా ఉపాధ్యక్షులు మంతెన శాంతారావు మంతెన నరసింహారావు, మంతెన ప్రభాకర్, మరియు బంధుమిత్రులు పాల్గొని నివాళులర్పించారు

# మున్సిపాలిటీ కార్యాలయం పక్కనే బాహుబలి డంపింగ్ యార్డ్

-మున్సిపాలిటీ పారిశుధ్య లోపం, వ్యర్థపు దుర్వాసన -
-దోమలకు,విష జ్వరాలకు అంటు వ్యాధులకు నిలువెత్తు సాక్ష్యం పారిశుద్ధ్య లోపం -

కోదాడ : ఆగస్టు 17 ( తెలంగాణ పత్రిక )



కోదాడ మున్సిపాలిటీ కార్యాలయం పక్కనే పెద్ద ఎత్తున చెత్తా వ్యర్థ పదార్థాలతో గుట్టలుగా పడి డంపింగ్ యార్డ్ ని తలపిస్తున్న నిలవెత్తు సాక్ష్యం ఈ పారిశుద్ధ్య లోపం. మున్సిపాలిటీ అధికారుల నిర్లక్ష్యం వల్లే ఈ దుర్వాసనపు ఈ పారిశుద్ధ్య లోపం కనిపిస్తుందని. పారిశుద్ధ్య లోపం వల్ల ప్రజల ఆరోగ్యం పై ప్రభావం పడుతుందని వర్షాలు పడి తడిసి దుర్వాసనతో దోమలతో అనారోగ్య సమస్యలు ఎదురవుతున్నాయని స్థానిక ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి చెత్తను తొలగించాలని స్థానిక ప్రజలు కోరుతున్నారు.

## తీజ్ ఉత్సవాల్లో పాల్గొన్న సుగుణక్క



జన్నారం బోజనపు సురేందర్ ఆగస్టు 17 (తెలంగాణ పత్రిక)

మంచిర్యాల జిల్లా జన్నారం మండలంలోని జువ్విగూడ గ్రామంలో ఉన్న సంత్ సేవాలాల్ దేవాలయంలో లంబాడా కులస్తులు తీజ్ పండుగను ఘనంగా నిర్వహించారు. ఆదివారం నిర్వహించిన 9 రోజుల తీజ్ ఉత్సవాల్లో కాంగ్రెస్ పార్టీ ఆదిలాబాద్ పార్లమెంటు ఇంచార్జ్ సుగుణక్క పాల్గొన్నారు. అనంతరం మహిళలతో కలిసి నృత్యం చేశారు.

## రాగల 24 గంటల్లో బంగాళాఖాతంలో వాయుగుండం

మంగళవారం మధ్యాహ్నానికి ఉత్తరాంధ్ర-దక్షిణ ఒడిశా మధ్య తీరాన్ని దాటే అవకాశం ఉందని అంచనా వేస్తున్నారు. దీని ప్రభావంతో ప్రాంతాల్లో భారీ నుంచి అతి భారీ వర్షాలు నమోదయ్యే సూచనలు ఉన్నాయని ఏపీఎస్డీఎంఏ స్పష్టం చేసింది. ఈ అల్పపీడనం కేంద్రీకృతమై ఉందని అధికారులు తెలిపారు. ప్రస్తుతం పశ్చిమ వాయవ్య దిశగా కదులుతున్న అల్పపీడనం, కోస్తాంధ్రలోని పలు ప్రాంతాల్లో భారీ నుంచి అతి భారీ వర్షాలు నమోదయ్యే సూచనలు ఉన్నాయని ఏపీఎస్డీఎంఏ స్పష్టం చేసింది.

PDF created with pdfFactory Pro trial version pdffactory.com

తెలంగాణ పత్రిక
TELANGANA PATRIKA TELUGU DAILY
తెలుగు దిన పత్రిక
నిజం మా నిజం



## భారీ వర్షాలకు చెరువులు కుంటలు పొంగిపొర్లుతున్న మహబూబ్ సాగర్ చెరువు



సంగారెడ్డి జిల్లా ఆగస్టు 17 (తెలంగాణ పత్రిక) న్యూస్ ప్రతినిధి.

సంగారెడ్డి పట్టణంలోని అతిపెద్ద చెరువు అయినటువంటి మహబూబ్ సాగర్ చెరువు ఆదివారం భారీ వర్షాల కారణంగా పొంగిపొర్లుతుంది. నాలుగు రోజులగా భారీగా కురుస్తున్న వర్షాలతో చెరువు నుండి అలుగు పారడంతో ప్రజలు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు. చుట్టుపక్కల గ్రామాల నుంచి వచ్చినటువంటి ప్రజలకు పోలీసులు పోరాదని చెప్పడంతో వినతి ప్రారంభించారు. అయితే చెరువు ఉదృతంగా ప్రవహిస్తున్నందున అటువైపు ఎవరు వెళ్ళవద్దని పట్టణ సీఐ రమేష్ హెచ్చరించారు. జిల్లాలోని ప్రతి చెరువు ప్రతి కుంటలు అన్ని నిండి పారుతున్న దృశ్యాలు కనిపిస్తున్నాయి కాబట్టి అతిపెద్ద చెరువు అయినటువంటి సంగారెడ్డి మహబూబ్ సాగర్ చెరువు నిండిందంటే అన్ని చెరువులు నిండినట్లే అని పెద్ద సంఖ్యలో చేరుకున్న ప్రజలు అనుకుంటున్నా దృశ్యాలు. భారీ వర్షాల మూలంగా చెరువులన్నీ నిండిపోవడంతో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఇలాంటి ఇబ్బందులు లేకుండా భారీ వర్షాలు ఉన్నందున ఎవరు ఇళ్లలో వారే ఉండాలని బయటికి రావద్దని అత్యవసరం అయితే రావాలని సిఐ సూచించారు. చెరువులో భారీగా గుర్రపు డెక్క ఉండడంతో నీరు తొందరగా పోవటం లేదని ప్రజలు పలు రకాలుగా అనుకుంటున్నారు కాబట్టి ఆ యొక్క గుర్రపు డెక్కన్ తీసివేయాలని సూచించారు.

## ఈరోజు చిగురుమామిడి మండలం



తెలంగాణ పత్రిక.017. హుస్నాబాద్

సుందరగిరి గ్రామానికి చెందిన చిట్టెం పెల్లి సురేష్ గారి కుటుంబంను బిఎస్పి పార్టీ ఇంచార్జ్ ప సఅధినేతచ్చిమట్ల రవీందర్ గౌడ్, రైతు సంఘం నాయకులు కవ్వ వేణుగోపాల్ రెడ్డి పరామర్శించడం జరిగింది. మధ్యతరగతి కుటుంబానికి సంబంధించిన చిట్టం పెల్లి విజయ గారు గత సంవత్సర కాలం నుండి అనారోగ్యంతో బాధపడుతూ ఇటీవల మృతి చెందడం జరిగింది. వారి కుటుంబ ము సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా ఆదుకోవాలని బి ఎస్ పి పార్టీ పక్షాన విజ్ఞప్తి చేయడం జరుగుతుంది. కార్యక్రమంలో వారి కుటుంబ సభ్యులు ఉన్నారు.

## మండలంలో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే సంజయ్

జగిత్యాల రూరల్ (తెలంగాణ పత్రిక) ఆగస్టు 17





సంఘంపల్లి,సోమన్ పల్లి, అనంతారం,గుట్రాజ్ పల్లి,తిమ్మాపూర్,ధర్మారం గ్రామంలో ఎస్సీ సబ్ ప్లాన్ నిధులు 82 లక్షలతో సీసీ రోడ్లు,డ్రైనేజీ నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసి,ధర్మారం గ్రామంలో మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో 17 లక్షలతో నిర్మించిన అదనపు తరగతి గదులను,వంట శాల,మరుగు దొడ్లను ప్రారంభించిన జగిత్యాల శాసనసభ్యులు డా సంజయ్ కుమార్.ఈ కార్యక్రమంలో డిఇఓ రాములు నాయక్,ఎమ్మార్వో అరుణ్, ఎంపీడీవో రమాదేవి ఎంఇఓ గాయత్రీ,ఎఇ రాజ మల్లయ్య,సీనియర్ నాయకులు ముస్కు ఎల్లారెడ్డి,మహేశ్వర్ రావు,బాల ముకుందం గ్రామ మండల నాయకులు,గ్రామ కార్యదర్శులు,మహిళలు,యువకులు, తదితరులు పాల్గొన్నారు .

## కలకొండలో పోచమ్మ తల్లి విగ్రహ ప్రతిష్ట

-కల్వకుర్తి మాజీ ఎమ్మెల్యే జైపాల్ యాదవ్..

తెలంగాణ పత్రిక (కల్వకుర్తి)



మాడుగుల మండలం కలకొండ గ్రామంలో మాజీ సర్పంచ్ గొర్రె పవన్ కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన పోచమ్మ తల్లి విగ్రహ ప్రతిష్ట కార్యక్రమంలో పాల్గొన్న కల్వకుర్తి మాజీ ఎమ్మెల్యే జైపాల్ యాదవ్, రాష్ట్ర ఫుడ్ కార్పొరేషన్ గోలి శ్రీనివాస్ రెడ్డి పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు అనంతరం అమ్మవారిని దర్శించుకున్నారు.అనంతరం ఆలయ కమిటీ నిర్వాహకులు ఘనంగా శాలువాతో సన్మానించారు మాడుగుల మండలం బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు జైపాల్ రెడ్డి, మాజీ సర్పంచులు జంగయ్య గౌడ్,మాజీ వైస్ ఎంపీపీ ఐజాక్ కృష్ణారెడ్డి యాదయ్య మాజీ మార్కెట్ డైరెక్టర్ సుభాష్ ,బిఆర్ఎస్ పార్టీ యువ నాయకుడు చందు రెడ్డి, శివ ,బాలరాజు ,సైదులు, శ్రీను ,మల్లేష్, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పర్యటనలో భాగంగా ఎమ్మార్పీఎస్ తరుపున చిన్న విన్నపం

-ఎమ్మార్పీఎస్ భద్రాది జిల్లా నాయకులు. చాపల మడుగు వెంకటేశ్వర్లు మాదిగ

కొత్తగూడెం ఆర్ సి ఆగస్టు 17 (తెలంగాణ పత్రిక )



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా.దచంద్రుగొండ మండల కేంద్రంలో రింగ్ రోడ్డు సర్కిల్ లో రాజ్యాంగ నిర్మాత భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కాంస్య విగ్రహం ప్రభుత్వ మే ఎర్పాటు చేసి అంబేద్కర్ సర్కిల్ అని నామకరణ చేసి హామీ ఇవ్వాలని కోరుతున్న ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులు గౌరవ తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు శ్రీ ఏనుముల రేవంత్ రెడ్డి కి ది 21/08/2025 న భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వారావుపేట నియోజకవర్గం లో పర్యటన సందర్భంగా,చంద్రుగొండ సెంటర్ లో గల జాతీయ రహదారి మెయిన్ రింగ్ లో డా వి ఆర్ అంబేద్కర్ విగ్రహం ను ఏర్పాటు చేయాలని ఎమ్మార్పీఎస్. జిల్లా సీనియర్ నాయకులు చాపల మడుగు వెంకటేశ్వర్లు మాదిగ డిమాండ్, గతం లో జాతీయ రహదారి రోడ్డు విస్తరణ లో భాగంగా అంబేద్కర్ విగ్రహం ప్రైమరీ స్కూల్ ప్రహరీ ప్రక్కన ఉండటం వలన జయంతి , వర్ధంతి కార్యక్రమాలు చేసుకోవడం వలన విద్యార్థుల కు ఇబ్బంది కలగటం వలన విగ్రహన్ని మెయిన్ రోడ్డు రింగ్ లో ఏర్పాటు చేయాలని జిల్లా ఎమ్మార్పీఎస్,జిల్లా టిమ్ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ని కోరడమైనది.

## సిట్టింగ్ వాలీబాల్ పోటీలకు ఎంపికైన మంచిర్యాల్ జిల్లా యువకుడు

-దాతల కోసం ఎదురుచూపు.

-మారుమూల గ్రామం నుండి అంతర్జాతీయ స్థాయికి వెళ్లిన వైనం

భీమారం ఆగస్టు 17 తెలంగాణ పత్రిక:





సిట్టింగ్ వాలీబాల్ వరల్డ్ కప్ 2025 పోటీలకు మంచిర్యాల జిల్లా భీమారం మండలం ఆరేపల్లి గ్రామానికి చెందిన ఉసుకమల కళ్యాణ్ ఎంపికయ్యాడు. పారా సిట్టింగ్ వాలీబాల్ ను 2016 నుండి ఆడుతూన్నాడు. ఈ క్రిడలో ఎన్నో నేషనల్ టోర్నమెంట్స్, స్టేట్ టోర్నమెంట్ లో ఆడివున్నాడు. 2023 ఫిబ్రవరి జరిగిన పార్లమెంట్లో తెలంగాణ రాష్ట్రం తరుపున తమిళనాడు లో ని తంజావూరులో పాల్గొన్నాడు. 2024 మార్చి లో తెలంగాణ రాష్ట్రం తరుపున రాజస్థాన్ జైపూర్ లో జరిగిన నేషనల్ ఛాంపియన్స్ లో పాల్గొనడం జరిగింది. 2025 ఫిబ్రవరి లో జరిగిన సీఎం కప్ లో మంచిర్యాల జిల్లా తరుపున కెప్టెన్ గా బాధ్యతలు స్వీకరిస్తూ గోల్డ్ సొంతం చేసుకోడం జరిగింది. సెప్టెంబర్ ఆఖరి వారం బెంగళూరు లో జరిగిన అంతర్జాతీయ సెలెక్షన్స్ లో పాల్గొని 14/08/2025 రోజున పార ఒలింపిక్ కమిటీ కళ్యాణ్ కి సెలెక్షన్ లెటర్ పంపడం జరిగింది. చిన్న మారు మూల గ్రామం నుండి వచ్చిన కళ్యాణ్ కాకతీయ యూనివర్సిటీ లో బీటెక్ పూర్తి చేసి ఆ తర్వాత వాలీబాల్ మీద మక్కువతో జిల్లా తరుపున, రాష్ట్రం తరుపున ఎన్నో టోర్నమెంట్ లలో పాల్గొన్నాడు. ప్రతి నాలుగు సంవత్సరాలకి జరిగే ఈ పార వాలీ వరల్డ్ కప్ లో సెలక్ట్ అవ్వడం చాలా సంతోషం గా ఉందని ఈ సంవత్సరం 2025 అక్టోబర్ 8వ తారీకు నుండి 18వ తారీకు వరకు అమెరికా లో ఫోర్ట్ వేన్ ఇండియానా లో జరిగే పార వాలీ మెన్ – వుమెన్ సిట్టింగ్ వాలీబాల్ వరల్డ్ కప్ కి తెలంగాణ తరుపున భారత దేశానికి సెలెక్ట్ అయ్యివున్నాడు. ఇందుకు కళ్యాణ్ వీసా కి, అక్కోమోడషాను, ఎంట్రీ ఫీ కి 5 లక్షలు ఖర్చు అవుతున్నదని దాని ఎవరైనా దాతలు (స్పాన్సర్షిప్) ఉంటే పెద్ద మనసుతో సహజ సహకరించగలరని ద్వారా మన దేశానికి మంచి పేరు తీసుకువస్తానని కెరియర్లో ఇంకో ఎన్నో సాధించగలుగుతానని అన్నాడు . కళ్యాణ్ పూర్తి వివరాలు ఉసుకమల కళ్యాణ్ తండ్రి పేరు సత్యనారాయణ ఆరెపెల్లి గ్రామం భీమారం మండల మంచిర్యాల జిల్లా. తెలంగాణ రాష్ట్రం. సంప్రదించవలసిన ఫోన్ నెంబర్ : 8184913535.

## సింగూరు ప్రాజెక్టు లోని పుల్కల్ మండలం ఇసుజుపేట గ్రామంలో ప్రధాన ఎడమ కాలువకు గండిపడిన దృశ్యాలు







-రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి రాజనర్సింహ మరియు జిల్లా కలెక్టర్లు ప్రావిణ్య జిల్లా ఎస్పీ పరతోష్ పంకాజ్ రోడ్డు నుండి లోపలకు ట్రాక్టర్ పై తిరిగిన మంత్రి

సంగారెడ్డి ఆగస్టు 17 (తెలంగాణ పత్రిక) న్యూస్ ప్రతినిధి.

సంగారెడ్డి జిల్లాలోని సింగూర్ ప్రాజెక్టు పరిశీలించిన ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ. పుల్కల్ మండలం ఇసోజిపేట గ్రామంలో ప్రధాన ఎడమ కాలువకు గండిపడిన సమాచారం తెలుసుకొని రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ మరియు సంగారెడ్డి జిల్లా కలెక్టర్ పి ప్రావిణ్య, జిల్లా ఎస్పీ పరపోజ్ పంకాజ్, కార్యకర్తలతో కలిసి కాల్వను పర్యవేక్షించారు. కాల్వకు పడిన గండి కి వెంటనే మరమ్మత్తులు చేపట్టాలని మంత్రి ఇరిగేషన్ అధికారులను ఆదేశించారు. రైతులకు ఇబ్బందులు లేకుండా వెంటనే పనులు చేపట్టాలని కోరారు. భారీ వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో ఇరిగేషన్, మరియు రెవెన్యూ అధికారులు అప్రమత్తంగా ఉండాలని మంత్రి దామోదర్ రాజనర్సింహ ఆదేశించారు. సింగూర్ ప్రాజెక్టును పరిస్థితిని పరిశీలించిన మంత్రి దామోదర రాజనర్సింహ. డ్యాం సురక్షిత పై ప్రత్యామ్నాయ మార్గాలను, మంత్రి దామోదర్ రాజనర్సింహ జిల్లా కలెక్టర్, ఇరిగేషన్, ఎస్ ఈ.పోచమల్లు, ఇరిగేషన్ పోలీస్ అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఇగో ప్రాంతం నుండి వస్తున్న 31, 968 క్యూసెక్కుల వరద దుష్ట సింగూర్ ప్రాజెక్టు నుండి దిగువకు 43,634 క్యూసెక్కుల వరదను ఐదు గేట్ల ద్వారా విడుదల చేస్తున్నట్లు ఇరిగేషన్ అధికారులు మంత్రికి వివరించారు. డాన్స్ సేఫ్టీ కమిటీ సూచనల మేరకు సింగూర్ జలాశయం భద్రతను కాపాడే విధంగా 520.5 మీటర్ల వరకు నీటి నిలువను యావరేజ్ గా ఉంచేందుకు చర్యలు చేపట్టినట్లు అధికారులు తెలిపారు.

## తనపై అభిమానం చూపిస్తున్న అందరికి అండగా వుంటా

-రాష్ట్ర మార్కెఫెడ్ మాజీ డైరెక్టర్ కొత్వాల

కొత్తగూడెం ఆర్ సి ఆగస్టు 17 (తెలంగాణ పత్రిక )






భద్రాద్రి కొత్తగూడెం జిల్లా. తనపై నమ్మకం వుంచి, అభిమానం చూపిస్తున్న కొత్తగూడెం నియోజకవర్గం ప్రజలందరికి అండగా వుంటానని రాష్ట్ర మార్కెఫెడ్ మాజీ డైరెక్టర్, డీసీఎంస్,మాజీ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు, అన్నారు. కొత్వాల,జన్మదినం సందర్భంగా శనివారం అర్ధరాత్రి వరకు నియోజకవర్గంలోని కాంగ్రెస్ మరియు వివిధ పార్టీల నాయకులు, కార్యకర్తలు, మహిళలు, ప్రజలు శు భకాంక్షలు తెలిపారు. ఆయనను శాలువాలు, బొకేలతో సన్మానించారు. బాణాసంచా కాల్చి అభిమానం చాటారు.,కొత్వాల,ను పూలమాలలతో ముంచెత్తారు. మహిళలు నుదుట బొట్టు పెట్టి, మంగళహారతులు పట్టారు. ఈ సందర్భంగా కొత్వాల, మాట్లాడుతూ నియోజకవర్గంలోని అన్ని వర్గాల ఆశీస్సులతోనే తానూ గత,20 సంవత్సరాలుగా పాల్వంచ సొసైటీ అధ్యక్షునిగా, ఉమ్మడి ఖమ్మం భద్రాద్రి జిల్లాల డీసీఎంస్,అధ్యక్షునిగా, రాష్ట్ర మార్కెఫెడ్ డైరెక్టర్ గా ఎదిగానన్నారు. ప్రజలు, రైతాంగం తనపై ఉంచిన నమ్మకాన్ని ఎప్పుడూ వమ్ము చేయనని, ఎల్లప్పుడూ వారికి చేదోడు వాదోడుగా వుంటానని,కొత్వాల, అన్నారు. కొత్వాలకు శు భాకాంక్షలు తెలిపిన సాబీర్ పాషా, కొత్వాల,జన్మదినం సందర్భంగా శనివారం రాత్రి లిసిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్.కె, సాబీర్ పాషా, డాక్టర్ నాగరాజ,శాలువా కప్పి ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమాల్లో,కాంగ్రెస్ పార్టీ, వివిధ పార్టీల నాయకులు, కార్యకర్తలు, రైతులు, మహిళలు, ప్రజలు వందలాది మందిలి పాల్గొని,కొత్వాల, కు జన్మదిన శుభకాంక్షలు తెలిపారు.

## తీజ్ పండుగలో పాల్గొన్న ఎమ్మెల్యే కసిరెడ్డి....

తెలంగాణ పత్రిక (కల్వకుర్తి)





కల్వకుర్తి మున్సిపాలిటీ పరిధిలోని భగత్ సింగ్ తండాలో ఘనంగా నిర్వహించారు. ముఖ్యఅతిథిగా కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి పాల్గొన్నారు. కల్వకుర్తి ఎమ్మెల్యే తీసు పండుగా గురించి మాట్లాడుతూసాధారణంగా తొలకరి జల్లులో కనిపించే ఆరుద్ర పురుగును బంజారాలు తీజ్ అంటారు. తీజ్ అంటే నారు అని అర్థం వస్తుంది. సీత్లా భవాని పూజ ముగిసిన తర్వాత పెళ్లి కాని ఆడపిల్లలు జరుపుకునే పండుగనే తీజ్. ఈ పండుగ బతుకమ్మ పండుగను పోలి ఉంటుంది. లంబాడీలు పూలకు బదులుగా గోధుమ, శెనగ మొలకలను పూజిస్తారు. లంబాడీ యువతులు ఎర్రమట్టి పోసి దాంట్లో మెత్తటి ఎరువును చల్లుతారు.యువతులు, ఆడపడుచులు అందరూ కలసి సాయంకాలం సమయంలో పాటపాడుకుంటూ నృత్యం చేస్తూ గోధుమ, శెనగ మొలకలను బుట్టల్లో చల్లుతారు. తర్వాత తండాలోని స్త్రీలు అంద రూ సామూహికంగా కలసి వలయాకారంలో నృత్యం చేస్తారు. ఈ పండుగ రోజు ఉదయం, సాయంత్రం సమయాల్లో తండాలో ఉన్న పెండ్లి కాని అమ్మాయిలు అందరూ కలసి ఇత్తడి బిందె నెత్తిపై పెట్టుకొనిపోయి పాటపాడు కుంటూ నీళ్ల కోసం వెళ్తారు.అనంతరం నీళ్లతో నింపిన బిందెలను మోసుకుని వస్తారు. యువతులు తెచ్చిన నీళ్లను తీజ్ బుట్టలపై చల్లుతూ పాటలు పాడుతారు. తీజ్ను 8 రోజులు పూజించి తొమ్మిదో రోజున అంగరంగ వైభవంతో తండాకు కిలోమీటరు దూరంలో ఉన్న కాల్వ లేదా చెరువులో నిమజ్జనం చేస్తారు. అనంతరం ఇంట్లో అక్కాచెల్లెళ్లు ఉంటే సోదరుడు వారి కాళ్ళు కడిగి బొట్టుపెట్టి కట్నకా నుకలు సమర్పిస్తారు. తీజ్ పండుగ ఏడో రోజున డమోలి చేస్తారు. ఎనిమిదో రోజు ఘణోర్ అనే మట్టి బొమ్మలను తయారు చేసి హాస్య భరితమైన పాటలతో ఆహ్లాదంగా జరుపుకుం టారు. యువతులు మాత్రం శాకాహార వంట లను ఈ తొమ్మిది రోజులు మితంగా తింటారు. కార్యక్రమంలో కల్వకుర్తి మాజీ సర్పంచ్ బృంగి ఆనంద్ కుమార్, నాయకులు హనుమ నాయక్ ,తదితరులు పాల్గొన్నారు.

PDF created with pdfFactory Pro trial version pdffactory.com

# శ్రీకృష్ణాష్టమి వేడుకల్లో పాల్గొన్న నలబోలు ప్రవీణ్ కుమార్ రెడ్డి కరాటే వేణు

(తెలంగాణ పత్రిక ఆగస్టు 17 ఉమ్మడి ఖమ్మం జిల్లా బ్యూరో)

పట్టణ వ్యాప్తంగా శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు భక్తిశ్రద్ధలతో, సాంస్కృతిక వైభవంతో ఘనంగా నిర్వహించబడ్డాయి. ఖమ్మం నర్తకి థియేటర్ పక్కన గల శ్రీకృష్ణ దేవాలయంలో రాయల్ డాన్స్ అకాడమీ ఆధ్వర్యంలో ప్రత్యేక సాంస్కృతిక కార్యక్రమాలు జరిగింది. ఈ సందర్భంగా చిన్నారులు ఆణిముత్యాల్లా శాస్త్రీయ నృత్య ప్రదర్శనలు చేసి, భక్తులను మంత్రముగ్ధులను చేశారు. కృష్ణలీలల ఆధారంగా రూపొందించిన నృత్య విన్యాసాలు ప్రేక్షకులను ఆకట్టుకున్నాయి. ముఖ్యంగా కంచర్ల భువన శ్రీ ప్రదర్శన ప్రత్యేక ఆకర్షణగా నిలిచి, చప్పట్ల వర్షం కురిపించింది. కార్యక్రమంలో నలబోలు ప్రవీణ్ కుమార్ రెడ్డి, కరాటే వేణు తదితరులు పాల్గొని చిన్నారులను ప్రోత్సహించారు. దేవస్థానం పెద్దలు, తల్లిదండ్రులు, భక్తులు పెద్ద సంఖ్యలో హాజరై, పిల్లల ప్రతిభను అభినందించారు. రాయల్ డాన్స్ అకాడమీ డాన్స్ మాస్టర్ నాగరాజు, సంతోషి పర్యవేక్షణలో చిన్నారులు అందించిన అద్భుత ప్రదర్శనలు భక్తి వాతావరణాన్ని కలిగించాయి. కృష్ణాష్టమి ఉత్సవాల్లో భాగంగా జరిగిన ఈ కార్యక్రమం పట్టణంలో విశేషంగా నిలిచింది. శ్రీకృష్ణుడి లీలలను నృత్య రూపంలో ఆవిష్కరించడం ద్వారా పిల్లలు తమలోని ప్రతిభను వెలికితీసే వేదికగా ఈ కార్యక్రమం

నిలిచిందని, ఇలాంటి సాంస్కృతిక కార్యక్రమాలు మరింతగా జరగాలని హాజరైన భక్తులు అభిలషించారు.

# వీకే ఓసి లో స్థానికులకే ఉద్యోగ అవకాశాలు కల్పించాలి

-జేఏసీ నేతల పిలుపు

కొత్తగూడెం ఆర్ సి ఆగస్టు 17 (తెలంగాణ పత్రిక )

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా. కొత్తగూడెం వీకే ఓ సి లో మొదటిగా స్థానికులకు ఉద్యోగ అవకాశం కల్పించాలని సింగరేణి కాంట్రాక్ట్ కార్మిక సంఘాల జేఏసీ నాయకులు అన్నారు. ఈరోజు రుద్రంపూర్ సిఈఆర్ క్లబ్ లో జరిగిన సింగరేణి కాంట్రాక్ట్ కార్మికుల జేఏసీ సమావేశంలో సింగరేణి కాంటాక్ట్ జేఏసీ నాయకులు మాట్లాడుతూ వీకేఓసి ప్రారంభం కాబోతున్న సందర్భంలో స్థానికులకే మొదటిగా విదులలోకి తీసుకోవాలని వారన్నారు. గతంలో సింగరేణి ఆధ్వర్యంలో నిర్వహించిన గ్రామసభలలో అధికారులు మొదటగా స్థానికులకు అవకాశం ఇస్తామని అనేక కార్మిక సంఘాలు సింగరేణి యాజమాన్యాలను కలిసినప్పుడు స్థానికులకే అవకాశం ఇస్తామని బి రిజిస్టర్ ప్రకారమే తీసుకుంటామని హామీ ఇచ్చారనిఇపుడు వచ్చిన సొదా కంపెనీతో మాట్లాడతామని చెప్పారు. ఇప్పుడు టెండర్ వేసుకుని వచ్చిన సొదా కంపెనీ పాతవారికే



ఉద్యోగ అవకాశాలు ఇవ్వాలని వారన్నారు. గతంలో 2019లో మహాలక్ష్మి కంపెనీ పని చేసి వెళ్ళిన తర్వాత స్థానికులుగా ఉద్యోగాలు లేక కరోనాకాలంలో అనేక అప్పులపాలై ఉద్యోగాలు లేక బ్రతుకు భారమై ఓసి కార్మికులు ఉన్న ఊర్లోనే కష్టాలలో బతుకుతున్నారు.కావున స్థానిక కార్మికుల దృష్టిలో పెట్టుకొని సొదా కంపెనీ మొదటగా స్థానికులనే ఉద్యోగాలలోకి తీసుకోవాలని సింగరేణి కాంట్రాక్ట్ కార్మికుల జేఏసీ కోరింది. టెండర్ వేసినప్పుడు సొదా కంపెనీ కూడా మొదటిగా స్థానికులకే ఉద్యోగ అవకాశాలు ఇస్తామని హామీ ఇచ్చింది.అప్లికేషన్లే మాకు ప్రామాణికం కాదని లోకల్ వాళ్లే మాకు ప్రాధాన్యత అని చెప్పి కార్మిక సంఘాలకు హామీ ఇచ్చి ఉన్నది ఇప్పుడు ఆ మాట ప్రకారమే మొదటిగా స్థానికులను తీసుకోవాలని ఆ సంఘాలు డిమాండ్ చేశాయి. సింగరేణికి పుట్టినిల్లు అయిన కొత్తగూడెం ఆ కొత్తగూడెంలో కార్మిక వర్గం కష్టాలలో ఉందని ఓసీలు లేక పనులు లేక భూములు పోయి ఇండ్లు కోల్పోయి నిర్వాసితులుగా మారిపోయి కడుపేదరికంలో ఉన్నారని వారు అన్నారు తక్షణమే స్థానికులకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలని ఈ విషయంలో కార్మిక సంఘాలు రాజీ పడేది లేదని జేఏసీ సంఘాల నాయకులు తెలియజేశారు ఈ సమావేశంలో జేఏసీ నాయకులు మార్షల్,జెట్టి మోహన్,ఎన్ సంజీవ్,భూక్య రమేష్,రవిగౌడ్,మోహన్,ఆంజనేయులు,రఘు,యాకయ్య,బాచి,హైట్ శివ, అమ్మద్,శివ శంకర్,కలకోట రాజు,గుండా శీను,కరుణాకర్, నాగరాజు,సాంబశివరావు, దుర్గ,చొప్పరి అశోక్ తదితరులు పాల్గొన్నారు.

# తనపై అభిమానం చూపిస్తున్న అందరికి అండగా వుంటా

-రాష్ట్ర మార్కెఫెడ్ మాజీ డైరెక్టర్ కొత్వాల

కొత్తగూడెం ఆర్ సి ఆగస్టు 17 (తెలంగాణ పత్రిక )

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా. తనపై నమ్మకం వుంచి, అభిమానం చూపిస్తున్న కొత్తగూడెం నియోజకవర్గం ప్రజలందరికి అండగా వుంటానని రాష్ట్ర మార్కెఫెడ్ మాజీ డైరెక్టర్, డీసీఎంస్,మాజీ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు, అన్నారు. కొత్వాల,జన్మదినం సందర్భంగా శనివారం అర్ధరాత్రి వరకు నియోజకవర్గంలోని కాంగ్రెస్ మరియు వివిధ పార్టీల నాయకులు, కార్యకర్తలు, మహిళలు, ప్రజలు శుభకాంక్షలు తెలిపారు. ఆయనను శాలువాలు, బొకేలతో సన్మానించారు. బాణాసంచా కాల్చి అభిమానం చాటారు.,కొత్వాల,ను పూలమాలలతో ముంచెత్తారు. మహిళలు నుదుట బొట్టు పెట్టి, మంగళహారతులు పట్టారు. ఈ సందర్భంగా కొత్వాల, మాట్లాడుతూ నియోజకవర్గంలోని అన్ని వర్గాల



ఆశీస్సులతోనే తానూ గత,20 సంవత్సరాలుగా పాల్వంచ సొసైటీ అధ్యక్షునిగా, ఉమ్మడి ఖమ్మం భద్రాద్రి జిల్లాల డీసీఎంస్,అధ్యక్షునిగా, రాష్ట్ర మార్కెఫెడ్ డైరెక్టర్ గా ఎదిగానన్నారు. ప్రజలు, రైతాంగం తనపై ఉంచిన నమ్మకాన్ని ఎప్పుడూ వమ్ము చేయనని, ఎల్లప్పుడూ వారికి చేదోడు వాదోడుగా వుంటానని,కొత్వాల, అన్నారు. కొత్వాలకు శుభాకాంక్షలు తెలిపిన సాబీర్ పాషా,



కొత్వాల,జన్మదినం సందర్భంగా శనివారం రాత్రి లిసిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్.కె, సాబీర్ పాషా, డాక్టర్ నాగరాజ,శాలువా కప్పి ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమాల్లో,కాంగ్రెస్ పార్టీ, వివిధ పార్టీల నాయకులు, కార్యకర్తలు, రైతులు, మహిళలు, ప్రజలు వందలాది మందిలి పాల్గొని,కొత్వాల, కు జన్మదిన శుభకాంక్షలు తెలిపారు.

# గిరిజన సంస్కృతికి ప్రతీక తీజ్ పండుగ

హుస్నాబాద్. 17,తెలంగాణ పత్రిక:



బస్సాపూర్. మండల్.. ఆరేపల్లి గ్రామం. పట్టణంలో ఘనంగా తీజ్ పండుగను తొమ్మిది రోజులు ఘనంగా జరుపుకుంటారు. శ్రావణ మాసంలో వచ్చే రాఖీ పూర్ణిమి రోజు ప్రారంభమై గోకులాష్టమి రోజున ముగుస్తుంది. పెళ్ళికాని అమ్మాయిలు అందరు పాటలు పాడుతూ, నాట్యం చేస్తూ ఈ కార్యక్రమంలో పాల్గొంటారు. ఇందల్ రాథోడ్ మాట్లాడుతూ వెదురు బుట్టల్లోనే కాకుండా "మోదుగు" ఆకులతో గుల్లగా చేసి అందులో మట్టిని పోసి, గోదుమలని చల్లుతారు. పెళ్ళికాని ఆడ పిల్లలు ప్రతిరోజు మూడు పూటలు అందంగా ముస్తాబై వెదురు బుట్టల్లో ఉన్న గోదుమలకు నీల్లు జల్లుతారు. ఐతే ఈ కార్యక్రమంలో భాగంగా ఆడపిల్లలు "పులియాగెణో" పూర్ణకుంభం తలపై పెట్టుకొని బావి నీళ్లకాని, బోరింగ్ నీళ్ళుకాని, చెరువు నీళ్లకాని, తీసుకు వచ్చి తీజ్ కి పోస్తారు. ఈ కార్యక్రమం జరిగేటప్పుడు పెళ్ళికాని మగపిల్లలు తీజ్ కి నీళ్ళ పోయ్యనివ్వకుండా ఆపి కొన్ని పొడుపు కథలు వేస్తారు. వాటికి సమాధానం చెప్పినవారికి తీజ్ కి నీళ్ళు పొయ్యనిస్తారు. ఈ విధంగా రోజుకు మూడు పూటల పాటలు పాడుతూ, నృత్యాలు చేస్తూ నీళ్ళు జల్లుతూ అగరు బత్తులతో దూపం చేస్తూ నైవేద్యం పెడుతూ ఆనందంగా ఈ పండుగను నిర్వహించుకుంటారు.

# బాసర ట్రిపుల్ ఐటీ లో మెరిసిన ఎం.జె.పి కూసుమంచి విద్యార్థి



(తెలంగాణ పత్రిక )ఆగస్టు 17కూసుమంచి

తెలంగాణ రాష్ట్రంలోని బాసరలో ఉన్న రాజీవ్ గాంధీ యూనివర్సిటీ ఆఫ్ నాలెడ్జ్ టెక్నాలజీస్ నిర్వహించే బాసర ట్రిపుల్ఐటీ ప్రవేశ ప్రక్రియలో, మహాత్మా జ్యోతిబా పూలే కూసుమంచి బాలుర పాఠశాల విద్యార్థి టి. నివేశ్ అర్హత సాధించి గర్వకారణంగా నిలిచారు. ఈ విజయాన్ని సాధించిన విద్యార్థి టి. నివేశ్ ని ఖమ్మం జిల్లా ఆర్.సి.ఓ రాంబాబు గారు, పాఠశాల ప్రిన్సిపాల్ పి. మల్లయ్య ఏ.టి.పి బి. వెంకటేశ్వర్లు వార్డెన్ వెంకట నర్సయ్య మరియు ఉపాధ్యాయ బృందం అభినందించారు. సీటు సాధించినందుకు విద్యార్థి తల్లిదండ్రులు హర్షం వ్యక్తం చేశారు.

# దేవాలయ పోలీస్ కంట్రోల్ రూమ్ అవుట్ పోస్ట్ గదికి ఫర్నిచర్ వితరణ

ఊరుకొండ ఆగస్టు 17 (తెలంగాణ పత్రిక)

నాగర్ కర్నూలు జిల్లా ఊరుకొండ మండల పరిధిలోని ఊరుకోండపేటలో పేరుగాంచిన శ్రీ పబ్బతి ఆంజనేయస్వామి దేవాలయం వద్ద భద్రత కొరకై నూతనంగా ఏర్పాటు చేసిన పోలీస్ కంట్రోల్ రూమ్ గదికి పోలీస్ అవుట్ పోస్ట్ కల్వకుర్తి సీఐ నాగార్జున సూచనల మేరకు, స్థానిక ఎస్సై కృష్ణదేవ సలహాలతో,గ్రామ కాంగ్రెస్ నాయకుల ఆధ్వర్యంలో దేవాలయం వద్ద పోలీస్ కంట్రోల్ రూమ్ కి సుమారుగా 15,000 వేల రూపాయలతో గ్రామానికి చెందిన లింగం కృష్ణయ్య ఫర్నిచర్ ను పోలీస్ సిబ్బందికి విరాళంగా అందజేశారు. ఈ సందర్భంగా గ్రామ కాంగ్రెస్ నాయకులు గ్రామ అభివృద్ధికి మరియు, దేవాలయ అభివృద్ధికి సహకారం అందిస్తున్న దాతలకు ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలియజేశారు.



# కృష్ణాష్టమి వేడుకల్లో పాల్గొన్న

-టీపీసీసీ జనరల్ సెక్రటరీ, నాగా సీతారాములు

కొత్తగూడెం ఆర్ సి ఆగస్టు 17 (తెలంగాణ పత్రిక)



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా.అశ్వారావుపేట నియోజకవర్గం, ఎర్రగుంట మండలం,జానకిపురం శ్రీకృష్ణ కమిటీ ఆధ్వర్యంలో శ్రీకోదండ రామాలయంలో శ్రీకృష్ణాష్టమి వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ కృష్ణాష్టమి వేడుకల్లో పాల్గొన్న టీపీసీసీ జనరల్ సెక్రటరీ నాగా సీతారాములు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా కమిటీ సభ్యులు నాగాసీతారాములును, వల్లపు.యాకయ్య ను శాలువాతో సన్మానించి సత్కరించారు. కృష్ణాష్టమి సందర్భముగా మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని శ్రీకృష్ణుడికి పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో అఖిల భారత యాదవ మహాసభ రాష్ట్ర యువజన సెక్రెటరీ వల్లపు.యాకయ్య యాదవ్,జిల్లా సెక్రటరీ కుక్కల.సాంబయ్య యాదవ్, పాల్వంచ టౌన్ సెక్రెటరీ మారుతి శ్రీనివాస్ యాదవ్,యాదవసంఘ నాయకులు అమడగానీ.జయ ప్రకాష్,బొబ్బల.వెంకట్ యాదవ్ జల్లారపు.సాయిచందు, చంటి,మరియు కమిటీ సభ్యులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## పాత పాల్వంచ విజయశాంభవీ అమ్మవారి దేవాలయంలో ఘనంగా ప్రధమ వార్షికోత్సవం, శ్రావణమాస బోనాలు సమర్పించిన

-పూజల్లో పాల్గొన్న,రాష్ట్ర మార్కెఫెడ్ మాజీ డైరెక్టర్ కొత్వాల

-మహిళలతో కలిసి బొనమెత్తుకొన్న కొత్వాల శ్రీనివాసరావు

కొత్తగూడెం ఆర్ సి ఆగస్టు 17 (తెలంగాణ పత్రిక )



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా. పాల్వంచ మండల కేంద్రంలోని పాత పాల్వంచ రజక వీధిలోని విజయశాంభవీ అమ్మవారి దేవాలయంలోప్రధమ వార్షికోత్సవ పూజలు, శ్రావణమాస బోనాలు ఘనంగా నిర్వహించారు. గత రెండు రోజులుగా పూజారులు సతీష్ శర్మ, సంపత్ పూజారి ఆధ్వర్యంలో అమ్మవారికి హెూమం, కుంకుమ పూజలు, శ్రావణమాసపు బోనాలు నిర్వహించారు. చివరి రోజు ఆదివారం జరిగిన పూజా కార్యక్రమాల్లో,రాష్ట్ర మార్కెఫెడ్ మాజీ డైరెక్టర్, డీసీఎంస్,మాజీ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు,పాల్గొని, పూజలు చేశారు. మహిళలతో కలిసి కొత్వాల బొనమెత్తారు ఈ సందర్భంగా నిర్వాహకులు కొత్వాల,ను శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమాల్లో రజక సంఘం నాయకులు నిమ్మల భద్రం, మాజీ కౌన్సిలర్ కొత్వాల సత్యనారాయణ, పాల్వంచ మండల కాంగ్రెస్ అధ్యక్షులు కోండం వెంకన్న, నాయకులు కందుకూరి రాము, స్థానిక మహిళలు, ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

# ఓ మహాత్మా మన్నించు...

-కల్వకుర్తి పాత మున్సిపాలిటీ కార్యాలయంలో మహాత్మా గాంధీ విగ్రహం ధ్వంసం...

-విగ్రహాన్ని ధ్వంసం చేసిన గుర్తు తెలియని వ్యక్తులు...

తెలంగాణ పత్రిక (కల్వకుర్తి)




కల్వకుర్తి పట్టణంలోని పాత మున్సిపాలిటీ కార్యాలయ ఆవరణలో ఉన్న జాతిపిత మహాత్మా గాంధీ విగ్రహాన్ని గుర్తు తెలియని వ్యక్తులు ధ్వంసం చేసిన ఘటన జరిగింది. ధ్వంసం చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని కల్వకుర్తి పట్టణవాసులు అన్నారు. ఖండించిన ఆర్యవైశ్య సంఘం నాయకులు....గాంధీ విగ్రహం ధ్వంసం చేసిన వారిపై చర్యలు తీసుకోవాలని ఆర్యవైశ్య మహాసభ కల్వకుర్తి పట్టణ, మండల సంఘం ఆధ్వర్యంలో సిఐ నాగార్జునకు వినతిపత్రం అందజేయడం జరిగింది. జిల్లా అధ్యక్షుడు బచ్చు రామకృష్ణ, మండల శాఖ అధ్యక్షుడు గంధం ప్రసాద్, పట్టణ అధ్యక్షుడు వాసా శేఖర్, జిల్లా మండల నాయకులు పాల్గొన్నారు.

## గణేష్ నవరాత్రి ఉత్సవాలు ప్రశాంతంగా నిర్వహించుకోవాలి

కామారెడ్డి ,ఆగస్టు 17,( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)



గణేష్ ఉత్సవాలు ప్రశాంతంగా నిర్వహించుకోవాలని కామారెడ్డి జిల్లా దోమకొండ ఎస్సై స్రవంతితెలిపారు. కామారెడ్డి జిల్లా దోమకొండ మండల కేంద్రంలో శనివారం నిర్వహించిన శాంతి సమావేశంలో ఎస్ఐ స్రవంతి పాల్గొని మాట్లాడారు. గణేష్ మండపాలను ఎవరికి ఇబ్బంది కలగకుండా నిర్మించుకోవాలన్నారు. ఉత్సవాలు నిర్వహించే సమయంలో ఎలాంటి గొడవలు జరగకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ గ్రామాల యువజన సంఘాల సభ్యులు, గణేష్ మండపాల నిర్వాహకులు తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇంటి గృహప్రవేశ కార్యక్రమంలో పాల్గొన్న జీవన్ రెడ్డి

జగిత్యాల రూరల్ (తెలంగాణ పత్రిక) ఆగస్టు 17



జగిత్యాల రూరల్ మండలం హస్నాబాద్ గ్రామంలో పైలెట్ ప్రాజెక్టులో ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారు అయిన కడప లక్ష్మి నరేష్ ఇందిరమ్మ ఇంటి గృహప్రవేశ శుభకార్యంలో పాల్గొని శుభాకాంక్షలు తెలిపి జగిత్యాల నియోజకవర్గంలో మొట్ట మొదటి ఇందిరమ్మ ఇళు ప్రారంభించిన మాజీ మంత్రి వర్యులు తాటిపర్తి జీవన్ రెడ్డి.వారి వెంట కాంగ్రెస్ నాయకులు మాజీ ఎంపీటీసీ మల్లారెడ్డి,మాజీ సర్పంచ్ గంగాధర్,తదితరులు పాల్గొన్నారు.

PDF created with pdfFactory Pro trial version pdffactory.com

## దుర్గ భవానీ ఆలయముఖద్వార నిర్మాణ పనులు ప్రారంభించిన జంపన ప్రతాప్



సికింద్రాబాద్/కంటోన్మెంట్ ఆగస్ట్17తెలంగాణ పత్రిక :

న్యూ బోయిన్ పల్లి కృష్ణారెడ్డి కాలనీ కడక్ పుర సిద్ధి ధాత్రి దుర్గ భవానీ ఆలయ ముఖద్వార నిర్మాణ పనులు ఆదివారం ప్రారంభమాయ్యాయి.కంటోన్మెంట్ బోర్డు మాజీ ఉపాధ్యక్షులు జంపన ప్రతాప్ ముఖ్య అతిధిగా హాజరై నిర్మాణ పనులు ప్రారంభించారు.ఆధ్యాత్మిక భక్తి భావం పెంపొందించేందుకు ఆలయాల అభివృద్ధికి దాతలు ముందుకు రావాలని జంపన ప్రతాప్ కోరారు. ఈ కార్యక్రమంల ప్రభుకుమార్ గౌడ్, శ్రీనివాస్,రాకేష్, నర్సింగ్రావు,వర ప్రసాద్, శశి కుమార్, ముకేశ్ యాదవ్,పవన్ తదితరులు పాల్గొన్నారు..

## సీతారాంపురంలో ఘనంగా బోనాల పండుగ

దేవరుప్పుల, ఆగస్టు 17 (తెలంగాణ పత్రిక):



మండలంలోని సీతారాంపురంలో ఆదివారం గ్రామ ప్రజలు బోనాల పండుగను ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా మహిళలు బోనాలు అలంకరించి నెత్తిన పెట్టుకొని పోచమ్మ ఆలయం వద్దకు వెళ్లి బోనం సమర్పించుకున్నారు. అంతకుముందు గ్రామ దేవతలైన పెద్దమ్మతల్లి, బొడ్రాయి వద్దకు వెళ్లి బోనం సమర్పించుకున్నారు. ఆ తర్వాత పోచమ్మ ఆలయం వద్దకు వెళ్లి పోచమ్మ దేవతకు ప్రత్యేక పూజలు చేసి టెంకాయలు ప్రసాదం సమర్పించుకున్నారు. ఈ సందర్భంగా గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో గ్రామంలోని వీధుల్లో ప్రత్యేక లైటింగ్ లు ఏర్పాటు చేశారు.ం

## కారుకు నిప్పు అంటించిన గుర్తుతెలియని వ్యక్తులు

గంగాధర, ఆగస్టు 17 (తెలంగాణ పత్రిక) :



గంగాధర మండలంలోని మధురనగర్‌లో శనివారం అర్ధరాత్రి ఓ కారుకు మంటలు అంటించడంపై ఆందోళన వ్యక్తమవుతోంది. స్థానిక నివాసి మోతె శ్రీహరి రెడ్డి తన కారును ఇంటి పక్కనే పార్క్ చేయగా, రాత్రి సుమారు 11:30 గంటల సమయంలో గుర్తుతెలియని వ్యక్తులు నిప్పంటించి వెళ్లిపోయారు. కాసేపటికి మంటలు ఎగసిపడుతుండటాన్ని గమనించిన కారు యజమాని వెంటనే వాటిని ఆర్పివేశారు. ఈ సంఘటనపై శ్రీహరి రెడ్డి స్థానిక పోలీసులకు సమాచారం ఇవ్వగా, పోలీసులు అక్కడికి చేరుకొని పరిస్థితిని పరిశీలించారు. పిర్యాదు మేరకు కేసు నమోదు చేసి విచారణ ప్రారంభించామని తెలిపారు.

## సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ చేసిన సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి

కరీంనగర్ టౌన్, రాపాక శంకర్, ఆగస్టు17(తెలంగాణ పత్రిక)



వివిధ అనారోగ్య కారణాలతో ఆసుపత్రులలో చికిత్స పొందిన అర్హులైన వారిని సిఎంఆర్ఎఫ్ ద్వారా ఆదుకుంటున్నామని సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డిఅన్నారు.ముకరంపురలోని నగర కాంగ్రెస్ కార్యాలయంలో అన్నీ కలిపి అయిదు లక్షల ముప్పై వేల రూపాయల సిఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా నరేందర్ రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వంలో ప్రతి ఒక్కరికి ఏదో ఒక రూపంలో సహాయం అందుతుందని ఇందిరమ్మ రాజ్యం అంటే ఈ విధంగా ఉంటుందని అన్నారు.నగర కాంగ్రెస్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన హెల్ప్ డెస్క్ కరీంనగర్ నియోజక వర్గ ప్రజలకు ఎంతగానో ఉపయోగపడుతుందని నరేందర్ రెడ్డి పేర్కొన్నారు.చెక్కులు పొందిన వారిలో మిర్జా ఉర్బాన,గాలిపల్లి అనూష,మంతెన విజయ,పథకాల శోభారాణి,మూల పుత్రమ్మ,రేష్మా తబసుమ్,బిషాన్ సింగ్ సర్దార్,మాచర్ల రాము,నందికొండ మణిదీప్,కాసర్ల అంజయ్య తదితరులు ఉన్నారు.ఈ కార్యక్రమంలో శ్రవణ్ నాయక్,మూల రవీందర్ రెడ్డి,గుండాటి శ్రీనివాస్ రెడ్డి,షబానా మహమ్మద్, నదీమ్,మాసుం ఖాన్ పాల్గొన్నారు.

## వీరు నాయక్ దశదినకర్మకు హాజరైన

-మహబూబాబాద్ జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యదర్శి వాంకుడోత్ కొమ్మాలు నాయక్

పెద్ద గూడూరు/ కొత్తగూడ/ గంగారం:- ఆగస్టు 17. (తెలంగాణ పత్రిక ప్రతినిధి):-



మహబూబాబాద్ జిల్లా, గూడూరు మండల కేంద్రం పరిధిలోని రాముడు తండా గ్రామపంచాయతీకి చెందిన, మహబూబాబాద్ జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు నూనావత్ రాధా భర్త, నూనావత్ వీరు నాయక్ దశదినకర్మకు హాజరై, చిత్రపటానికి పూలతో నివాళులు అర్పించిన మహబూబాబాద్ జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యదర్శి వాంకుడోత్ కొమ్మలు నాయక్. వారితోపాటు గూడూరు మండల కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ బీరం శ్రీపాల్ రెడ్డి, మహబూబాబాద్ జిల్లా యూత్ కాంగ్రెస్ వైస్ ప్రెసిడెంట్ చంటి స్వామి, టౌన్ కాంగ్రెస్ అధ్యక్షుడు రాసమల్ల యాకయ్య, జిల్లా మైనార్టీ సెల్ కార్యదర్శి ఎం డి. రసూల్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు డాక్టర్ ఓర్సు రాజేందర్, బ్లాక్ కాంగ్రెస్ అధికార ప్రతినిధి శివరాత్రి సంపత్, మండల కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## 1 వార్డులో నల్ల కనెక్షన్ పనులు చేపిస్తున్న

-మాజీ కౌన్సిలర్ దేవోజు తిరుమల సదానందం

నర్సంపేట ఆగస్టు 17 తెలంగాణ పత్రిక





తెలంగాణ రాష్ట్ర తొలి మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్ తెలంగాణ రాష్ట్రంలోని ప్రతి ఇంటికి మంచినీరు అందించాలని దృఢ సంకల్పంతో వారు మొదలుపెట్టిన...మిషన్ భగీరథ పథకం ద్వారా ప్రతి ఇంటికి ఉచిత మంచినీరు అందించే కార్యక్రమంలో భాగంగా..నర్సంపేట అభివృద్ధి ప్రదాత మాజీ శాసనసభ్యులు పెద్ది సుదర్శన్ ఆధ్వర్యంలో నర్సంపేట పట్టణంలో ప్రతి గల్లీకి మెయిన్ పైప్లైన్ వేయడం జరిగినది..గత కొత్త కాలంగా మెయిన్ పైప్ లైన్ నుండి కొన్ని ఇండ్లలోకి పైప్లైన్ కనెక్షన్ ఇవ్వకపోగా...ఇట్టి విషయాని 1వ వార్డు లోని ప్రజలు స్థానిక మాజీ కౌన్సిలర్ దేవోజు తిరుమల సదానందం దృష్టికి తీసుకురాగా..వెంటనే స్పందించి మిషన్ భగీరథ అధికారులకు ఫోన్ చేసి..1వ వార్డు లోని కూచన సుగుణ,బుర్రి ప్రసాద్,గీట్ల మంజుల,గొర్రె ఎల్లయ్య ,ముప్పు సంపత్ మరికొంతమంది ఇళ్లలోకి మంచినీటి నల్ల కనెక్షన్ ఇప్పించడం జరిగినది.. ఈ సందర్భంగా వార్డు ప్రజలు మాజీ కౌన్సిలర్ దేవోజు తిరుమల సదానందం కి కృతజ్ఞతలు తెలియజేశారు..

## రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ గెలుపే లక్ష్యంగా ప్రతి కార్యకర్త సమిష్టిగా కృషి చేయాలి

-పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి

పరకాల నియోజకవర్గం ఆగస్టు 17 తెలంగాణ పత్రిక





హనుమకొండ భవాని నగర్ లోని తన నివాసంలో గీసుగోండ,సంగెం మండలాలు, గ్రేటర్ వరంగల్ 15,16,17 వ డివిజన్లకి చెందిన సమన్వయ కమిటీ సభ్యులతో పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ...కాంగ్రెస్ పార్టీ కోసం పని చేస్తున్న వారికి తగిన గుర్తింపు గౌరవం లభిస్తుందని,ఎవరు నిరుత్సాహపడకూడదని కార్యకర్తలను కోరారు.పట్టుదలతో రానున్న స్థానిక సంస్థ ఎన్నికల్లో ప్రతి కార్యకర్త కాంగ్రెస్ పార్టీ గెలుపునకు కృషి చేయాలని అన్నారు.ప్రజలకు ఇంటింటికి వెళ్లి కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను వివరించాలి అని,సంక్షేమ పథకాలు ప్రజల్లోకి తీసుకెళ్తున్న తీరును పరిశీలించారు.స్థానిక సంస్థల గెలుపు అత్యంత కీలకం అని, కాంగ్రెస్ పార్టీ గెలుపు కోసం ప్రత్యేక కార్యకర్త శ్రమించాలన్నారు.నియోజకవర్గంలో గత సమావేశాలు గ్రామ,మండల స్థాయిలో జరిగిన తీరును గ్రామాల వారిగా అడిగి తెలుసుకున్నారు.స్థానిక సంస్థల గెలుపు అంటే గ్రామాల గెలుపు, ప్రజల గెలుపు అని, బూతు స్థాయి నుండి శ్రమించాలని అని,50 మంది ఓటర్లకు ఒక కార్యకర్తను నియమించుకోవాలన్నారు.ప్రతి కార్యకర్త ఓటరుతో ప్రత్యక్షంగా మాట్లాడి, వారి సమస్యలు విని, వాటిని పరిష్కరించే దిశగా కృషి చేస్తేనే ప్రజల నమ్మకం మరింత పెరుగుతుందన్నారు.బిఆర్ఎస్,బీజేపీ పార్టీల వైఖరి ఎండ కట్టాలని సూచించారు

## మార్వాడి గో బ్యాక్ ఉద్యమానికి రిపబ్లికన్ పార్టీ ఆఫ్ ఇండియా సంపూర్ణ మద్దతు పలుకుతుంది

కరీంనగర్ టౌన్,రాపాక శంకర్, ఆగస్టు17(తెలంగాణ పత్రిక)



మార్వాడి, గుజరాతి, రాజస్థాన్, ఇతర రాష్ట్రాల నుండి వచ్చిన బడా వ్యాపారులు, తెలంగాణ రాష్ట్ర పౌరులను, దళిత యువకులను కొడుతే ఊరుకోవాలా? తెలంగాణ ప్రజలను పౌరులను కించపరుస్తూ మాట్లాడుతున్న సంఘటనను రిపబ్లికన్ పార్టీ ఆఫ్ ఇండియా రాష్ట్ర కమిటీ తీవ్రంగా వ్యతిరేకిస్తుంది. మొండ మార్కెట్లో ఒక దళిత యువకుడ్ని కులం పేరుతో దూషిస్తూ దారుణంగా కొడుతే మార్వాడీలకు బిజెపి కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్, రాష్ట్ర అధ్యక్షులు రామచందర్ రావు, మరియు బిజెపి వాళ్లు మార్వాడీలకు మద్దతు ఇవ్వడం ఏమిటి అని కుతాడు శివరాజ్ ప్రశ్నించారు. తెలంగాణ ప్రజలను కించపరుస్తూ తెలంగాణ యువకులను కొడుతుంటే మార్వాడీలకు వంతస్తు పలకడం పై మండిపడ్డారు. మార్వాడీలు మన రాష్ట్రంలో జీరో వ్యాపారం చేస్తూ, తెలంగాణ కల్చర్ ని దెబ్బ తీయాలనే ఉద్దేశంతో, ఇలాంటి సంఘటనాలకు పాల్పడుతున్నారని రాష్ట్ర అధ్యక్షులు కుతాడి శివరాజ్ మండిపడ్డారు ఇక్కడే వ్యాపారం చేసుకుంటూ ఇక్కడి సంపాదన సంపాదించుకుంటూ తెలంగాణ రాష్ట్ర ప్రజలపై యువకులపై దాడి చేయడం ఏంటని ఆయన ప్రశ్నించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ ప్రభుత్వాలు జీరో దండని చేస్తున్న మార్వాడి, గుజరాత్, రాజస్థాన్, రాష్ట్రాల నుండి వచ్చిన వారిని జీరో వ్యాపారాన్ని అరికట్టాల్సింది పోయి. కళాకారులను. ఉద్యమకారులను అరెస్ట్ చేస్తారా? మార్వాడిలా అవినీతిని ప్రభుత్వం అరికట్టకపోవడం వల్లనే లక్షల కోట్ల రూపాయలను ప్రభుత్వానికి రాయల్టీ చెల్లింపు చేయకుండా ఇక్కడ కోట్ల రూపాయలు సంపాదించి, తెలంగాణ ప్రజలను, యువకులను కొడుతుంటే ప్రభుత్వం వారికే మద్దతు పలకడం అనేది సరి కాదని ఆయన అన్నారు. మార్వాడి గో బ్యాక్ ఉద్యమానికి రిపబ్లికన్ పార్టీ ఆఫ్ ఇండియా సంపూర్ణ మద్దతు పలుకుతుందని తెలంగాణ రాష్ట్రంలో దళిత యువకులను, ప్రజలను ఇబ్బందులకు గురి చేస్తే ఊరుకునే ప్రసక్తే లేదని హెచ్చరించారు. తెలంగాణ ప్రజలు ఓట్లు వేస్తే గెలిచిన. కేంద్ర సహాయక హోం మంత్రి కరీంనగర్ ఎంపీ బండి సంజయ్ కుమార్. మార్వాడీలకే మద్దతు పలకడం అనేది సరి కాదని తెలంగాణ రాష్ట్ర ప్రజలకు అండగా ఉండాల్సింది పోయి, మార్వాడీలు హిందువులు, బిజెపి వాదులు అని అనడం కరెక్ట్ కాదు, తెలంగాణ రాష్ట్రం ప్రజలు అసలైన హిందువులు, రజాకార్లను,తెలంగాణ పెద్దత్తారులను, ఎదిరించి ప్రాణ త్యాగాలు చేసి ఎన్నో పోరాటాలు చేసి రజాకారులను ఉరికించి, ఉరికించి రాజ్యం తీసుకువచ్చిన తెలంగాణ ప్రజలను అవమాన పంచకూడదని ఇలాంటి దిగజారుడు మాటలను ఇప్పటికైనా మానుకోవాలని మార్వాడి, గుజరాత్, రాజస్థాన్ మద్దతుదారులకు హెచ్చరిస్తున్నాం. తెలంగాణ కళాకారులను టార్గెట్ చేసి వారిని అరెస్ట్ చేస్తే మాత్రం ఊరుకునేది లేదని ఇప్పటికైనా మార్వాడీలు, గుజరాతి, రాజస్థాన్ వ్యాపారులు, తెలంగాణ ప్రజలకు క్షమాపణలు చెప్పాలని లేకుంటే పెద్ద ఎత్తున ఉద్యమం జరుగుతుందని విలేకరుల సమావేశంలో రిపబ్లికన్ పార్టీ ఆఫ్ ఇండియా (ఆర్.పి.ఐ) రాష్ట్ర అధ్యక్షులు కుతాడి శివరాజ్ హెచ్చరించారు.ఈ సమావేశంలో రాష్ట్ర ఉపాధ్యక్షుడు కారుకురి శ్రీనివాస్.రాష్ట్ర ఉపాధ్యక్షురాలు మొగురం మీరియా, కరీంనగర్ జిల్లా అధ్యక్షుడు కాశిపాక అజేయ్, గందే కొమురయ్య ముదిరాజ్, ముంజ అశోక్ రెడ్డి, పెద్దెల్లి చంద్రకాంత్ యాదవ్, తదితరులు పాల్గొన్నారు.

## బిసిలకు 42 శాతం రిజర్వేషన్ బిల్లు కోసం ఈటల రాజేందర్ ను కలిసిన బిసి కుల సంఘాల ఐక్యవేదిక

కరీంనగర్ టౌన్, రాపాక శంకర్, ఆగస్టు17(తెలంగాణ పత్రిక)



బిసి కుల సంఘాల ఐక్యవేదిక ఆద్వర్యంలో మల్కాజ్‌గిరి పార్లమెంట్ సభ్యులు ఈటల రాజేందర్ ని బిసి కుల సంఘాల ఐక్యవేదిక రాష్ట్ర అధ్యక్షుడు గుంజపడుగు హరిప్రసాద్ ఆద్వర్యంలో కరీంనగర్ లోని ఆర్ అండ్ బి అథిది గృహం లో కలవడం జరిగింది. వారిని కలిసి బిసిలకు 42 శాతం రిజర్వేషన్ అమలు అయ్యే విధంగా పార్లమెంట్ స్థాయిలో కృషి చెయ్యాలని తెలంగాణలో గతంలో కన్నా ఇప్పుడు బిసి ఉద్యమం బలోపేతం అవుతుందని అన్ని బిసి సంఘాలు అదేవిధంగా అన్ని రాజకీయ పార్టీలు ఇప్పుడు బిసిల కోసం అలోచన చేసే అనివార్యత ఎర్పాటు అయ్యిందని పార్లమెంట్ లో బిసి పార్లమెంట్ సభ్యుడుగా మీరు కేంద్రంతో మాట్లాడి బిసి బిల్లు అమోదం తెలిపే విధంగా చర్యలు తీసుకోవాలని వారిని బిసి కుల సంఘాల కోరడం జరిగింది. ఈ సందర్భంగా ఈటల రాజేందర్ మాట్లాడుతూ బిసిల రాజ్యాధికారం కోసం నా ప్రయత్నం ఉంటుందని బిసి సమాజం అంతా ఎకమై ఏకతాటిపైకి వచ్చి ఉద్యమం చేస్తే బిసిలకు రావలసిన అన్ని డిమాండ్ ల పరిష్కారం జరుగుతుందని వారు అన్నారు.ఈ కార్యక్రమంలో బిసి కుల సంఘాల ఐల్యవేదిక నాయకులు కలర్ సత్తన్న, కర్రె శ్రీనివాస్, సిద్ది సంపత్ కనకయ్య ప్రజాపతి, ఎకుల రమేష్, రంగరవేణి లక్షణ్ తదితరులు ఉన్నారు.

## రెడ్డి కాలనీలో బురద రోడ్డుపై నాటేసి నిరసన తెలిపిన కాలనీవాసులు

తెలంగాణ పేపర్. హుస్నాబాద్ 17





హుస్నాబాద్ పట్టణంలోని రెడ్డి కాలనీలో బురద రోడ్డుపై నాటేసి కాలనీవాసులు నిరసన తెలిపారు. చిన్నపాటి వర్షానికే కాలనీ రోడ్డు బుడదమయమై ఇబ్బందులు పడుతున్నామని కాలనీవాసులు వాపోయారు. మంత్రి పొన్నం ప్రభాకర్ సిసి రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన చేసి 8 నెలలు గడుస్తున్నా ఇంతవరకు కొంచెం పని కూడా జరగలేదన్నారు. మంత్రి పొన్నం ప్రభాకర్ తమ కాలనీలోకి వస్తే తమ ఇబ్బందులు తెలుస్తాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా అధికారులు, మంత్రి స్పందించి తమ కాలనీలో పక్కా సిసి రోడ్డు నిర్మించాలని కోరుతున్నారు.

PDF created with pdfFactory Pro trial version pdffactory.com

# నారుమడిలో జాగ్రత్తలు తప్పనిసరి

**శివంపేట/తెలంగాణ పత్రిక 17**

మెదక్ జిల్లా. శివంపేట మండల కేంద్రంలోని రైతులతో మల్లారెడ్డి వ్యవసాయ విశ్వవిద్యాలయం విద్యార్థులు సి. అనూష, టి.ఐశ్వర్య, వి. అశ్విని, కే.ఐశ్వర్య, ఇ.శ్రావణి, ఎం.అపర్ణ,వ్యవసాయ పద్ధతులపై రైతులకు అవగాహన కార్యక్రమంలో భాగంగా పలు విధానాలను తెలియజేయడం జరిగింది.విత్తనం నానబెట్టడం నుంచి మడిలో జల్లే వరకు అనుసరించవలసిన పద్ధతులు, జాగ్రత్తలను విద్యార్థులు తెలిపారు. రైతులు ఈ క్రింది జాగ్రత్తలు తీసుకోవాలి.విత్తనాన్ని రెండు రోజులు నానబెట్టి మడిలో చల్లాలి. నీటిని పుష్కలంగా అందించడం వల్ల మొలకలు వేగంగా వస్తాయి.700గ్రా. సగటు విత్తనానికి సరిపడే మాన్కోజెబ్ 12-14 రోజుల్లో చల్లి, ఆపై నర్సరీలో ఎరువులు వేయాలి.మడిలో నీరు నిల్వ ఉండేలా చూసుకోవాలి. యూరియా,డీఏపీ, పొటాష్ వంటి ఎరువులను మడిలో సమానంగా వేయాలి.మడిలో దప్పగా (2-3 సెం.మీ.) నీరు ఉండేలా చూడాలి.ఇంకా బీటీఎస్‌లోని నివారణలపై రైతులు సకాలంలో చర్యలు తీసుకోవాలి.7 రోజుల ముందుగానే నర్సరీ ఎరువులు వేయాలి.నారు మొత్తాన్ని నాలుగైదు ఆకులున్న దశలో నారుమడి నుండి పొలంలోకి తీసుకువెళ్ళవచ్చు. క్రమంగా నీటిని తగ్గిస్తూ మడిని బలపరచాలి. మడిలో 30 రోజుల వయసు మించకముందే నాటాలి. విత్తనం వేసిన 6 నుండి 8 వారాల తరువాత నాటవచ్చు. అలా చేయడం వల్ల పంట మంచి దిగుబడి ఇస్తుంది.



విత్తనం నానబెట్టడం నుంచి మడిలో జల్లే వరకు అనుసరించవలసిన పద్ధతులు, జాగ్రత్తలను విద్యార్థులు తెలిపారు. రైతులు ఈ క్రింది జాగ్రత్తలు తీసుకోవాలి.విత్తనాన్ని రెండు రోజులు నానబెట్టి మడిలో చల్లాలి. నీటిని పుష్కలంగా అందించడం వల్ల మొలకలు వేగంగా వస్తాయి.700గ్రా. సగటు విత్తనానికి సరిపడే మాన్కోజెబ్ 12-14 రోజుల్లో చల్లి, ఆపై నర్సరీలో ఎరువులు వేయాలి.మడిలో నీరు నిల్వ ఉండేలా చూసుకోవాలి. యూరియా,డీఏపీ, పొటాష్ వంటి ఎరువులను మడిలో సమానంగా వేయాలి.మడిలో దప్పగా (2-3 సెం.మీ.) నీరు ఉండేలా చూడాలి.ఇంకా బీటీఎస్‌లోని నివారణలపై రైతులు సకాలంలో చర్యలు తీసుకోవాలి.7 రోజుల ముందుగానే నర్సరీ ఎరువులు వేయాలి.నారు మొత్తాన్ని నాలుగైదు ఆకులున్న దశలో నారుమడి నుండి పొలంలోకి తీసుకువెళ్ళవచ్చు. క్రమంగా నీటిని తగ్గిస్తూ మడిని బలపరచాలి. మడిలో 30 రోజుల వయసు మించకముందే నాటాలి. విత్తనం వేసిన 6 నుండి 8 వారాల తరువాత నాటవచ్చు. అలా చేయడం వల్ల పంట మంచి దిగుబడి ఇస్తుంది.

# తీజ్ పండుగను ఘనంగా నిర్వహించిన గ్రామస్తులు

**మంచిర్యాల జిల్లా, ఆర్సి తుడుం జితేందర్, తెలంగాణ పత్రిక ఆగస్టు 17:**

జన్నారం మండలంలోని కవ్వాల్ బంగారు తండా గ్రామంలో తీజ్ పండుగను ఘనంగా నిర్వహించారు. బోడ రామ్ ధన్ నాయక్ తీజ్ పండుగా గురించి మాట్లాడుతూ.... సాధారణంగా తొలకరి జల్లులో కనిపించే ఆరుద్ర పురుగును బంజారాలు తీజ్ అంటారు. తీజ్ అంటే నారు అని అర్థం వస్తుంది. సీత్లా భవాని పూజ ముగిసిన తర్వాత పెళ్లి కాని ఆడపిల్లలు జరుపుకునే పండుగనే తీజ్. ఈ పండుగ బతుకమ్మ పండుగను పోలి ఉంటుంది. లంబాడీలు పూలకు బదులుగా గోధుమ, శెనగ మొలకలను పూజిస్తారు. లంబాడీ యువతులు ఎర్రమట్టి పోసి దాంట్లో మెత్తటి ఎరువును చల్లుతారు.యువతులు, ఆడపడుచులు అందరూ కలిసి సాయంకాలం సమయంలో పాటపాడుకుంటూ నృత్యం చేస్తూ గోధుమ, శెనగ మొలకలను బుట్టల్లో చల్లుతారు. తర్వాత తండాలోని స్త్రీలు అంద రూ సామూహికంగా కలిసి వలయాకారంలో నృత్యం చేస్తారు. ఈ పండుగ రోజు ఉదయం, సాయంత్రం సమయాల్లో తండాలో



ఉన్న పెండ్లి కాని అమ్మాయిలు అందరూ కలసి ఇత్తడి బిందె నెత్తిపై పెట్టుకొనిపోయి పాటపాడు కుంటూ నీళ్ల కోసం వెళ్తారు.అనంతరం నీళ్లతో నింపిన బిందెలను మోసుకుని వస్తారు. యువతులు తెచ్చిన నీళ్లను తీజ్ బుట్టలపై చల్లుతూ పాటలు పాడుతారు. తీజ్ను 8 రోజులు పూజించి తొమ్మిదో రోజున అంగరంగ వైభవంతో తండాకు కిలోమీటరు దూరంలో ఉన్న కాల్వ లేదా చెరువులో నిమజ్జనం చేస్తారు. అనంతరం ఇంట్లో అక్కాచెల్లెళ్లు ఉంటే సోదరుడు వారి కాళ్ళు కడిగి బొట్టుపెట్టి కట్నకా నుకలు సమర్పిస్తారు. తీజ్ పండుగ ఏడో రోజున



డమోలి చేస్తారు. ఎనిమిదో రోజు ఘణోర్ అనే మట్టి బొమ్మలను తయారు చేసి హాస్య భరితమైన పాటలతో ఆహ్లాదంగా జరుపుకుం టారు. యువతులు మాత్రం శాకాహార వంట లను ఈ తొమ్మిది రోజులు మితంగా తింటారు. కార్యక్రమంలో బోడ రామ్ దాన్ నాయక్, అజ్మీర గోవింద, బనావా జగదీష్, నునావత్ విజేందర్, బాణావతి యాకు, భూక్య మణిరం, నేతావ తిరుపతి, భూక్య సక్రు, బోడ సోములు, నేతావత్ మంగ్యా, బోడ ప్రకాష్, నునావత్ రాజన్న, గ్రామ పెద్దమనుషులు ప్రజలు యువతి యువకులు మహిళలు, తదితరులు పాల్గొన్నారు.

# పద్మశాలి సంఘం నూతన కార్యవర్గం ఎన్నిక

**-గొల్లపల్లి పట్టణ పద్మశాలి సేవా సంఘం అధ్యక్షులుగా అంకంభూమయ్య**

**గొల్లపెల్లి ఆగస్టు 17తెలంగాణ పత్రిక**

గొల్లపల్లి పట్టణ పద్మశాలి సంఘం ఎన్నికలు ఆదివారం సంఘ భవనంలో నిర్వహించారు. అధ్యక్షులుగా అంకం భూమయ్య, ప్రధాన కార్యదర్శిగా చౌటపల్లి తిరుపతి (బట్టల), ఉపాధ్యక్షులుగా గాజెంగి హనుమాన్లు, హోరాహోరిగా సాగిన ఎన్నికలలో విజయం సాధించారు. కోశాధికారిగా అంకం లక్ష్మీనారాయణ, సహాయ కార్యదర్శిగా చౌటపల్లి రఘునంద%శీ% ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.నూతనంగా ఎన్నికైన సభ్యులచే ఎన్నికల నిర్వహణ కమిటీ సభ్యులు ఎనగందుల సుదర్శన్ ప్రమాణ స్వీకారం చేయించారు. ఈ సందర్భంగా నూతన కార్యవర్గ సభ్యులను పద్మశాలి



మండల అధ్యక్షులు కస్తూరి సత్యం ,చందోలి మాజీ సర్పంచ్ అలిశెట్టి రవీందర్, రాపల్లి మాజీ ఎంపీటీసీ కొక్కుల భూమయ్య లు శుభాకాంక్షలు తెలిపి శాలువాలతో సత్కరించారు . సంఘ అభివృద్ధికి పాటుపడుతూ సంఘ సభ్యులకు అందుబాటులో ఉంటూ సేవలు అందించాలని ఈ సందర్భంగా నూతన కార్యవర్గానికి సూచించారు. ఈ



కార్యక్రమంలో మాజీ అధ్యక్షులు చౌటపల్లి తిరుపతి, మాజీ కోశాధికారి అంకం లింబాద్రి,గూడూరి రాజన్న,అంకం రవి, ఎనగందుల సాయికృష్ణ, అంకం అరుణ్ కుమార్,అనుమల్ల జలందర్, ఎనగందుల శంకర్, జక్కుల శ్రీనివాస్,అంకం గణేష్,అంకం సతీష్, ఎల్లే పవన్,ధర్మపురి మల్లేశం సంఘ సభ్యులు యువకులు పాల్గొన్నారు.

# అట్టహాసంగా ఫస్ట్ ఎయిడ్ సెంటర్ ని ప్రారంభించిన

**-వైరా శాసనసభ్యులు మాలోత్ రాందాస్ నాయక్**

**కొత్తగూడెం ఆర్ సి ఆగస్టు 17 (తెలంగాణ పత్రిక)**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లాదజూలూరుపాడు మండల పరిధిలోని గుండెపుడి గ్రామంలో గోపికృష్ణ ఫస్ట్ ఎయిడ్ సెంటర్ వైరా నియోజకవర్గ శాసనసభ్యులు రామ్ దాస్ నాయక్ చేతులమీదుగా ప్రారంభించారు ఈ సందర్భంలో ఆయన మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతంల్లో ఏర్పాటు చేసిన ప్రధమ చికిత్స కేంద్రం ద్వారా ప్రజలకు మంచి ఆరోగ్య సేవలను అందించాలని ఆయన కోరారు ఈ ప్రారంభోత్సవానికి సురక్ష హాస్పిటల్ ఖమ్మం డాక్టర్. రుద్ర గౌతమ్ నరేష్. గ్రామ పెద్దలు కాళ్లూరి వెంకటేశ్వరరావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా డాక్టర్ రుద్ర గౌతం మాట్లాడుతూ మారుమూల ప్రదేశంలో ఫస్ట్ ఎయిడ్ సెంటర్ ను ప్రారంభించుట సంతోషకరమని, అనునిత్యం ప్రజలకు అందుబాటులో ఉండి మంచి ప్రాధమిక వైద్యం అందించడంతో పాటు ప్రజలలో మంచి పేరు తెచ్చుకోవాలని తెలిపారు. గ్రామ పెద్దలు కాళ్లూరి వెంకటేశ్వరరావు మాట్లాడుతూ ఈ ప్రాంతం ఏజెన్సీ ప్రాంతం మారుమూల ప్రాంతాలలో ప్రజలు వైద్యం కోసం పక్క గ్రామాలకు వెళ్లాల్సి వస్తుంది మా ప్రాంతంలో గోపికృష్ణ ఫస్ట్ ఎయిడ్ సెంటర్ ప్రారంభించిన హాస్పిటల్స్ సిబ్బందిని అభినందించి, మెరుగైన ప్రాథమిక వైద్యం అందించి మంచి పేరు సాధించాలని కోరారు. ఈ ప్రారంభోత్స కార్యక్రమంలో ఆరబోయిన కృష్ణ



ప్రసాద్( సాయి ఎక్సలెంట్ స్కూల్ కరస్పాండెంట్ ), సిపిఐ పార్టీ మండల అధ్యక్షుడు గుండి పిన్ని వెంకటేశ్వర్లు, కాంగ్రెస్ పార్టీ మండల5 అధ్యక్షుడు మంగీలాల్ నాయక్ మరియు పార్టీ నాయకులు మధుసూదన్ రావు,గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## మధురానగర్‌లో వృద్ధ మహిళ అదృశ్యం

**గంగాధర ఆగస్టు 17 (తెలంగాణ పత్రిక) :**



గంగాధర మండలంలోని మధురానగర్ గ్రామానికి చెందిన పెగూడ మల్లవ్వ భర్త నాంపెల్లి శనివారం మధ్యాహ్నం 3 గంటల సమయంలో ఇంటి నుండి బయటకు వెళ్లి తిరిగి రాలేదు. కుటుంబ సభ్యులు వెతికినా ఎటువంటి ఆచూకీ లభించకపోవటంతో ఆందోళన చెందుతున్నారు. ఈ నేపథ్యంలో మల్లవ్వ తమ్ముడు గంగాధర పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. ఈరవేణి రాయమల్లు పిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

## డప్పుల సప్పుడుతో పోచమ్మ తల్లి బోనాల పండగ సంబరాలు. ఎస్సీ కాలనీ అయ్యవారిపేట.

**వాజేడు ( తెలంగాణ పత్రిక) ఆగస్టు 17.**

వాజేడు మండలంలో నే అయ్యవారిపేట గ్రామంలోని ఎస్సీ కాలనీ లో పోచమ్మ తల్లి బోనాల,పండుగ సందర్భంగా ఊరు ఊరు కదిలి ఇంటింటికి ఆడపడుచులు అందరూ కలిసి బోనాల ఏర్పాటు చేసుకొని. పిల్లల ,పెద్దల,తో సంబరాలు సంతోషాలతో జరుపుకోవడం జరిగింది. యొక్క పోచమ్మ తల్లి పండుగ పూర్వ కాలం నుండి ఉన్నటువంటి ఈ పండుగ ప్రతి సంవత్సరం మా గ్రామ పాడి పంటల , మా ఊరు, బహుదేవుల కొరకు ప్రతి సంవత్సరం , మా గ్రామ అభివృద్ధి కొరకు పూర్వపెద్దలు,నుండి వచ్చిన ఆచారాల పండగ ఈరోజు మా గ్రామంలో పెద్దలు పిల్లలు అందరూ సుఖసంతోషాలతో కలసి ఉండాలనేదే యొక్క పోషమ్మ తల్లి బోనాల పండుగ మా ఊర్లో జరుపుకోవడం జరిగింది. యొక్క పోచమ్మ తల్లి కార్యక్రమానికి కుల పెద్దలు, గుగ్గిలా లక్ష్మయ్య, గుగ్గిళ్ళ, గుగ్గిల రాంబాబు, రమేష్, గుగ్గిళ్ళ నవీను, నవీను, వెంకటేశ్వర్లు, రామయ్య, సత్యం, శీను, పరికి సమ్మయ్య, తిరుపతి, వేల్పుల సత్యం, ఆడపడుచులు, పాల్గొనడం జరిగింది.





## బెస్ట్ జర్నలిస్ట్ అవార్డు అందుకున్న నర్సింహా గౌడ్

**వెల్దుర్తిమండలప్రతినిధిఆగస్టు,17 (తెలంగాణ పత్రిక):**

మయూరి ఆర్ట్స్ అధినేత రాధ ఆధ్వర్యంలో 79వ స్వాతంత్ర దినోత్సవ సందర్భంగా అందించే హానరబుల్ ఇండియన్ అవార్డు బెస్ట్ v5 news జర్నలిస్ట్ అవార్డును మెదక్ జిల్లా వెల్దుర్తి మండల కేంద్రం జర్నలిస్ట్ నర్సింహా గౌడ్ లభించింది.ఆదివారం హైదరాబాద్ తెలంగాణ పరిషత్ కళాభవన్ లో జరిగిన 79వ స్వాతంత్ర దినోత్సవ పురస్కరించుకుని, మయూరి ఆర్ట్స్ అధినేత రాధ ఆధ్వర్యంలో ఇండియన్ వండర్ బుక్ ఆఫ్ రికార్డ్ చీఫ్ కోఆర్డినేటర్ బింగి నరేందర్ గౌడ్ ముఖ్య అతిధులుగా పాల్గొన్న ఈకార్యక్రమంలో ఈ అవార్డు ను అందజేశారు. గత 10 సంవత్సరాలు గా జర్నలిస్టుగా పనిచేస్తూ ప్రజాసమస్యలపై సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహించారు. సేవలను గుర్తించి. V5 news జర్నలిస్టుగా పనిచేస్తున్న నర్సింహా గౌడ్ కు ఇండియన్ హనరబుల్ అవార్డును ప్రధానం చేశారు. బెస్ట్ జర్నలిస్ట్ అవార్డు రావడం సంతోషంగా ఉందని పలువురు అభిప్రాయపడ్డారు. ప్రజాప్రతినిధులు అయనను అభినందించారు. ఈ సందర్భంగా వి5 జర్నలిస్ట్ నర్సింహా గౌడ్ ను అభినదఅందించారు.




## రాయితిపై వ్యవస్యాయ పరికరాలు

**-మండల వ్యవసాయ అధికారి సలావుద్దీన్**

**గంభీరావుపేట తెలంగాణ పత్రిక ఆగస్టు 17**



రాజన్న సిరిసిల్ల గంభీరావుపేట మండల వ్యవసాయ అధికారి ఎండి సలావుద్దీన్ పత్రిక ప్రకటన ద్వారా తెలియజేస్తూ రాయితీ పై వ్యవసాయ పరికరాలను పొందడానికి రైతులు దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. 2025-26 సంవత్సరానికి గాను ఎస్సీ, ఎస్టీ, మహిళా రైతులు, 5 ఎకరాల్లోపు ఉన్న చిన్న, సూక్ష్మ రైతులకు 50 శాతం, ఇతర రైతులకు 40 శాతం చొప్పున సబ్సిడీ మీద పరికరాలు అందిస్తామని పేర్కొన్నారు పనిముట్ల వివరాలు బాటరీ స్ప్రేయర్, పవర్ స్ప్రేయర్, రోటవేటర్, కల్టివేటర్, బ్రష్ కట్టర్, సీడ్కం ఫర్టిలైజర్ డ్రిల్ అందుబాటులో ఉంటాయని చెప్పారు. రాయితీ పొందడానికీ అర్హతగల రైతులు ఫార్మర్ రిజిస్ట్రేషన్ చేసుకుని ఉండాలి మట్టి నమూనా పరీక్షలు కూడా చేసుకొని ఉండాలి రెండు పాస్పోర్ట్ సైజ్ ఫోటోలు, ఆధార్, పాస్బుక్, బ్యాంక్ పాస్బుక్ జిరాక్స్, అప్లికేషన్ ఫామ్ జతచేయి ఈ నెల 23వ తేదీలోపు సంబంధించిన వ్యవసాయ విస్తరణ అధికారులకు సమర్పించాలని తెలిపారు

## కాళేశ్వరం ప్రాజెక్టు విషయంలో ప్రభుత్వం కుట్ర పన్నుతోంది: హరీష్ రావు

**హైదరాబాద్:**

ప్రస్తుతం కాళేశ్వరం పంపుహౌస్‌లలోని మోటార్లను రోజుకు రెండు నుంచి మూడుసార్లు అనవసరంగా ఆన్, ఆఫ్ చేస్తున్నారని హరీశ్ రావు పేర్కొన్నారు. ఇలా తరచూ విద్యుత్ సరఫరాను నిలిపివేసి, తిరిగి ప్రారంభించడం వల్ల మోటార్లలోని కీలకమైన బేరింగ్‌లు దెబ్బతినే ప్రమాదం ఉందని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. మోటార్లు పాడైపోయిన తర్వాత, దానిని సాకుగా చూపి తమను బద్నామ్ చేయాలన్నదే ప్రభుత్వ అసలు ఉద్దేశమని ఆయన ఆరోపించారు.

PDF created with pdfFactory Pro trial version pdffactory.com

తెలంగాణ పత్రిక TELANGANA PATRIKA TELUGU DAILY తెలుగు దిన పత్రిక నిజం మా నిజన్



# రోడ్డు సౌకర్యం కల్పించడం లో ప్రజా ప్రతినిధులు ప్రభుత్వం విఫలం

-జిల్లా సిపిఎం కార్యవర్గ సభ్యులు దుర్గం దినకర్

వాంకిడి ,ఆగష్టు 17 (తెలంగాణ పత్రిక):-



వాంకిడి మండలం లోని గిరిజన గ్రామాలకు రోడ్డు, వంతెన సౌకర్యాలు లేక గిరిజనులు నానా తిప్పలు ఎదురు కుంటున్నారని ఆయన అన్నారు. జిల్లా సిపిఎం భవన్ లో ఆదివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ... మండలం లోని రింగా రీట్, చిత్తరీట్, గోండ్ కొసార, ఎనోలి ఇంకా చాలా గ్రామాలకు రోడ్డు మరియు వంతెన సౌకర్యాలు లేక అభివృద్ధికి నోచుకోకుండా నేటికి ఆమడ దూరంలో ఉన్నాయని, గ్రామాలకు రోడ్డు, వంతెన సౌకర్యాలు కల్పించడంలో ప్రజా ప్రతినిధులు,కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా విఫలమయ్యాయని దుర్గం దినకర్ ఆరోపించారు. ఇకనైనా ఆలస్యం చేయకుండా గిరిజన గ్రామాలకు సౌకర్యాలు కల్పించాలని ప్రజా ప్రతినిధులను మరియు ప్రభుత్వాన్ని ఆయన డిమాండ్ చేశారు.

# బోనాల ఉత్సవాల్లో పాల్గొన్న

-కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర సీనియర్ నాయకులు చింతల కర్ణాకర్ రెడ్డి

శివంపేట/తెలంగాణ పత్రిక 17



ఈరోజు శివంపేట మండలం కొంతన్ పల్లి గ్రామంలో బోనాల ఉత్సవాలు నిర్వహించడం జరిగింది అలాగే గంగపుత్ర సంగం సభ్యులు నిర్వహించిన జల పందిరి కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర సీనియర్ నాయకులు చింతల కర్ణాకర్ రెడ్డి పాల్గొనడం జరిగింది వార్డు మెంబర్ గుండు శంకర్ చింతల కర్ణాకర్ రెడ్డి కి శాలువాతో ఘనంగా సన్మానించారు ఈ కార్యక్రమంలో గంగపుత్ర సంఘం ప్రెసిడెంట్ గుండు వెంకటేష్, వైస్ ప్రెసిడెంట్ పెంటం యాదగిరి, పెంటం శ్రీరాములు,పెద్దిపల్లి వెంకటేష్, మంగినపల్లి మహేష్ ,మంగినపల్లి ఆనంద్, పెంటమ్ సత్తయ్య, గుండు నాగేష్, పెద్దిపల్లి పెద్ద వెంకటేష్, నాగేష్, బిక్షపతి,రమేష్,అరుణ్ కుమార్, రమేష్, రాములు మరియు గంగపుత్ర సభ్యులు సీకేర్ యూత్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# రైతులకు నష్టపరిహారం చెల్లించాలి

లక్షెట్టిపేట, ఆగష్టు 17, తెలంగాణ పత్రిక:



లక్షట్టిపెట్ మండలం కొమ్ము గూడెం గ్రామంలోని చెరువు గండి పడి దాదాపు 200 ఎకరాల పంట పొలాలు నీట మునిగి రైతులకు తీవ్ర నష్టం జరగడంతో ఈరోజు బీజేపీ నాయకులు రఘునాథ్ వెరబెల్లి గారు గ్రామాన్ని సందర్శించి నీట మునిగిన పంటలను మరియు చెరువును పరిశీలించడం జరిగింది. ప్రభుత్వ నిర్లక్ష్యం వలన చెరువు క్రింద ఉన్న బ్రిడ్జి నిర్మాణం పూర్తి కాకపోవడంతో ప్రతి ఏడాది రైతులు వరద వలన తీవ్రంగా నష్టపోతున్నారని అన్నారు. గతంలో %దీ=ా% ప్రభుత్వం 10 సంవత్సరాలలో బ్రిడ్జి నిర్మాణం చేపట్టకుండా కాలయాపన చేస్తే ఇప్పుడు వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ఏడాదిన్నర పాలనలో బ్రిడ్జి కోసం శంకుస్థాపన చేసి వదిలేశారని విమర్శించారు. నీట మునిగిన పంటలకు ఎకరానికి 25 వేల రూపాయలు నష్టపరిహారం చెల్లించాలని రఘునాథ్ గారు డిమాండ్ చేశారు.

# డబుల్ బెడ్రూం కాలనీలో సిసి రోడ్లు వేయాలి

-డబుల్ బెడ్రూం ఇళ్ల వద్ద లబ్ధిదారుల నిరసన



తెలంగాణ పత్రిక (కల్వకుర్తి)

డబల్ బెడ్ రూమ్ ఇండ్ల ముందు వర్షం కురిసిన ప్రతిసారిమహబూబ్నగర్ మెయిన్ రోడ్డు నుండి వర్షపు నీరు డబల్ బెడ్ రూమ్స్ ఇండ్ల వద్దకు వచ్చి ఆగటం వలన డబల్ బెడ్ రూమ్ ఇండ్ల వద్ద వద్దపెద్ద చెరువు లాగ మారి అందులో పాములు, తేలు, కప్పలు, వచ్చిఇండ్లలోకి మనుషులు వెళ్లరాకుండ అవుచున్నదని డబల్ బెడ్ రూమ్ లబ్ధిదారులకు ఇండ్లపట్టాలిచ్చి పట్టాలు ఇచ్చి పట్టాలు ఇచ్చి ఇప్పటికి ఆరు నెలలు గడుస్తున్నా ఇంకా విద్యుత్ మీటర్లు ఇవ్వడం లేదని 240 కుటుంబాలు ఒకే ప్రాంతంలో నివసిస్తున్న కాలనీలో తక్షణం రెండు సిసి రోడ్లు వేయవలసిన అవసరం ఉన్నదని లబ్ధిదారులు అడుగుతున్నారు. డ డబల్ బెడ్ రూమ్ ఇండ్లు అంటేనే చవతి ప్రేమ చూపిస్తున్నారని సీసీరోడ్లు వేయాలని కోరుతూ వరి నాట్లు వేసి నిరసన తెలిపారు. ఈ కార్యక్రమంలో డబల్ బెడ్ రూమ్ డెవలప్మెంట్ అసోసియేషన్ కల్వకుర్తి కమిటీ అధ్యక్షులు ఆంజనేయులు ప్రధాన కార్యదర్శి నరసింహ ఉపాధ్యక్షురాలు కృష్ణవేణి సహాయ కార్యదర్శి పద్మ కోశాధికారి శ్రీనివాసులు, సాయిబాబు, బాలకృష్ణ, సుభాన్, అరున్ ,గడ్డంకృష్ణ ,కిరణ్ ,వెంకటేష్, చంద్రమౌళి, జావిద్, అజీజ్, యునుస్, కాలనీవాసులు ఉన్నారు.

# ఎస్సీలకు జరిగే అన్యాయంపై ప్రాంత నాయకులారా గొంతెత్తండి

-ప్రాంతేతర నాయకులారా

-ఎస్సీలకు జరుగుతున్న అన్యాయాన్ని ఖండించండి

-షెడ్యూల్డ్ కులాల హక్కుల పోరాట సమితి వ్యవస్థాపక అధ్యక్షులు బొమ్మెర శ్రీనివాస్

కొత్తగూడెం ఆర్ సి ఆగస్టు 17 (తెలంగాణ పత్రిక )



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా.కొత్తగుడెం సింగరేణి హెడ్ ఆఫీస్ ఎస్సీ,ఎస్టీ ఉద్యోగుల కార్యాలయం నుండి ఆదివారం ఒక ప్రకటన విడుదల చేశారు. ఏజెన్సీ ప్రాంతం ఎస్సీ కులాల అభివృద్ధి సంక్షోభంలో పడింది హక్కు,దిక్కు లేని దుర్భార దీనస్థితిలో నెట్టి వేయబడ్డారు. ఏజెన్సీ ప్రాంత దళిత నాయకులంతా గొంతెత్తి ప్రభుత్వాలను ప్రశ్నించండి. అదేవిధంగా ఏజెన్సీ ప్రాంత ఎస్సీ కులాలకు జరుగుతున్న అన్యాయంపై మైదాన ప్రాంత దళిత నాయకులంతా అండగా నిలబడి ప్రశ్నించి నిలదీయండని విజ్ఞప్తి.ఏజెన్సీ ప్రాంత ఎస్సీ కులాలకు స్వతంత్ర భారతదేశంలో రాజ్యాంగ రచయిత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ సాధించి పెట్టిన రిజర్వేషన్ పాలన సౌలభ్యం కోసం ఏరుపడ్డ తెలంగాణ రాష్ట్రంలో ఏజెన్సీ ప్రాంత ఎస్సి కులాలపై కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు నిరంకుషత్వంగా వ్యవహరిస్తున్నాయి.రాజ్యాంగ వ్యతిరేకచర్యకుపాల్పడుతున్నాయి.ఏజెన్సీ ప్రాంత ఎస్సి కులాల అభివృద్ధిపై వివక్షత చూపడాన్ని దళిత మేధావులంతా ఖండించాలని కోరుతున్నాం. పదవులు,పథకాలు, వస్తున్నాయంటే రాజ్యాంగంలో హక్కు ఉన్నందునే..?ప్రభుత్వాలు మారినా,పాలకులు మారిన ఎస్సీ కులాల హక్కుల కోసం సంఘాలు పుట్టకొచ్చిన ఏజెన్సీ ప్రాంత ఎస్సీ కులాలకు ఒరిగిందేమీ లేదు..? పార్టీలు సంఘాలు వారి స్వప్రయోజనాల కోసమే ఏజెన్సీ ప్రాంత ఎస్సీలను ఉద్యమాల పేరుతో శ్రమదోపిడికి పాల్పడుతున్నారనిఖండిస్తున్నాం. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఏజెన్సీ ప్రాంత ఎస్సిలను సవితి తల్లి బిడ్డల కన్నా హీనంగా చూస్తున్నారు.ఏజెన్సీ ప్రాంత ఎస్సి కులాల నాయకులారా వివిధ పార్టీలలో,సంఘాలలో,నిరంతరం దళితుల కోసమే మాట్లాడే పెద్దలారా మీ పక్క ప్రాంతంలో నిరంతరం అన్యాయం అవమానాలతో తోటి దళితులు కష్టాల కడలిలో ఉన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడి ఒక దశాబ్ద కాలం గడిచిపోయింది లక్షలాదిమంది ఎస్సీలకు తీరని అన్యాయం జరిగింది ఇప్పటికైనా కండ్లు తెరవండి గొంతు ఎత్తండి..?మైదాన ప్రాంత దళిత నాయకులారా..ఏజెన్సీ ప్రాంతంలో జరుగుతున్న అన్యాయం కనపడటం లేదా.రాష్ట్రాల్లో దేశాల్లో ఎక్కడో అన్యాయం జరిగిన ఒంటి కాలు మీద నిలబడి గొంతు చించుకునే మీరు.ఏజెన్సీ ప్రాంత ఎస్సి కులాలకు జరుగుతున్న అన్యాయాన్ని ఖండించకుండా ఎందుకు మౌనంగా ఉంటున్నారు. ఒకే రాష్ట్రంలో ఉన్న దళితులు రాజ్యాంగ హక్కులు కోల్పోయి ప్రాథమిక హక్కులకు నోచుకోని దీనస్థితిలో నెట్టివేయబడి అన్యాయాన్ని,అవమానాన్ని నిరంతరం భరిస్తూ బ్రతుకుతున్న నీతోటి దళితుల అభివృద్ధిపై ప్రభుత్వాలు కాంక్షలు విధిస్తుంటే ఎందుకు చూస్తూ ఉండిపోతున్నారు.తెలంగాణ రాష్ట్రంలో దళితుల జనాభా లెక్కకోసమే ఏజెన్సీ ప్రాంత దళితులు బ్రతుకుతున్నారు. ఖమ్మం,వరంగల్,అదిలాబాద్, మహబూబ్నగర్ 4 ఉమ్మడి జిల్లాలు 75 మండలాలు సుమారు10 లక్షల జనాభా కలిగిన ఏజెన్సీ ప్రాంతం దళితుల అభివృద్ధిపై కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఆంక్షలు విధించి అభివృద్ధికి దూరం చేయడాన్ని ఖండించి నీతోటి దళితులకు జరుగుతున్న అన్యాయాన్ని ఎదిరించి అండగా నిలబడాలని దళిత నాయకులను మేధావులను,విద్యావంతులను, అండగా నిలబడాలని కోరుతున్నాం.

# భద్రాద్రి జిల్లా వెయిట్ లిఫ్టింగ్ అసోసియేషన్ నూతన కమిటీ ఎన్నిక

-అధ్యక్షులుగా వాసిరెడ్డి నరేష్, ప్రధాన కార్యదర్శిగా. పి చైతన్య

చుంచుపల్లి మండల రిపోర్టర్. ఆగస్టు 17 ( తెలంగాణ పత్రిక)

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చంచుపల్లి మండల కేంద్రంలోని. బాబుక్యాంపు సిపిఐ పార్టీ ఆఫీస్ (రజబ్ అలీ భవన్) నందు తెలంగాణ వెయిట్ లిఫ్టింగ్ సహాయ కార్యదర్శి హనుమంత్ రాజ్ ఆధ్వర్యంలో భద్రాద్రి జిల్లా వెయిట్ లిఫ్టింగ్ అసోసియేషన్ ఎన్నికలు ఆదివారం నిర్వహించారు.12 మంది సభ్యులతో కూడిన కమిటీలో అధ్యక్షులు గా వాసిరెడ్డి నరేష్, ప్రధాన కార్యదర్శి గా పి. చైతన్య, ట్రెజరర్ గా విజయ కుమార్ ని ఎన్నుకోవడం జరిగినది. ఈ






కార్యక్రమానికి,ఉమ్మడి ఖమ్మం జిల్లా ఒలింపిక్ అసోసియేషన్ అధ్యక్షులు పుట్ట శంకరయ్య, రిటర్నింగ్ ఆఫీసర్ లాయర్ లక్కినేని దుర్గారావు,అడ్హాక్ కమిటీ ఛైర్మెన్ కృష్ణమూర్తి, కన్వీనర్ ఎం.సుధాకర్, కమిటీ మెంబెర్స్ శివగణేష్,స్వాతిముత్యం, ఉమా రాణి,, సీనియర్ పీడీలు బట్టు ప్రేమ్ కుమార్,స్టెల్లా,వేణుగోపాల్,జాతీయ అథ్లెటిక్స్ క్రీడాకారుడు ఎండీ. బాబ్జి మరియు సీనియర్ క్రీడాకారులు పాల్గొనడం జరిగినది.

# కొడుకును కోల్పోయిన తల్లికి అండగా సిపిఎం పార్టీ

మంగపేట (గోవిందరావుపేట) ఆగస్టు17 (తెలంగాణ పత్రిక)



వృద్ధాప్యంలో తల్లిని కంటికి రెప్పలా చూసుకుంటూ కాపాడాల్సిన కొడుకు చిన్న వయసులోనే మృతి చెందడంతో ఆ తల్లికి సిపిఎం పార్టీ అండగా నిలిచింది. సిపిఎం పార్టీ కార్యాలయంలో పది రోజులపాటు ఆశ్రమం ఇచ్చి అక్కున చేర్చుకుంది. ఆదివారం సిపిఎం పార్టీ గోవిందరావుపేట మండల కమిటీ ఆధ్వర్యంలో పసర గ్రామానికి చెందిన సలేంద్ర శ్రీనివాస్ మృతి చెందగా అతని తల్లి అనసూయమ్మకు దశదిన కర్మ కార్యక్రమాలకు సిపిఎం పార్టీ మండల కమిటీ ఆధ్వర్యంలో ఆర్థిక సహాయం అందించారు. ఈ సందర్భంగా ఆ కుటుంబానికి తమ ప్రగాఢ సానుభూతి తెలిపారు.ఈ కార్యక్రమానికి సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి బిరెడ్డి సాంబశివ హాజరై 5000 రూపాయలు సహాయం అందించడం జరిగింది . భవిష్యత్తులో ఆ కుటుంబానికి సిపిఎం పార్టీ అండగా ఉంటుందని ఆయన తెలిపారు . ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ మండల కార్యదర్శి సోమ మల్లారెడ్డి జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు పొదిళ్ల చిట్టిబాబు, తుమ్మల వెంకటరెడ్డి, గొంధి రాజేష్, మండల కమిటీ సభ్యులు అంబాల మురళి, పంజాల శ్రీనివాస్ కడారి నాగరాజు మంచాల కవిత,శ్రీరామోజు సువర్ణ, కందుల రాజేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

# ఇచ్చిన మాట నెరవేర్చిన ప్రముఖ చిన్నారి బొల్లి కుమార్

-ఆద్నాబ్ కార్ వాష్ అధినేత బొల్లి కుమార్

వేములవాడ, ఆగస్టు,17, తెలంగాణ పత్రిక.



వేములవాడ పట్టణం 15వ వార్డు చెక్కపల్లి రోడ్ లో యువచైతన్య దీపం ఫౌండేషన్ ద్వారా ఏర్పాటు చేస్తున్న వృద్ధుల ఆశ్రమానికి 15,000/ రూపాయలు విరాళం ఫోన్ పే ద్వారా ఈరోజు అందజేశారు. ఆశ్రమంలో వృద్ధుల కొరకు బెడ్స్ మంచాలు, అలాగే నల్లాలు ఫిట్టింగ్ కోసం ఈ విరాళాన్ని ఉపయోగిస్తామనిలి సంస్థ వ్యవస్థాపకులు శేఖర్ సేనాపతి గారు తెలిపారు. వారు నాలుగు నెలల క్రితమే ఆశ్రమానికి వచ్చి సందర్శించి ఇంకా ఆశ్రమంలో ఎలాంటి వసతులు కావాలో తెలుసుకొని మా వంతు సహాయం చేస్తామని మాట నిలబెట్టుకొని సహాయం చేశారు వారికి మా ఫౌండేషన్ తరపున ప్రత్యేక ధన్యవాదాలు కూడా ఉండాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాం. ఇంకా ఇతర వస్తువుల కోసం విరాళాలు పంపే దాతలు ఎవరైనా ఉంటే సంప్రదించగలరు. సంస్థ వ్యవస్థాపకులు శేఖర్ సేనాపతి సెల్ నెంబర్ 9666581848 తెలిపారు.

# నర్మాల వివాహ వేడుకకు హాజరైన కేటీఆర్

-ఆహ్వానం నాకు ప్రత్యేకమైన అనుభూతి...

గంభీరావుపేట తెలంగాణ పత్రిక ఆగస్టు 17



రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండలం నర్మాల గ్రామానికి చెందిన వివాహానికి స్థానిక శాసనసభ్యులు మాజీ మంత్రి కల్వకుంట్ల తారక రామారావు హాజరయ్యారు అనంతరం కేటీఆర్ మాట్లాడుతూ ప్రతి అమ్మాయి తన వివాహానికి నాన్న ఆశీర్వాదం, అన్నయ్య అండ కావాలని కోరుకుంటుంది.కానీ నా చెల్లి తన నాన్న, అన్నయ్యను కోల్పోయిన తర్వాత ఆ లోటును తీర్చమని నన్ను పిలిచింది ఆమె ఆహ్వానం నాకు కేవలం ఆహ్వానం కాదు%ౌ%అది నా మీద ఉంచిన నమ్మకం, ఒక అన్నయ్యపై ఉంచిన ఆశ ఆ ఆడబిడ్డ ఆహ్వానం నా మనసును కదిలించింది. ఆమె కోరికను గౌరవించడం నా బాధ్యతగా, కర్తవ్యంగా భావించాను%ౌ%.నికార్సయిన తెలంగాణ బిడ్డలే బీఆర్ఎస్ బలం, బలగం. చెందిన ధ్యానబోయిన నర్సింలు జీవితకాలం బీఆర్ఎస్ పార్టీ అభ్యున్నతి కోసం కృషిచేశారు. కరోనా విపత్తు సమయంలో వారు మరణించారు. ఆ తర్వాత ఆ ఇంటికి పెద్ద దిక్కుగా ఉన్న వారి కుమారుడు ధ్యానబోయిన నరేష్ రోడ్డు ప్రమాదంలో మరణించారు. తాను చనిపోయిన తన అవయవాలు జీవన్ దాన్ కు దానం చేసి తమ దాతృత్వాన్ని చాటుకున్నారు చెల్లెలు నవిత ఆనందంలో భాగస్వామి కావడం, ఆమెకు అండగా నిలవడం అన్నగా, ఆత్మీయుడిగా నా బాధ్యత అని భావించాను ప్రజలతో ఉన్న అనుబంధం రాజకీయాలకు మించినది.ఇలాంటి సందర్భాలు నాకు ఎప్పుడూ గుర్తు చేస్తూనే ఉంటాయి.. మనందరికీ ఒకటే కుటుంబం అని చెల్లెలు నవిత-సంజయ్ దంపతుల కొత్త జీవిత ప్రయాణం సంతోషం, ప్రేమ, ఆశీర్వాదాలతో నిండిపోవాలని హృదయపూర్వకంగా కోరుకుంటున్నాను. మీకు బీఆర్ఎస్ పార్టీ ఎల్లప్పుడూ అండగా నిలుస్తుందని హామీ ఇస్తున్నాను ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ జిల్లా మండల నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# బోనాల పండుగలో అపశృతి



గుండాల, తెలంగాణ పత్రిక :



పండగ పూట గ్రామంలో అప శృతి చోటు చేసుకుంది. గ్రామస్తులు పోలీసులు తెలిపిన వివరాలు ప్రకారం యాదాద్రి భువనగిరి జిల్లా గుండాల మండలంలోని బండ కొత్తపల్లి గ్రామంలో బోనాల పండుగలో భాగంగా ఆలయాలచుట్టూ ఎడ్లబండ్లు ట్రాక్టర్ల ప్రదర్శనలో భాగంగా ఈ ఘటన చోటు చేసుకుంది. ప్రమాదవశత్తు రామగిరి శ్రీరాములు(48) ట్రాక్టర్ తగిలి అక్కడికక్కడే మృతి చెందాడు. మరో ఇద్దరు వ్యక్తులకుతీవ్ర గాయాలు కాగా చికిత్స నిమిత్తం ఆస్పత్రికి తరలించారు. మృతుడికి భార్య, ఒక కుమారుడు, కూతురు ఉన్నారు. ఘటన స్థలానికి ఎస్సై తేజం రెడ్డి చేరుకొని కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేపడుతున్నట్లు తెలిపారు . శ్రీరాములు మృతితో గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి.

Editor, Printer, publisher and owned by B. VENKATESHAM, printed at RAMANI WEB OFFSET PRINTERS, H. NO. 8-82/11/1,Auto Nagar, village Bommakal, Mdl and District :Karimnagar -500001. Telangana state, published at H. NO. 9-10/7A Krishna nagar, Bommakal village Mdl and district Karimnagar 505001,Telangana state, Editor :B. VENKATESHAM Cell :8341110143

PDF created with pdfFactory Pro trial version pdffactory.com